
16వ పేజీలో...

## సీజనల్ వ్యాదులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలి

-జిల్లా అదనపు కలెక్టర్ లెనిన్‌వత్సల్‌టొప్పొ

వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
శనివారం 12, జూలై 2025 16 పేజీలు

# ఊగిసలాటలో.. ఎర్రబెల్లి అడుగులు



**హన్మకొండ బ్యూరో, ప్రభాతవార్త :** అయన ఒక డబుల్ హ్యాట్రిక్ లీడర్.ఇటు వరదన్నపేటలో అటు పాలకుర్తిలో దయన్నగా ప్రతి గడప గడపకు తెలుసు. చిన్న పెద్ద అని తేడా లేకుండా ప్రతి ఒక్కరిని పేరు పెట్టి పిలిచే సాన్నిహిత్యం. అయన పని రాక్షసుడు అని అంటారు.నిత్యం ప్రజల్లో ఉండే నాయకుడు ఏ చిన్న అవసరం ఉన్న నేరుగా కలిసే అవకాశం ఉంటుంది. రోజు వందల మంది సమస్య లతో అయన ను కలిస్తే అప్పుడే అక్కడే సమస్య పరిస్కారం చేసి పంపే నాయకుడు.ఎర్రబెల్లి ట్రస్ట్ ద్వారా ఎంతో పేద ప్రజలకు వైద్యం అందించిన ఘనత ఆయనది.ప్రతి పేద వాడి గుండెల్లో దయాన్న అనే ముద్ర వేసుకున్నారు.

సంధిగ్ధం లో ఎర్రబెల్లి

ఆ డబుల్ హ్యాట్రిక్ లీడర్ ఇప్పుడు సంధిగ్ధం లో పడ్డాడు. ఒక కాలు పాలకుర్తి లో మరొక కాలు వరదన్నపేట లో వేసాడు. వర్ధన పేట లో 3సార్లు వరుసగా గెలిచి హ్యాట్రిక్ సాధించాడు. 2009 లో డెలిమిటేషన్ లో వరదన్న పేటకు ఎస్ స్సి రిజర్వేషన్ అయ్యింది. వెంటనే పాలకుర్తి వైపు అయన అడుగులు

అక్కడ ఒక కాలు...
ఇక్కడ ఒక కాలు..
స్వాగతం పలుకుతున్న వర్ధన్నపేట ప్రజలు..
ఎటు తేల్చుకోలేక సంధిగ్ధం...
డబుల్ హ్యాట్రిక్ నాయకుడు..
అందరి మనస్సులో దయన్నగా గుర్తింపు..

7వ పేజీలో...



## విద్యార్థులకు చదువుతోపాటు నాణ్యమైన భోజనాన్ని అందించాలి

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

కాటారం, జూలై 11, ప్రభాతవార్త

విద్యార్థులకు చదువుతో పాటు నాణ్యమైన భోజనం అందించాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. శుక్రవారం కాటారం మండలం, దామెరకుంట లోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల, గంగారం మోడల్ పాఠశాలలను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆకస్మిక తనిఖీ చేశారు. దామెరకుంట గ్రామంలోని సాంఘిక సంక్షేమ

## కలెక్టర్ దివాకర టీఎస్‌ను అభినందించిన మంత్రి సీతక్క

కేవలం 6 నెలలలోనే ఎలిశెట్టిపల్లి గ్రామంలోపాఠశాల నిర్మాణం

నాణ్యమైన విద్యా బోధన విద్యార్థులకు అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్న మంత్రి



ములుగు జిల్లా బ్యూరో, ప్రభాతవార్త

16వ పేజీలో...

# ఇందిరమ్మ ప్రభుత్వంలో.. అర్హులందరికీ ఇండ్లు



పేదవారి కలను నెరవేర్చడమే ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యం

మహిళలు అన్ని రంగాలలో రంగాల్లో రాణించాలి

మహిళలు స్వయం ఉపాధిక శక్తులుగా ఎదగాలి

రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క)

గోవిందరావుపేట ప్రభాతవార్త

ఇందిరమ్మ ప్రభుత్వంలో అర్హులైన అందరికీ ఇండ్లు వస్తాయని, పేద వాడి కలలను నిజం చేయడానికి ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతున్నదని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. శుక్రవారం మోట్లగూడెం, ప్రాజెక్ట్ నగర్, టప్పు మంచ, గ్రామాలలో సీతక్క పర్యటించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, మహిళలు అన్ని రంగాలలో రాణించాలని, మోట్లగూడెం గ్రామంలో అన్నారు. పసర ఫారెస్ట్ ఎఫ్ ఆర్ వో పంజాల భాస్కర్ ఆధ్వర్యంలో అటవీ ఉత్పత్తుల గురించి మహిళలకు అవగాహన కల్పిస్తున్నారని, వారి ఆధ్వర్యంలో అటవీలో ఉండే పారేటాకులను సేకరించి, ప్లాస్టిక్ సంబంధించిన మెటీరియల్ గురించి పలు గ్రామాలలో



16లో..

# ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో వీసీ చాంబర్ ముందు ధర్నా

ఎడ్యుకేషన్ కేయూ, జూలై 11 ప్రభాతవార్త : కాకతీయ యూనివర్సిటీ భూముల జోలికి వస్తే ఎంతకైనా తెగిస్తాం ఊరుకునేది లేదని ఎస్ఎఫ్ఐ హన్మకొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు స్టాలిన్ మంద శ్రీకాంత్ అన్నారు. శుక్రవారం కాకతీయ యూనివర్సిటీలోని పరిపాలన భవనంలో వీసీ చాంబర్ ముందు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మంద శ్రీకాంత్ మాట్లాడుతూ కాకతీయ యూనివర్సిటీలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూలుకు యూనివర్సిటీలో 15ఎకరాల భూమిని కేటాయించడాన్ని మేము పూర్తిగా వ్యతిరేకిస్తున్నాం అన్నారు. యూనివర్సిటీలో కాకుండా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌ను బయట కట్టాలని మేము గత నెలరోజుల నుండి ధర్నాలు ఉద్యమాలు చేస్తుంటే కొంతమంది విద్యార్థి సంఘాల నాయకులు వివిధ రాజకీయ పార్టీల నాయకులు యూనివర్సిటీ తోటి సంబంధం లేని నాయకులు ఇష్టం ఉన్నట్లు మాట్లాడుతూ ఉన్నారు. ఇప్పుడు మాట్లాడే నాయకులు యూనివర్సిటీలో




విద్యార్థులు అనేకమైన సమస్యలతో ఇబ్బందులు పడుతుంటే ఎవరు కూడా యూనివర్సిటీ అధికారులతో గానీ విద్యార్థులతో గాని మాట్లాడి వారి యొక్క సమస్యలు పరిష్కరించిన పాపాన పోలేదన్నారు. ఇప్పుడు వచ్చి యూనివర్సిటీలో మేము యూనివర్సిటీ భూములను ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూలుకు కేటాయించడాని స్వాగతిస్తున్నాం అని మాట్లాడడం సిగ్గుచేటు అన్నారు. మీరు విద్యార్థుల పక్షాన ఉన్నారా లేదా ప్రభుత్వం పక్షాన ఉన్నారా తేల్చుకోవాలని మేము ఈరోజు అడుగుతున్నామన్నారు. యూనివర్సిటీ వీసీ వారి యొక్క పదవి బాధ్యతలు మరిచిపోయి పూర్తిగా ప్రభుత్వానికి కొమ్ముకాస్తూన్నారని, మీ యొక్క వ్యవహారశైలి బాగోలేదు అన్నారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే యూనివర్సిటీ అధికారులు విద్యార్థి సంఘాల నాయకులను ఆలోచింపజేసి కాకతీయ యూనివర్సిటీలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూలుకు కేటాయించే 15 ఎకరాల భూమిని మీ యొక్క ప్రతిపాదనను వెనక్కి తీసుకోవాలన్నారు. లేదంటే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కాకతీయ యూనివర్సిటీలో విద్యార్థి ఉద్యమాలు ఉధృతం చేస్తామని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ కాకతీయ యూనివర్సిటీ అధ్యక్ష కార్యదర్శులు చెన్నూరు సాయికుమార్, బిరెడ్డి జస్వంత్, ఎస్ఎఫ్ఐ యూనివర్సిటీ ఉపాధ్యక్షులు మల్లేష్, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన కాంగ్రెస్ నాయకులు

నెక్కొండ, జూలై 11, ప్రభాతవార్త



మండలంలోని బంజరపల్లి, ధర్మతండాలో రోడ్డు నిర్మాణ పనులకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బక్కి అశోక్ శుక్రవారం శంకుస్థాపన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమన్నారు. చిన్న చిన్న గ్రామాలకు సైతం రోడ్డు రవాణా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్ గ్రామ పార్టీ అధ్యక్షులు ఎర్ర రాజు, బంజరపల్లి మాజీ సర్పంచ్ బోడ లింగం, గ్రామ పార్టీ ముఖ్య నాయకులు భూక్య తిరునాల్, భూక్య రమేష్, బోడ జితేందర్, గ్రామ పార్టీ యూత్ అధ్యక్షులు, పస్నం స్వామి, భూక్య మిట్టు, భూక్య చిట్టి బాబు, రమేష్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## చిమ్మ చీకట్లో రాయపర్తి బస్టాండ్ పట్టించుకోని అధికారులు

రాయపర్తి ప్రభాతవార్త జూలై 11



జాతీయ రహదారి 563 నిత్యం రద్దీగా ఉండే రాయపర్తి మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణంలో సాయంత్రం ఆరు అయితే ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు. కనీసం లైట్ల సౌకర్యం లేదు ఫ్యాన్ల సౌకర్యం లేదు. రాత్ర ప్రయాణికులు ప్రయాణం చేయాలన్న ఇబ్బంది పడుతున్నారు.చీకట్లో వరంగల్ టు ఖమ్మం హైవే పై రద్దీగా ఉండే వాహనాల లైట్ ఫోకస్ కి రాయపర్తి మండల ప్రజలు రోడ్డు దాటాలన్న ఇబ్బంది పడుతున్నారు.గత నెల నుండి బస్టాండ్ ముందున్న హైమాస్ లైట్లు పనిచేయడం లేదు. అధికారులతో మొరపెట్టుకున్న చోద్యం చూస్తున్నారు. జరగరాని ఆక్సిడెంట్లు ఏమైనా జరిగిన ఎవరు బాధ్యత వహిస్తారని ప్రయాణికులు ఆగ్రహిస్తున్నారు. వరంగల్ జిల్లాలోని అతిపెద్ద మండలమైన రాయపర్తి మండల హెడ్ క్వార్టర్ కి ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులని,ప్రజలు ప్రయాణికులు వాహన దారులు, రాయపర్తి బస్టాండ్ లో విద్యుత్ దీపాలు, సెంట్రల్ హైమాస్ లైట్లు పెట్టి, ఇలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని కోరుతున్నారు.

## కె ఎం సీ లో ఫోరెన్సిక్ అండ్ టాక్సికాలజీ వైద్యుల రాష్ట్ర స్థాయి సదస్సు

ప్రభాతవార్త విద్యా విభాగం హనుమకొండ జూలై 11 :

స్థానిక కాకతీయ మెడికల్ కాలేజీలో ఫోరెన్సిక్ అండ్ టాక్సికాలజీ వైద్యుల రాష్ట్రస్థాయి రెండు రోజుల సదస్సుకు వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ముఖ్యఅతిథిగా హాజరై, కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ డా. కావ్య మాట్లాడుతూ మెడికల్ విభాగంలో ఫోరెన్సిక్, పాథాలజీ వైద్యులు కీలక పాత్ర పోషిస్తారన్నారు. నేర విచారణలో ఫోరెన్సిక్ ఆధారాలు ప్రధానమని తెలిపారు. అనుమానాస్పద మరణాలు, హత్యలు, ప్రమాదాలు, ఆత్మహత్యల వంటి సందర్భాల్లో ఫోరెన్సిక్ వైద్యుల పాత్ర గొప్పదని అన్నారు. ఫోరెన్సిక్ వైద్యులు వైద్యపరమైన ఆధారాలను విశ్లేషించడంతో పాటు న్యాయ ప్రక్రియలో వీరు సహాయం చేస్తారని పేర్కొన్నారు. . ప్రతి ఏడాది ఫోరెన్సిక్ స్టేట్ కాన్ఫరెన్స్ నిర్వహించాలని తద్వారా ఏమైనా సమస్యలు ఉంటే త్వరగా పరిష్కరించు కోవచ్చని ఎంపీ తెలిపారు.వీరి సమస్యలను పార్లమెంట్ వేదికగా పరిష్కారానికి కృషిచేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి వి.బి. నిర్మల గీతాంబ, కె ఎం సీ ప్రిన్సిపల్ సంధ్య , ఫోరెన్సిక్ వైద్యుల రాష్ట్ర అధ్యక్షులు అభిజిత్ సుబేదా, ఉస్మానియా హెచ్ ఓ డి శ్రీధరాచారి, గాంధీ

## యువత నైపుణ్యాలపై ఉజ్వల భారతి దృష్టి

**మాన వనరులను గరిష్టస్థాయిలో ఉపయోగించుకోవాలి**

**సంస్థ సీఈఓ ఆచార్య గడ్డం భాస్కర్**

జూలై 11, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ : ఉజ్వల భారతి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం సంస్థ కార్యాలయంలో ప్రపంచ జనాభా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ సీఈఓ ఆచార్య గడ్డం భాస్కర్ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా అభివృద్ధి చెందిన, అభివృద్ధి చెందుతున్న దేశాల మధ్య పోటీ ఉన్నప్పటికీ, మానవ వనరుల లభ్యతలో అభివృద్ధి చెందుతున్న దేశాలు ముందున్నాయని పేర్కొన్నారు. ప్రపంచ స్థాయి కంపెనీలకు సీఈఓలుగా భారత యువత సమర్థవంతంగా నాయకత్వం వహించడం దీనికి నిదర్శనమని ఆయన అన్నారు. అయితే, మన దేశంలో దాదాపు 20 శాతానికి పైగా యువత నిరుద్యోగంతో బాధపడుతున్నారని గణాంకాలు తెలుపుతున్నాయని ఆచార్య భాస్కర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్థిక అసమానతలు, పేదరికం, నిరుద్యోగం వంటి సమస్యలకు, ఆర్థిక సుస్థిరాభివృద్ధి సాధనకు మానవ వనరులను గరిష్టంగా వినియోగించుకోవడమే ఏకైక పరిష్కారమని ఆయన స్పష్టం చేశారు. యువతకు వారి శక్తి సామర్థ్యాలకు అనుగుణంగా ఉపాధి అవకాశాలు కల్పించేందుకు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు, సామాజిక సంస్థలు, మేధావులు తక్షణమే దృష్టి సారించాలని ఆచార్య భాస్కర్ పిలుపునిచ్చారు. భాషా పరిజ్ఞానం, విషయ పరిజ్ఞానం, భావవ్యక్తీకరణ నైపుణ్యాలను పెంపొందించడానికి అవసరమైన బడ్జెట్ కేటాయింపులు, నైపుణ్య కేంద్రాల ఏర్పాటుతో పాటు, లక్ష్య సాధనలో ఉత్తమ ఫలితాలు సాధించడానికి సరైన పర్యవేక్షణ అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. ఐక్యరాజ్యసమితి అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా సుస్థిర అభివృద్ధి మిలీనియం డెవలప్‌మెంట్ గోల్స్ సాధనలో భాగంగా ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న జనాభా సమస్యలపై, యువతకు విద్య, ఆరోగ్యం, ఉపాధి అవకాశాలను మెరుగుపరచడంపై అవగాహన సదస్సులు నిర్వహించాలనే సంకల్పంతో సమ్మిళిత అభివృద్ధిని సాధించడానికి, భవిష్యత్ తరాలకు భరోసా కల్పించే దిశగా ప్రతి సంవత్సరం జూలై 11న ప్రపంచ జనాభా దినోత్సవాన్ని నిర్వహించుకోవడం మనందరి బాధ్యతగా గుర్తించాలని ఆచార్య గడ్డం భాస్కర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఎన్. మూర్తి, వీరేందర్, ప్రభాకర్, రవి, వరుణ్ తదితరులు పాల్గొన్నారు.




## పాండవుల గుట్ట సమీపంలో మర్డర్

రేగొండ జూలై 11 ప్రభాతవార్త :



మండలంలోని పాండవుల సమీపంలో శుక్రవారం మర్డర్ జరిగింది. స్థానికులు, పోలీసుల సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. భూపాలపల్లి మండలం కొంపల్లి గ్రామానికి చెందిన పరిష రవి (55) మొదటి భార్య లక్ష్మీ ని వదిలి ఉంటున్నాడు. అదే మండలం గుడాడు పల్లి గ్రామానికి చెందిన భర్త చనిపోయిన రేణుకతో ఉంటున్నాడు. రేణుక మొదటి భర్త కుమారుడు శ్రీకర్ హైదరాబాదులో లిఫ్ట్ టెక్నీషియన్ గా పని చేస్తున్నాడు. తన తల్లిని లోబరుచుకున్నాడని కోపంతో శ్రీకర్ రవిని పాండవులగుట్ట సమీపంలో తాడుతో ఉరేసి చంపినట్లు చెప్తున్నారు. పోలీసులను ఈ విషయంపై వివరాలు అడగగా పూర్తి వివరాలు తెలియదని విచారణ చేస్తున్నామని తెలిపారు. మృత్యుని వివరాలు మాత్రం వెల్లడించారు. మృతుడికి భార్య లక్ష్మి , ఇద్దరు కుమారులు తరుణ్, విష్ణు ఉన్నారు. సంఘటన స్థలానికి సీఐ మల్లేష్ యాదవ్, ఎస్సై సందీప్ కుమార్ చేరుకొని దర్యాప్తు చేపట్టారు. రవి మృతికి పూర్తి కారణాలు తెలియాల్సి ఉంది.

## మారిన మృతదేహం.. ఆగిన అంతిమ సంస్కారాలు

హన్మకొండ బ్యూరో.జూలై 11. ప్రభాతవార్త

ఎంజీఎం మార్చురీ నుంచి వచ్చిన మృతదేహం మారడంతో రాయపర్తి మండలం మైలారంలో శుక్రవారం జరగాల్సిన అంతిమ సంస్కారాలు ఆగిపోయాయి. గ్రామానికి చెందిన గోక కుమారస్వామి (55) ఈ నెల 9న తొర్రూరులో ప్రమాదవశాత్తు గాయపడగా అక్కడి పోలీసులు చికిత్స నిమిత్తం ఎంజీఎంకు తరలించారు. గురువారం రాత్రి కుమారస్వామి మృతి చెందగా పంచనామా, పోస్టుమార్టం అనంతరం కుటుంబీకులకు శుక్రవారం వేరొక మృతదేహం అప్పగించారు. దీంతో దహన సంస్కారాలు ఆగిపోయాయి.

# గంజాయి కి బానిసై... జీవితాన్ని నాశనం చేసుకోవద్దు

**చిట్యాల సిఐ డి మల్లేష్**

**గణపురంలో గంజాయి రవాణా చేస్తున్న వ్యక్తి అరెస్ట్**

**కిలో ఎండు గంజాయి స్వాధీనం**

**పరారీలో మరో ఇద్దరు నిందితులు**



*గణపురం జూలై 11 ప్రభాతవార్త*

గంజాయి కి బానిసై.. జీవితాన్ని నాశనం చేసుకోవద్దని చిట్యాల సిఐ డి మల్లేష్ అన్నారు.అక్రమంగా గంజాయి రవాణా చేస్తున్న వ్యక్తిని అరెస్టు చేసినట్లు చిట్యాల సిఐ డి మల్లేష్ తెలిపారు. శుక్రవారం గణపురం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ లో స్థానిక ఎస్సై రేఖ అశోక్, రెండవ ఎస్ ఐ జె అమూల్య ల తో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీఐ వివరాలను వెల్లడించారు. శుక్రవారం ఉదయం మండలంలోని గాంధీనగర్ గ్రామ శివారులో ఎస్సై అశోక్ తన సిబ్బందితో వాహనాలు తనిఖీ చేపట్టారని, అదే సమయంలో ఒవ్యక్తి పోలీసులను చూసి తప్పించుకోవడానికి ప్రయత్నించగా నిందితుడిని పట్టుకొని తనిఖీ చేయగా అతని వద్ద కిలో ఎండు గంజాయి లభించినట్లు తెలిపారు. ఇరువురు సాక్షుల సమక్షంలో నిందితుడి వాంగ్మూలం సేకరించినట్లు తెలిపారు. పట్టుబడిన నిందితుడు గణపురం మండల పరిధిలోని వెంకటేశ్వర పల్లి గ్రామానికి చెందిన బెద్దల శ్రీనివాస్ గా గుర్తించామన్నారు. నిందితుడు హైదరాబాద్ లోని ఒక పబ్ లో పని చేస్తున్న క్రమంలో మహారాష్ట్ర రాష్ట్రంలోని బల్లార్షకు చెందిన సల్మాన్ మాజీత్ ఖాన్ అనే వ్యక్తితో పరిచయం ఏర్పడిందని. ఈ క్రమంలో మహారాష్ట్రలో గంజాయి తక్కువ ధరకు లభిస్తుందని, పబ్ లో పని చేయడం కంటే మా ప్రాంతంలో తక్కువ ధరకు కొనుగోలు చేసి మీ ప్రాంతంలో ఎక్కువ ధరకు విక్రయిస్తే అధిక లాభాలు అర్జించవచ్చని చెప్పడంతో డబ్బు ఆశతో బెద్దల శ్రీనివాస్ తన గ్రామంలోని బాల్య మిత్రుడైన జనగాం ప్రేమ్ తేజ్ కు విషయాన్ని చెప్పాడు. గంజాయిని కొనుగోలు చేసి తెస్తే భూపాలపల్లి, రామప్ప కాలనీ, గణపురం ప్రాంతాల్లో విక్రయించి లాభాలు పంచుకుందాని ప్రేమ్ తేజ్ చెప్పడంతో గత కొంతకాలంగా సల్మాన్ మాజీత్ ద్వారా గంజాయిని తెచ్చి భూపాలపల్లి, గణపురం ప్రాంతాల్లో విక్రయిస్తున్నారని సీఐ వివరించారు ఈ క్రమంలో ఈ నెల 9న సల్మాన్ మాజీత్ ఖాన్ నుంచి కిలో గంజాయి కొనుగోలు చేసి తిరిగి వస్తూ గాంధీనగర్ వద్ద ప్రేమ్ తేజ్ కోసం ఎదురుచూస్తున్న క్రమంలో నిందితుడిని పట్టుకొని కిలో గంజాయి స్వాధీనం చేసుకుని రిమాండ్ కు తరలించామని, ప్రేమ్ తేజ్, సల్మాన్ మాజీత్ ఖాన్ పరారీలో ఉన్నట్లు సీఐ తెలిపారు.

**గంజాయి విక్రయించినా సేవించినా కఠిన చర్యలు తప్పవు**

గంజాయి విక్రయించినా సేవించినా కఠిన చర్యలు తప్పవని ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా మత్తు పదార్థాల నియంత్రణ కోసం కృషి చేస్తుందని అందరి భాగస్వామ్యంతో గంజాయి తదితర మత్తు పదార్థాలను నియంత్రించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని చిట్యాల సిఐ డి మల్లేష్ అన్నారు. ముఖ్యంగా యువత పెడదారి పట్టకుండా తల్లిదండ్రులు ప్రత్యేకంగా బాధ్యత తీసుకోవాలని వారి ప్రవర్తనలో ఇలాంటి మార్పు వచ్చిన గమనించాలని సిఐ సూచించారు. గంజాయి నియంత్రణకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ప్రజలు బాధ్యతతో గంజాయి కి సంబంధించిన సమాచారం ఇవ్వాలని వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని సిఐ తెలిపారు.

## నేరాలు-దారుణాలు

## త్వరలోనే గోరికొత్తపల్లిలో పోలీస్ స్టేషన్ ప్రారంభం

**భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే**

*రేగొండ జూలై 11 ప్రభాతవార్త :*



నూతనంగా ఏర్పడిన గోరికొత్తపల్లి మండల కేంద్రంలో త్వరలోనే పోలీస్ స్టేషన్ ను ప్రారంభించనున్నట్లు జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే తెలిపారు. గోరి కొత్తపల్లి మండల కేంద్రంలో నూతన పోలీస్ స్టేషన్ కోసం తాత్కాలిక భవన సముదాయాన్ని ఎస్పీ కిరణ్ ఖరే, పోలీస్ బృందంతో కలిసి శుక్రవారం సాయంత్రం పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే మాట్లాడుతూ త్వరలోనే మండలంలో పోలీస్ కార్యకలాపాలు నిర్వహిస్తామని తెలిపారు. అనంతరం ఆయన పోలీస్ స్టేషన్ ఏర్పాటు కోసం స్థలాన్ని పరిశీలించి, స్థానికులతో చర్చించారు. ఆయన వెంట భూపాలపల్లి డి.ఎస్.పి సంపత్ రావు, చిట్యాల సిఐ మల్లేష్ యాదవ్, రేగొండ ఎస్సై సందీప్ కుమార్, కాంగ్రెస్ నాయకులు సుదరబోయిన ఓం ప్రకాష్, సదయ్య, రవి, మొగిలి, పోలీస్ సిబ్బంది తదితరులున్నారు.

## ఘనంగా బండి జన్మదిన వేడుకలు

*కాటారం, జూలై 11, ప్రభాతవార్త*



కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ జన్మదినంను పురస్కరించుకొని బిజెపి కాటారం మండల శాఖ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా సంబరాలు చేసుకున్నారు . ఈ సందర్భంగా బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యులు బొమ్మన భాస్కర్ రెడ్డి, సీనియర్ నాయకులు దుర్గం తిరుపతి మాట్లాడుతూ..ఆర్ఎస్ ఎస్, ఏబీవీపీ సంస్థలలో కింది స్థాయి నుంచి పనిచేసుకుంటూ వచ్చి 3సార్లు కార్పొరేటర్ గా గెలిచి కరీంనగర్ ఎంపిగా గెలిచి అనతి కాలంలోనే బీజేపీ రాష్ట్ర అధ్యక్షులుగా బాధ్యతలు స్వీకరించి తన నాయకత్వ పటిమతో బీజేపీని అధికారం సాధించే దిశగా తీసుకెళ్లిన నాయకుడు అని అన్నారు. రెండవసారి ఎంపిగా కరీంనగర్ చరిత్రలోనే అత్యధిక మెజారిటీతో గెలిచి కేంద్ర హోం శాఖ సహాయ మంత్రిగా బాధ్యత నిర్వహిస్తున్న బండి సంజయ్ నేటి బీజేపీ కార్యకర్తలకు మార్గదర్శనమని అన్నారు. జిల్లా కౌన్సిల్ సభ్యులు బొమ్మన భాస్కర్ రెడ్డి, సీనియర్ నాయకులు దుర్గం తిరుపతి, గంట అంకయ్య, జిల్లాల శ్రీశైలం, బొంతల రవి, ఇంజపురి సదానందం, గాలి సారయ్య, గోగు రాజేష్, పాల్గొన్నారు.

## శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించిన జిఎం

*భూపాలపల్లి, జూలై 11, ప్రభాతవార్త*

భూపాలపల్లి ఏరియా లోని ఈపీ ఆపరేటర్స్ మరియు ఎంవీ డ్రైవర్స్ కి సేఫ్టీ మేనేజ్మెంట్ ప్లాన్ ఇంప్లిమెంటేషన్ పై 2 రోజుల అవగాహన కార్యక్రమాన్ని స్థానిక స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ లో ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ యొక్క శిక్షణ కార్యక్రమాన్ని మీరు చక్కగా వినియోగించుకొని నేర్చుకున్న విషయాలు మీ యొక్క వృత్తి లో అమలు చేయాలని వారు కోరారు. అందరూ రక్షణతో కూడిన ఉత్పత్తి సాధించాలని వారు తెలియజేశారు. ప్రమాదం అనేది ఎక్కడి నుండి వస్తుందో తెలియదు కాబట్టి అందరూ తప్పక రక్షణ సూత్రాలను పాటించాలి అని చెప్పారు. ఈ కార్యక్రమంలో కేటికే వన్ గ్రూప్ ఏజెంట్ మాటూరి రవీందర్ , ఏరియా పర్సనల్ మేనేజర్ కావూరి మారుతి, సింటార్స్ శిక్షణ అధ్యాపకులు విజయ్ కుమార్ ,ఎంవిటిసి మేనేజర్ రామన్ పాఠక్ , గుర్తింపు సంఘం నాయకులు అసిస్టెంట్ బ్రాంచ్ కార్యదర్శి విజేందర్ , ప్రాతినిధ్య సంఘం బ్రాంచ్ ఉపాధ్యక్షులు మధుకర్ రెడ్డి మరియు ఉద్యోగులు పాల్గొన్నారు.

## జనాభా పెరుగుదల దేశానికి గొడ్డలి పెట్టు

**ఒడితల పి హెచ్ సి వైద్యాధికారిణి మోనిక**

*చిట్యాల, జూలై 11 ప్రభాతవార్త:*



జనాభా పెరుగుదలను అరికట్టాలని, జనాభా పెరుగుదల దేశానికి గొడ్డలి పెట్టు లాంటిదని మండలంలోని ఒడితల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని డాక్టర్ రాగాల్ల మోనిక స్పష్టం చేశారు. ప్రపంచ జనాభా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆరోగ్య కేంద్రంలో అవగాహన సద స్సు శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారిణి మోనిక మాట్లాడుతూ జనాభా పెరగడం వల్ల వనరుల కొరత, పర్యావరణ సమస్యలు, నిరుద్యోగం ,ఆరోగ్య సమస్యలు ఉత్పన్నమవుతాయని పేర్కొన్నారు. జనాభా నియంత్రణ కోసం ప్రతి ఒక్కరూ ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. కుటుంబ నియంత్రణ పట్ల అవగాహన కల్పించి, జనాభా పెరుగుదలను అరికట్టాలని కోరారు. అనంతరం మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాలలో విద్యార్థినిలకు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించి, మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఆరోగ్య సూత్రాలు పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ఏఎన్ఎం లు సుమలత, జయలత, ఆశా వర్కర్లు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి ఎమ్మెల్యే సహకరించాలి

*చిట్యాల, జూలై 11 ప్రభాతవార్త:*



మండలంలోని నవాబుపేట గ్రామానికి మంజూరైన ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సహకరించాలని ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుడు పర్లపల్లి ఓదేలు మాదిగ కోరారు. ఈ మేరకు గ్రామంలో బేస్మెంట్ లెవెల్ నిర్మాణంలో ఉన్న ఎస్సీ కమ్యూనిటీ హాల్ స్థలాన్ని గ్రామస్తులతో కలిసి శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఓదేలు మాదిగ మాట్లాడుతూ గత 20 ఏళ్ల క్రితం గ్రామంలో ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం స్థలాన్ని సేకరించినట్లు చెప్పారు. గత ఎమ్మెల్యే కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం రూ 10 లక్షలు మంజూరు చేయించి, అక్టోబర్ 5, 2023లో శంకుస్థాపన చేసినట్లు చెప్పారు. అప్పటినుండి ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణం ఆగిపోయినట్లు పేర్కొన్నారు. పాత ఎస్టిమేషన్ ను రద్దుచేసి, ఎమ్మెల్యే కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ 20 లక్షల కేటాయించాలని కోరారు. అలాగే కాలనీలో పెండింగ్ లో ఉన్న సీసీ రోడ్ల నిర్మాణాలను పూర్తిచేయాలని విజ్ఞప్తి చేశారు. గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో పోచమ్మ తల్లి బోనాలు

*చిట్యాల, జూలై 11 ప్రభాతవార్త:*



మండల కేంద్రంలోని బేడ బుడగ జంగాలు ఎంతో భక్తి శ్రద్ధలతో పోచమ్మ తల్లికి బోనాలు సమర్పించారు. బేడ బుడగ జంగాల పెద్దలు టేకు లక్ష్మయ్య, మోతె సారయ్య, ఉల్లెక్కం ల ఆధ్వర్యంలో మహిళలు నైవేద్యాలు వండుకుని అమ్మవారికి సమర్పించారు. తమ పిల్లపాపలను కాపాడాలని తల్లిని పోచమ్మ తల్లిని వేడుకున్నారు. కార్యక్రమంలో టేకు రవి, సతీష్, వేణు లతో పాటు, మహిళలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలి

*చిట్యాల, జూలై 11 ప్రభాతవార్త:*

బ్యాండు వాయిద్య కళాకారుల హక్కుల సాధన కోసం ఈనెల 16న హనుమకొండలో జరిగే రాష్ట్ర సదస్సు ను విజయవంతం చేయాలని ఆ సంఘం మండల అధ్యక్షుడు మర్రిపల్లి రవి, కోశాధికారి లద్దు నూరి ప్రభు లు కోరారు. ఈ మేర కు రాష్ట్ర సదస్సుకు సంబంధించిన వాల్ పోస్టర్ ను శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం వైద్య కళాకారులకు ఫెడరేషన్ ఏర్పాటు చేసి, గుర్తింపు కార్డులు అందించాలని కోరారు. హెల్త్ కార్డులను ఇప్పించి, ప్రమాద బీమా సౌకర్యాన్ని కల్పించాలని డిమాండ్ చేశారు. సహాయ కార్యదర్శి భద్రయ్య, నాయకులు ఎండి అంకుశ వాలి, భువనగిరి రాజు, వైనాల మొగిలి, తదితరులు పాల్గొన్నారు.

**ఇంటి పేరు, పేరు మార్పు**

గూడూరు మండలం మచ్చర్ల గ్రామానికి చెందిన కోటెం మమత W/o మహేష్ అను నేను నా యొక్క ఇంటి పేరు మరియు పేరు అనగా కోటెం మమత W/o మహేష్ నుండి ఇర్ప నిరోష D/o లక్ష్మి నర్సు గా మార్చు చేయదలచుకుంటున్నాను. ఇట్టి విషయమై ఎవరికైనా అభ్యంతరం ఉన్న యెడల ఈ క్రింద తెలుపబడిన అడ్రస్‌కు లేదా ఫోన్ నెంబర్‌కు సంప్రదించగలరు.

ఇట్లు ఇర్ప నిరోష D/o లక్ష్మి నర్సు గ్రా : కార్లాయి, బత్తులపల్లి పోస్ట్, కొత్తగూడ మండలం మహబూబాబాద్ జిల్లా-506135 ఫోన్: 8332932553




# ఘనంగా బండి సంజయ్ జన్మదిన వేడుకలు

మహాదేవపూర్, జూలై 11, ప్రభాతవార్త

మహాదేవపూర్ మండల కేంద్రంలో మహాదేవపూర్ మండల బీజేపీ అధ్యక్షులు రాంశెట్టి మనోజ్ ఆధ్వర్యంలో కేంద్ర హోంశాఖ సహాయక మంత్రి బండి సంజయ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా మహాదేవపూర్ బస్టాండ్ లో వివేకానంద విగ్రహం వద్ద కేక్ కటింగ్ చేసి, బాణాసంచా కాల్చి, స్వీట్స్ పంపిణి చేశారు, అనంతరం మహాదేవపూర్ తహసీల్దార్ ఎరాబటి రామారావు, హాస్పిటల్ సూపరిండెంట్ డాక్టర్ విద్యావతి అతిధిగా పాల్గొని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణి చేసి ఆసుపత్రి ప్రాంగణంలో చెట్లు నాటారు. అలాగే బీజేపీ సీనియర్ నాయకులు కన్నెబోయిన అయిలన్న సహకారంతో ప్రధానోపాధ్యాయురాలు సరిత, ఉపాధ్యాయుడు మడుక మధు ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలోని 10వ, 9వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు భగవద్గీత



పుస్తకాలు పంపిణి చేశారు. బీజేపీ మహాదేవపూర్ మండల అధ్యక్షులు రాంశెట్టి మనోజ్ మాట్లాడుతూ..బండి సంజయ్ ఒక సామాన్య కార్యకర్త నుండి జాతీయ స్థాయి నాయకునిగా, కేంద్ర మంత్రిగా ఎదగడం ఎంతో స్ఫూర్తిదాయకమన్నారు. అనేక రకాల ప్రజా ఉద్యమాలు చేసి కింది స్థాయి నుండి వచ్చిన నాయకుడు అని అన్నారు. అలాగే కార్పొరేటర్ స్థాయి నుండి కేంద్ర మంత్రిగా ఎదిగిన ఆయన జీవితం, నేటి కార్యకర్తలకు, యువకులకు ఆదర్శమన్నారు. కష్టపడి పనిచేసే నిజాయితీ కలిగిన కార్యకర్తలకు కేవలం భారతీయ జనతా పార్టీలోనే గుర్తింపు ఉంటుందన్నారు. రాబోవు రోజుల్లో బండి సంజయ్ ఆ అమ్మవారి ఆసిస్సులతో మరింత ఉన్నతమైన స్థానంలో ఉండాలని ఆశాభావం వ్యక్తం చేసారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు రాంశెట్టి మనోజ్, మండల ప్రధాన కార్యదర్శులు బొల్లం కిషన్, సూరం మహేష్, సీనియర్ నాయకులు కన్నెబోయిన అయిలన్న, సాగర్ల రవి, లింగంపల్లి వంశీ, బాలిరెడ్డి, శ్రీనివాస్, శ్యామ్, రాంరెడ్డి, వెంకటేష్, శ్రవణ్, సాయి, సంపత్, రాకేష్, మనోజ్, రాజు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మరుగుదొడ్లు మంజూరు చేసిన మంత్రి కి కృతజ్ఞతలు

మహాదేవపూర్, జూలై 11, ప్రభాతవార్త

మహాదేవపూర్ మండలకేంద్రం లోని జిల్లా పరిషత్ బాలికల పాఠశాలకు మరుగుదొడ్ల నిర్మాణం కోసం రు. 5 లక్షలు మంజూరు చేసిన రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసన సభా వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు మహాదేవపూర్ మాజీ ఎంపీపీ బి. రాణి బాయి రామారావు కృతజ్ఞతలు తెలిపారు. మరుగుదొడ్లు సరిగా లేకపోవడతో పాఠశాలలోని బాలికలు ఇబ్బంది పడుతున్నారని మంత్రి దృష్టికి తీసుకువెళ్లగా వేంటనే స్పందించి రూ. 5లక్షలు మంజూరు చేశారాని, విద్యార్థుల తరుపున మంత్రికి కృతజ్ఞతలు తెలుపుతున్నామని ఎంపీపీ బి. రాణి బాయి రామారావు పేర్కొన్నారు.

## ఆదర్శనగర్ కాలనీలో ఘనంగా మహిళల గోరింట సంబురాలు

కాటారం, జూలై 11, ప్రభాతవార్త



కాటారం మండల కేంద్రంలోని ఆదర్శనగర్ కాలనీలో ఆషాడమాసం సందర్భంగా కాలనీ లోని మహిళలు గోరింటాకు వేడుకను ఘనంగా నిర్వహించారుఈ సందర్భంగా మహిలలు మరియు పిల్లలు అందరు కలిసి గోరింటాకు చెట్టుకు పూజ చేసి అనంతరం ఆకులను గోరింటాకు చేసి మహిళలు అందరు ఒకరికీ ఒకరు చేతులకు పెట్టుకున్నారు.కాలనీ మహిళలు, పిల్లలు ఉల్లాసంగా పాల్గొని ఆట పాటలతో అలరించారు. గెలుపొందిన మహిళలకు బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమం లో ముస్కుల శ్రీలత రెడ్డి, ఐత రాధికా రెడ్డి, బండం స్వరూప, చీర్ల లక్ష్మి, పెనుగొండ శంకరమ్మ, నుంకరి రమ, పెద్దపల్లి శ్వేతా, ఆత్మకూరి లక్ష్మి, సునీతనాయక్, రేపలే శ్వేతా, మెరుగు కుందన, బండం మీనా పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ ను కలసిన జిల్లా పౌరసరఫరాల అధికారి

భూపాలపల్లి, జూలై 11, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ను శుక్రవారం ఇటీవల బదిలీపై వచ్చిన పౌరసరఫరాల అధికారి కిరణ్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. సమీకృత కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ ను కలిసిన పౌరసరఫరాల అధికారి మొక్కను అందజేశారు.

## కోటగుళ్లలో ఈసీఐఎల్ ఆఫీసర్ టెక్నికల్ శాలిని ప్రత్యేక పూజలు

గణపురం జూలై 11 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో శుక్రవారం ఎలక్ట్రానిక్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఈసీఐఎల్ హైదరాబాద్ ఆఫీసర్ టెక్నికల్ శాలిని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు వినయ్ ఆమెను సాదరంగా ఆహ్వానించి గణపతి, నందీశ్వరుడు, గణపేశ్వరునికి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించి తీర్థప్రసాదాలను అందజేశారు.

# గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

**గోరికొత్తపల్లిలో పోలీస్ స్టేషన్ ఏర్పాటుకు స్థల పరిశీలన**

రేగొండ జూలై 11 ప్రభాతవార్త :

గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు గారు. నూతనంగా ఏర్పడిన గోరి కొత్తపల్లి మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్ ఏర్పాటుకు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు శుక్రవారం పోలీసులతో కలిసి స్థల పరిశీలన చేశారు.



ప్రస్తుతం తాత్కాలికంగా పోలీస్ స్టేషన్ ను ఏర్పాటు చేసేందుకు భవనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన గోరి కొత్తపల్లి మండలాన్ని అభివృద్ధి చేసేందుకు ఛాయాశక్తుల కృషి చేస్తున్నానని అన్నారు. ఎంపీడీవో, తాసిల్దార్ కార్యాలయ నిర్మాణాలకు నిధులు కేటాయించాలని ప్రస్తుతం భవన నిర్మాణాలు జరుగుతున్నాయని అన్నారు. ఈనెల చివర వారంలో తాత్కాలిక భవనంలో పోలీస్ స్టేషన్ ను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. పోలీస్ స్టేషన్ ప్రారంభానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లేదా ఇన్చార్జి మంత్రి పొంగిలేటి శ్రీనివాసరెడ్డిని ఆహ్వానిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి డిఎస్పి సంపత్ రావు, సిఐ మలేష్ యాదవ్, ఎస్సై సందీప్ కుమార్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఇప్పకాల నరసయ్య, కాంగ్రెస్ నాయకులు సుదరబోయిన ఓం ప్రకాష్, పత్తి తిరుపతి, పుట్ట రవి, మాటికే సంతోష్, కాటం సదయ్య, చిగురుమామిడి కుమారా స్వామి, పానుగంటి బ్రమ్మం, శ్రీరామ్ రాజు, జోరు సుదర్శన్, నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీతోనే సామాజిక న్యాయం

**సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు చిత్రపటానికి పాలాభిషేకం**

**42 శాతం రిజర్వేషన్ అమలుకు తీర్మానంతో సంబురాలు**

**టపాసులు పేల్చి, స్వీట్లు పంపిణీ చేసిన కాంగ్రెస్ శ్రేణులు**

**బలహీన వర్గాల హక్కుల రక్షణ కోసం కృషి చేస్తున్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం**

కాటారం, జూలై 11, ప్రభాతవార్త

తెలంగాణ ప్రభుత్వం బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు, కేబినెట్ సమావేశంలో నిర్ణయించడంపై హర్షం వ్యక్తం చేస్తూ, శుక్రవారం కాటారం మండల కేంద్రం లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, బీ సీ నాయకులు సంబురాలు నిర్వహించారు. మండల



కేంద్రంలోనీ అంబేద్కర్ కూడలి వద్ద టపాసులు పేల్చి, నినాదాలు చేస్తూ, రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు చిత్రపటానికి పాలాభిషేకం చేసి సంబురాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ..సామాజిక న్యాయంతోనే అభివృద్ధి సాధ్యమని బలహీన వర్గాల హక్కుల సాధన కోసం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేస్తామని,ఎన్నికల ప్రణాళికలో కామారెడ్డి డిక్లరేషన్ లో హామీ ఇచ్చి రాష్ట్ర క్యాబినెట్ హామీ అమలుకు శ్రీకారం చుట్టిందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి కుల గణన చేపట్టి తెలంగాణ రాష్ట్రాన్ని దేశానికి ఆదర్శంగా నిలిపారన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేసేందుకు రాష్ట్ర శాసన సభలో తీర్మానం చేసి ఆమోదించడంతోపాటుశాసన మండలిలో ఆమోదం చేసి కేంద్రానికి పంపినట్లు తెలిపారు. బలహీన వర్గాల ప్రజలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి కేంద్ర ప్రభుత్వానికి నివేదించారని,చట్టపరంగా బలహీన వర్గాల జనాభా పరంగా హక్కులు కల్పించేలా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. బీసీ రిజర్వేషన్ పెంపు పై భారత సమాజం హర్షం వ్యక్తం చేస్తుందన్నారు. ఎన్ని కుట్రలు చేసినా రిజర్వేషన్ అమలు ఆగేది లేదు అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపిపి పంతకాని సమ్మయ్య, యూత్ కాంగ్రెస్ మంథని నియోజకవర్గ అధ్యక్షులు చీమల సందీప్, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు, మాజీ ఎంపిటిసి జాడీ మహేశ్వరి రమేష్, మహిళా నాయకురాలు అయిత శకుంతల, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు చీటూరి మహేష్ గౌడ్, నవీన్ రావు, కాటారం మాజీ ఉప సర్పంచ్ నాయిని శ్రీనివాస్, తెప్పేల దేవేందర్ రెడ్డి, అంగజాల అశోక్ కుమార్, దబ్బేట రాజేష్, ఆత్మకూరి కుమార్ యాదవ్, గద్దం కొమురయ్య యాదవ్, భూపెల్లి రాజు, కడారి విక్రమ్, చీర్ల సమ్మిరెడ్డి, బొడ్డు మల్లయ్య, జీయ్యరి మల్లేష్, రాజశేఖర్, కాంగ్రెస్ పార్టీ అన్ని విభాగాల నాయకులు, కార్యకర్తలు, బీసీ నాయకులు పాల్గొన్నారు.

## చిమ్మ చీకట్లో రాయపర్తి బస్టాండ్ పట్టించుకోని అధికారులు

రాయపర్తి ప్రభాతవార్త జూలై 11

జాతీయ రహదారి 563 నిత్యం రద్దీగా ఉండే రాయపర్తి మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణంలో సాయంత్రం ఆరు అయితే ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు. కనీసం లైట్ల సౌకర్యం లేదు ఫ్యాన్ల సౌకర్యం లేదు. రాత్రి ప్రయాణికులు ప్రయాణం చేయాలన్న ఇబ్బంది పడుతున్నారు.చీకట్లో వరంగల్ టు ఖమ్మం హైవే పై రద్దీగా ఉండే వాహనాల లైట్ ఫోకస్ కి రాయపర్తి మండల ప్రజలు రోడ్డు దాటాలన్న ఇబ్బంది పడుతున్నారు.గత నెల నుండి బస్టాండ్ ముందున్న హైమాస్ లైట్లు పనిచేయడం లేదు. అధికారులతో మొరపెట్టుకున్న చోద్యం చూస్తున్నారు. జరగరాని ఆక్సిడెంట్లు ఏమైనా జరిగిన ఎవరు బాధ్యత



వహిస్తారని ప్రయాణికులు ఆగ్రహిస్తున్నారు. వరంగల్ జిల్లాలోని అతిపెద్ద మండలమైన రాయపర్తి మండల హెడ్ క్వార్టర్ కి ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులని,ప్రజలు ప్రయాణికులు వాహనదారులు, రాయపర్తి బస్టాండ్ లో విద్యుత్ దీపాలు, సెంట్రల్ హైమాస్ లైట్లు పెట్టి, ఇలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని కోరుతున్నారు.




## ఆర్ట్స్ కాలేజ్, అంబేద్కర్ స్టడీ సెంటర్లో బీఎల్ఎస్సీ పరీక్షల వాయిదా

ప్రభాతవార్త హనుమకొండ విద్యా విభాగం జూలై 11:

స్థానిక ఆర్ట్స్ కాలేజ్ లోనిడా.బి.ఆర్. అంబేద్కర్ ఓపెన్ వర్సిటీ స్టడీ సెంటర్లో జూలై 12వ నుంచి 16 వరకు జరగాల్సిన బీఎస్ఐఎస్సీ (బ్యాచిలర్ ఆఫ్ లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్) పరీక్షలను వాయిదా వేసినట్లు విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణాధికారి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సవరించిన పరీక్షల తేదీలను త్వరలోనే ప్రకటిస్తామని పేర్కొన్నారు.

## తెలంగాణ ఆర్థిక వ్యవస్థపై సదస్సును విజయవంతం చేయండి



జూలై 11, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :

వలసాంధ్ర పాలకుల వల్ల నిర్లక్ష్యానికి గురైన తెలంగాణలో విద్య, వైద్యం, ఉపాధి, ఉద్యోగ, వ్యవసాయ, పారిశ్రామిక రంగాలు కుదేలై తెలంగాణ నిరుద్యోగులు, విద్యార్థులు, సబ్బండ కులాల నేడు దిక్కుతోచని స్థితిలో ఉన్నారని, తెలంగాణలో కొత్తగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై అయోమయ స్థితిలో ఉందని, ఇలాంటి స్థితిలో తెలంగాణ ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టి మౌలిక రంగాలను అభివృద్ధి చేసే దిశ దశను సూచించే సదస్సును ఈ నెల 13 న హనుమకొండ జిల్లా కేంద్రం హరిత కాకతీయ హోటల్ లో ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు ఏర్పాటు చేసినట్లు, అట్టి సదస్సును విజయవంతం చేయాలని తెలంగాణ ఉద్యమకారుల వేదిక రాష్ట్ర చైర్మన్ ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ అన్నారు. శుక్రవారం బాలసముద్రంలోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత పది సంవత్సరాల పాలనలో అన్ని రంగాల్లో తెలంగాణ తెర్లై పోయిందని, ముఖ్యంగా మిగులు రాష్ట్రం అప్పుల రాష్ట్రంగా మారిందని, రాష్ట్రాన్ని అప్పుల ఊబి నుండి తప్పించడానికి, రాష్ట్ర అభివృద్ధి సక్రమ మార్గంలో నడవ డానికి ప్రభుత్వం విధాన కర్తలు ఒక ప్రణాళిక బద్ధంగా పని చేయడంపై సదస్సులో మేధావులు సందేశమిస్తారని అన్నారు. ఈ సదస్సులో ప్రొఫెసర్లు హరగోపాల్, డి ఎన్. రెడ్డి, ఐటికాల పురుషోత్తం, ఎ సదానందం, ఆర్ రమణమూర్తిలు, వివిధ పార్టీల నాయకులు పాల్గొంటారని తెలిపారు.

## కాకతీయ ప్రభుత్వ కళాశాలలో ప్రపంచ జనాభా దినోత్సవం కార్యక్రమం

ప్రభాతవార్త హన్మకొండ విద్యా విభాగం జూలై 11




: ప్రపంచ జనాభా దినోత్సవాన్ని పురస్కరించుకుని, స్థానిక కాకతీయ ప్రభుత్వ కళాశాలలో అర్థశాస్త్ర విభాగం మరియు ఎన్ ఎస్ ఎస్ యూనిట్ సంయుక్తంగా ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాయి."ఆర్థికాభివృద్ధిలో మానవ వనరుల పాత్ర " అనే అంశంపై కళాశాల విద్యార్థులకు వ్యాస రచన పోటీ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగావిద్యార్థుల్లో జనాభా పెరుగుదల వల్ల సమాజం, ఆర్థిక వ్యవస్థపై ఏర్పడే ప్రభావాలపై అర్థశాస్త్ర ఆచార్యులు, ఎన్ ఎస్ ఎస్ సమన్వయ కర్తలు ప్రసంగించి విద్యార్థులను చైతన్య పరిచారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ. జి .శ్రీనివాస్ , ముఖ్య అతిథిగా హాజరై, సమాజంలో ప్రతివ్యక్తి జనాభా నియంత్రణలో తన వంతు పాత్రను గుర్తించు కోవాలని, అర్థశాస్త్ర దృష్టికోణంలో దీని ప్రభావాన్ని అర్థం చేసుకోవాలని సూచించారు.సమాజంలో ఉన్న ప్రస్తుత పరిస్థితులపై, భవిష్యత్తులో ఎదురయ్యే సవాళ్లపై విద్యార్థులు లోతుగా ఆలోచించేలా చేయడమే లక్ష్యంగా నిర్వహించామని నిర్వాహకులు తెలిపారు.అర్థ శాస్త్రం అధ్యాపకులు డా. ఎం.రవీందర్, డా. ఎ.వెంకట రమణ, ఎం.వెంకన్న, డా. పి.మాలతీ లత, మరియు విళీళీ ప్రోగ్రామ్ ఆఫీసర్లు డా.జి.శ్రీనివాస్, డా.సీతా రాములు, డా,గన్ సింగ్, డా.సంధ్యారాణి నిర్వహించిన ఈ కార్యక్రమం లో అన్ని విభాగాధిపతులు, మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## సామాజిక ఉద్యమకారులు న్యాయవాద వృత్తిలోకి రావాలి

జూలై 11, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :

రాజ్యాంగంలో పొందుపరచిన సామాజికన్యాయం, ప్రజాస్వామ్యం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వాలను కాపాడుకోవాలంటే సామాజిక ఉద్యమకారులు న్యాయవాద వృత్తిలోకి రావాలని హనుమకొండ బార్ అసోసియేషన్ అధ్యక్షులు పులి సత్యనారాయణ అన్నారు. కొత్తగా న్యాయవాద వృత్తిలోకి వచ్చిన ఐరబోయిన బిక్షపతి, అడ్లూరి పద్మ లకు శుక్రవారం హనుమకొండ కోర్టు బార్ హాలులో నెక్ బ్యాండ్ కట్టి న్యాయవాద వృత్తిలోకి స్వాగతిస్తూ ఆయన మాట్లాడారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో రాజ్యాంగం అమలు ద్వారానే సామాజిక న్యాయం జరిగి సమసమాజం ఏర్పడుతుందని, సామాజిక ఉద్యమాల్లో ఉన్నవారు న్యాయవాద వృత్తిలోకి వస్తే సమాజానికి మేలు జరుగుతుందని అన్నారు. న్యాయవాదులకు రాజ్యాంగం పట్ల అవగాహనతో పాటు సామాజిక అవగాహన, సామాజిక చైతన్యంతో ఉండాలని అన్నారు. కొత్తగా న్యాయవాద వృత్తిలోకి వచ్చిన ఐరబోయిన బిక్షపతి, అడ్లూరి పద్మలు క్రమశిక్షణతో వృత్తిలో రాణించాలని, సమాజంలోనున్న రుగ్మతలను రూపుమాపడంలో, మనుషుల మధ్యనున్న తగాదాలను, కక్షలను ప్రాథమిక స్థాయిలోనే పరిష్కరించి మొదటి న్యాయమూర్తులుగా నిలవాలని సూచించారు.

## ఏవివి జూనియర్ కళాశాలలో జనాభా పెరుగుదలపై చర్చా గోష్టి

ప్రభాతవార్త విద్యా విభాగం హన్మకొండ జూలై 11 :

స్థానిక ఏ వి వి జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి కోడిమాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో "జనాభా పెరుగుదల మనకు వరమా? శాపమా?" అనే అంశంపై చర్చా గోష్టిని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ. భుజేందర్ రెడ్డి విద్యార్థుల మధ్య చర్చల అనంతరం మాట్లాడుతూ ప్రపంచ జనాభా 800 కోట్లు మన భారతదేశ జనాభా దాదాపు 150 కోట్లు దగ్గరగా ఉంది.ఇది ఓ రకంగా ఆందోళన కలిగించే విషయమే కానీ ప్రస్తుతము ప్రపంచంలో అత్యధిక యువశక్తి గలిగిన దేశంగా ప్రపంచ దేశాలు మన వైపు చూస్తున్న తరుణంలో ఇదొక వరమనే భావించవచ్చు. కానీ, ఈ యువతకు సరైన నైపుణ్యము స్కిల్స్ అందించినప్పుడే అభివృద్ధి చెందిన దేశంగా మారే అవకాశం మరియు ప్రపంచాన్ని శాసించే గొప్ప అవకాశం ఉందని, లేనియెడల



రాబోయే రోజుల్లో ఇది భారంగా మారే ప్రమాదం ఉందని కావున యువత నైపుణ్యాల పైన దృష్టి సాధించాలని అన్నారు.ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రపంచంలోని యువతతో మనం పోటీపడా లంటే క్రమశిక్షణ, నైపుణ్యము, మరియు కఠోర శ్రమ అవసరమని, వీటిని అలవర్చుకున్నప్పుడే మనం అనుకున్నది సాధిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు పి విజ్ఞాన్, పెండ్యాల మహేందర్ వాలంటీర్లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో ఏసీ ప్రెస్ మీట్ హాల్ ప్రారంభం

జూలై 11, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :

గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ మొదటి అంతస్తులో ఆధునీకరించిన ప్రెస్ మీట్ హాల్ ను గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు ప్రారంభించారు. ప్రెస్ మీట్ కోసం వచ్చే వారికి, మీడియాకు ప్రత్యేకంగా కుర్చీలు, హాల్ లో ఆధునిక లైటింగ్ సౌకర్యంతో పాటు ఏసీలు ఏర్పాటు చేశారు. క్లబ్ అభివృద్ధిలో భాగంగా అవసరమైన శాశ్వత పనులను చేస్తున్నామని ఈ సందర్భంగా అధ్యక్షుడు వేముల నాగరాజు అన్నారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బొల్లారం సదయ్య, కోశాధికారి బొల్ల అమర్, ఉపాధ్యక్షులు గోకారపు శ్యాంకుమార్, బొడిగె శ్రీను, కొడిపెల్లి దుర్గాప్రసాద్ రావు, అల్లం రాజేష్ వర్మ, యాంసాని శ్రీనివాస్, సహాయకార్యదర్శులు సంపెట సుధాకర్, పెద్దపల్లి వరప్రసాద్, వలిశెట్టి సుధాకర్, పాడిచెట్టి విష్ణువర్ధన్, ఈసీ మెంబర్లు వీరగోని హరీష్, దొమ్మాటి శ్రీకాంత్, జనగాని ఆంజనేయులు, ఎండీ నయాంపాషా,గుండెబోయిన దిలీప్ కుమార్, కందుకూరి సంజీవ్, మంచాల రాజు పాల్గొన్నారు.అనంతరం క్లబ్ బాధ్యుల సాధారణ సమావేశం అధ్యక్షులు వేముల నాగరాజు అధ్యక్షతన జరిగింది.

## గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ సభ్యుల కోసం హెల్త్ క్యాంప్" నిర్వహ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేముల నాగరాజు

జూలై 11, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్

: ప్రెస్ క్లబ్ సభ్యుల ఆరోగ్య సంరక్షణలో భాగంగా ఈనెల 13 ఆదివారం రోజున ఉదయం 9 గంటలకు గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో హెల్త్ క్యాంపు నిర్వహించాలని ప్రెస్ క్లబ్ కమిటీ నిర్ణయించింది అని ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు తెలియజేశారు.అందులో భాగంగా హృద్రోగ, న్యూరో, గ్యాస్ట్రో ల విభాగంలో సీనియర్ వైద్యులు మరియు సీనియర్ ఫిజీషియన్ లతో ప్రత్యేక క్యాంప్ నిర్వహించాలని అందుకోసం నేడు అనగా 12 వ తేదీ శనివారం ఉదయం 7 గంటలనుండి 9 గంటల వరకు వీబీఆర్ డయాగ్నస్టిక్స్ వారి సహాయంతో ఉచిత రక్త పరీక్షలకు శ్రీకారం చుట్టటం జరిగింది. ఇందుకోసం క్లబ్ ఆవరణలో ప్రత్యేక ఏర్పాట్లు చేయటం జరిగింది అని అన్నారు. సభ్యులు ఉదయం 7 గంటలకల్లా పరిగడుపున వచ్చి రక్త పరీక్షల కోసం శాంపిల్స్ ఇవ్వగలరని కోరుతున్నాం. ఈ పరీక్షల ఆధారంగా 13 వ తేదీ ఆదివారం హెల్త్ క్యాంపు లో నిపుణులైన వైద్యులు వ్యాధి నిర్ధారణ చేయటం, తగిన వైద్యం అందించడం జరుగుతుంది అని అన్నారు

13 వ తేదీ ఆదివారం క్యాంపులో ప్రముఖ కార్డియాలజిస్టులు డాక్టర్ మల్లికార్జున్, డాక్టర్ వివేక్, డాక్టర్ కూరపాటి మధు, డాక్టర్ అనిల్ రెడ్డి, న్యూరో ఫిజీషియన్లు డాక్టర్ వినయ్ కుమార్ గౌడ్, డాక్టర్ శ్రీచరణ్, డాక్టర్ నర్సింగరావు, గ్యాస్ట్రో !! ఫిజీషియన్లు డాక్టర్ సుమన్, డాక్టర్ సుమన్, డాక్టర్ వైద్యం గౌతమ్ తదితరులు పాల్గొంటారు అని అన్నారు. ఆదివారం కార్డియాక్ డాక్టర్లతో పాటు ఈసీజీ మెషిన్లు, టూడీ ఈకో మెషిన్ సైతం క్లబ్లో అందుబాటులో ఉంటుంది. సభ్యులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని కోరుతున్నాం. ఇది కేవలం గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో సభ్యత్వం కలిగిన గౌరవ సభ్యులకు మాత్రమే అని ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేముల నాగరాజు అన్నారు.

# ఆదివాసీల సాంప్రదాయ బద్ధంగానే మేడారం జాతర నిర్వహణ

## మంత్రి సీతక్క.

ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త,



ములుగు మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ భానోత్ రవిచందర్ లతో మంత్రి సీతక్క తాడ్వాయి మండలం మేడారంలోని సమ్మక్క సారలమ్మలను శుక్రవారం దర్శించుకున్నారు. గిరిజన పూజారులు డోలు వాయిద్యాల మధ్య ఘనంగా మంత్రి సీతక్క కి స్వాగతంపలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ సమ్మక్క, సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజు, జంపన్న గణ కీర్తిలను ప్రపంచవ్యాప్తంగా చాటి చెప్పే విధంగా చర్యలు తీసుకుంటామని వివరించారు. జనవరి 28 నుండి 31వ తేదీ వరకు జరుగనున్న సమ్మక్క సారలమ్మ మహా మేడారం జాతర సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేస్తామని మంత్రి సీతక్క అన్నారు. ఆదివాసి సాంప్రదాయాలు దెబ్బ తినకుండా జాతర నిర్వహణకు, అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. వేల సంవత్సరాల పాటు నిలిచిపోయేలా సమ్మక్క సారలమ్మ ప్రాంగణాన్ని సుందరంగా తీర్చిదిద్దడం జరుగుతుందని, ఇప్పటికే జాతరలో శ్వాశత పనులు జరుగుతుండగా మరో 112 కోట్ల రూపాయలతో సౌకర్యాల కల్పన కోసం ప్రభుత్వానికి అంచనాలు తయారు చేసి నివేదిక సమర్పించడం జరిగిందని అన్నారు. మేడారం మహా జాతరను విజయవంతం చేయడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారని, జాతరకు కావలసిన నిధులను వెంటనే మంజూరు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. క్యూ లైన్ విస్తరణ పనులు కొనసాగుతున్నాయని, జాతర విజయవంతానికి జిల్లా యంత్రాంగం ముందస్తు ప్రణాళికతో సమన్వయంగా ముందుకు సాగాలని సూచించారు. జంపన్న వాగుపై ఇరువైపులా భక్తులు సేద తీరడానికి ఆహ్లాదకరంగా ఉండే విధంగా ఏర్పాట్లు చేస్తున్నామని, గిరిజన పూజారుల సాంప్రదాయానికి విఘాతంగాఘ కలగకుండా పూజార్ల ఆలోచన విధానంతోనే ముందుకు సాగుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, ఈ ఓ వీరస్వామి, పూజారుల సంఘం అధ్యక్షుడు జగ్గరావు, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# జూనియర్ కళాశాలలో టిబి పై అవగాహన

ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,

టిబి ముక్త్ భారత్ అవగాహన కార్యక్రమంలో భాగంగా ములుగు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమానికి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాల్ రావు ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడుతూ, ప్రతి పౌరుడు బాధ్యతగా క్షయ వ్యాధి నియంత్రణలో పాల్గొన్నప్పుడే ములుగు జిల్లాలో క్షయ వ్యాధిని అంతమొందించ్చవచ్చని తెలిపారు. క్షయ వ్యాధి అంటువ్యాదని , ఇతరులకు గాలి ద్వారా తుంపర్ల ద్వారా తొందరగా వ్యాపిస్తుందని, ఎవరికైతే వ్యాధి నిరోధక శక్తి తక్కువగా ఉంటుందో వారికి ఈ వ్యాధి వ్యాపిస్తుందని కళాశాల విద్యార్థులకు తెలిపారు. పోషకాహారము, శరీరక శ్రమ చేయువారికి అధిక నిరోధక శక్తి ఉంటుందని అందుకే కళాశాల విద్యార్థులైన మీరు మంచి పోషకాహారాన్ని శారీరక శ్రమను తావించి ఆరోగ్యవంతులుగా ఉండాలని కోరారు. క్షయ వ్యాధితో బాధపడుతున్న వారు దగ్గినప్పుడు చేతి రుమాళ్లను అడ్డంగా పెట్టుకోవాలని, క్షయ వ్యాధి నివారణకు మంచి మందులను ప్రభుత్వం పంపిణీ చేస్తుందని, ఈ మందులను క్రమం తప్పకుండా వాడినట్లయితే వ్యాధిని నివారించవచ్చునని తెలిపారు. తంబాకు, మద్యపానము, మాల్ న్యూట్రిషన్, 60 సంవత్సరాలు పైబడిన వారు, ఇంతకుముందు టీబి వచ్చి తగ్గిన వారు,



హెచ్ఐవి వ్యాధితో బాధపడుతున్న వారికి టీబి వచ్చే అవకాశం ఉన్నందున అటువంటి వారిని తేమడ పరీక్షలు చేసుకునేందుకు ప్రోత్స హించాలని విద్యార్థులను కోరారు. కార్యక్రమంలో తల్లి ఆరోగ్యం, పోషకాహారం జిల్లా ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ శ్రీకాంత్, రాయినిగూడెం వైద్య అధికారి డాక్టర్ నాగ అనేశ్, కళాశాల ప్రిన్సిపాల్ భగవద్గీత ,డెమో సంపత్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పూర్ణ సంపత్ రావు, డిపియం సాంబయ్య, ఎస్ఓ స్వరూప రాణి, టీవీ ప్రోగ్రాం కోఆర్డినేటర్ సమ్మయ్య, రాజు, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## డాక్టర్ శబరీష్.పి ఐపిఎస్. జిల్లా ఎస్పీ




**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాతవార్త,** తెలంగాణ రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ములుగు జిల్లాలోని గోదావరి నది పరివాహక గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్



శబరిష్.పి ఐపిఎస్ గారు హెచ్చరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఇటీవల కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ములుగు జిల్లా ఎగువ భాగం నుండి గోదావరి నదికి వరద ఉధృతి పెరిగినందున తెలంగాణ, చత్తీస్ ఘడ్ రాష్ట్రాలను అను సంధానించే జాతీయ రహదారి 163 పై పేరూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని టేకులగూడెం శివారులో గల రేగుమాగు వాగు పొంగి టేకులగూడెం వంతెన మీదుగా వరద నీరు ప్రవ హిస్తున్నందున, వరద ఉధృతి తగ్గేవరకు ఈ వంతనపై ప్రయాణాలను నిషేధిస్తున్నామని, వంతెన ముఖ ద్వారం వద్ద బారికేడ్ లను ఏర్పాటు చేస్తు న్నట్లు తెలియజేశారు. ఈ సరిహద్దు గ్రామాల ప్రజలు అప్ర మత్తంగా ఉండాలని, అత్యవసరమైతే పోలీసు వారి సహాయం తీసుకోవాలని సూచించారు. ఇరు రాష్ట్రాల ప్రజలు ఒకవేళ ప్రయాణం చేయాల్సి వస్తే భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం మీదుగా ప్రయాణం చేయాలని జిల్లా ఎస్పీ సూచించారు.

# మందు పాతర పేలిన ఘటనలో గాయపడ్డ సోయం.కామయ్య మృతి.

ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో(వెంకటాపురం),ప్రభాత వార్త,

ఏజెన్సీ వెంకటాపురం మండలంలో మావోయిస్టు లు అమర్చిన మందుపాతర పేలి సోయం.కామయ్యకు తీవ్ర గాయాలు అయిన ఘటన పాఠకులకు విదితమే. ముకునూరుపాలెం గ్రామానికి చెందిన గిరిజనుడు సోయం కామయ్య (45) ఈ నెల 4న వెదురు కోసం కర్రెగుట్టల అటవీ ప్రాంతానికి వెళ్లగా, మావోయిస్టులు అమర్చిన ప్రషర్ బాంబుపై కాలు పడింది. ఈ పేలుడులో తీవ్రంగా గాయపడి హైదరాబాద్ ఉస్మానియా ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ గురువారం మృతి చెందాడు. కామయ్య మృతితో గ్రామంలో తీవ్ర విషాదం నెలకొంది.



# ములుగు వార్త

## దివ్యాంగులకి ఉపాది, పునరావాస పథకం

ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,

దివ్యాంగులు ఆర్థిక స్వాలంబన పొంది, ఇతరులతో సాదారణ జీవనం గడపడానికి వ్యవసాయ అనుబంద పరిశ్రమలు, సేవా, వ్యాపారములను స్థాపించుకొని జీవనోపాది పొందాలనే ఉద్దేశ్యంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగులకు, వయోవృద్దుల సంక్షేమ శాఖ ద్వారా దివ్యాంగులు ఉపాధి పునరావాస పథకం ప్రవేశ పెట్టబడింది. ఈ పథకం క్రింద బ్యాంకు లింకేజి లేకుండా నేరుగా రూపాయలు రూ.50,000 / సబ్సిడీ ఇస్తుంది. 202526 ఆర్థిక సంవత్సరమునకు ఈ పథకం కింద మన జిల్లాకు 09 యూనిట్ల ద్వారా 4. 50 (రూ.4 లక్షల 50 యాభై వేలు) బ్యాంకు లింకేజి 3 యూనిట్ల సబ్సిడీ మంజూరు చేయడం జరిగినది. 202526 సంవత్సరమునకు లబ్దిదారుల ఎంపిక ఆన్లైన్ ద్వారా జరుగుతున్నది. అర్హులైన దివ్యాంగులు ఈ పథకం కింద లబ్ది పొందడానికి ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవలసినదిగా జిల్లా సంక్షేమ అధికారి తులా.రవి ఒక ప్రకటనలో తెలియజేశారు. దరఖాస్తు చేసుకునే దివ్యాంగులు www.tsobmms.cgg.gov ఈ యొక్క వెబ్ సైట్ లో 14జూలై2025 నుండి అందుబాటులోకి వస్తుంది దరఖాస్తు చేసుకొనే చివరి తేది:31జూలై 2025. ఈ విషయాన్ని దివ్యంగులు గమనించగలరు. ఈ పథకం కింద అర్హులు:1. కనీస దివ్యంగత్వం 40!! శాతం పైన ఉండాలి2. 21 నుండి 55 సంవత్సరాల వయస్సులోబడి ఉండాలి. 3. ఆదాయ పరిమితి 1.5 లక్షలకు – గ్రామీణ ప్రాంతాలలో, 2 లక్షలు – పట్టణ ప్రాంతాలలోములుగు జిల్లాలోని దివ్యాంగులు ఈ పథకం కింద లబ్ది పొందడానికి www.tsobmms.cgg.gov ద్వారా తేది:14జూలై2025 నుండి 31జూలై2025 వరకు దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. గతంలో సబ్సిడీ, లోను మంజూరు కోసం దరఖాస్తు చేసుకొని, ఈ పత్రికా ప్రకటన వెలువడిన తేది వరకు ఎలాంటి సబ్సిడీ మంజూరు కాలేని, పెండింగు దరఖాస్తుదారులు తిరిగి పైన తెలిపిన వెబ్ సైట్ నందు కొత్తగా మరల దరఖాస్తు చేయుకోనవలయును. ఇతర వివరాలకై జిల్లా సంక్షేమ అధికారి, మహిళ, శిశు, దివ్యాంగుల వయో వృద్దుల సంక్షేమ శాఖ, ములుగు వారిని అన్ని కార్యాలయ పనివేలళలో సంప్రదించవచ్చని ములుగు జిల్లా సంక్షేమ అధికారి తులా.రవి ఒక ప్రకటనలో తెలిపారు.

## మహిళా సాధికారత కోసం రాష్ట్ర ప్రభుత్వం అడుగులు.

ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాలపై విస్తృత అవగాహన.

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,** జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఆదేశాల మేరకు డీఆర్డీఓ సంపత్ రావు, జిల్లా పౌర సంబంధాల అధికారి యం.డి రఫీక్ నేతృత్వంలో తెలంగాణా సాంస్కృతిక సారథి కళా బృందాలు మహిళా సాధికారత కార్యక్రమాల గురించి తమ ప్రదర్శనల ద్వారా అవగాహన కల్పిస్తున్నాయి. ఇందులో భాగంగా శుక్రవారం ములుగు జిల్లా కేంద్రంలోని వెంకటపూర్ మండలంలోనీ లక్షి ్మ దేవి పేట, ఏటూరునాగారం మండల కేంద్రంలో బోడ కిషన్ కో ఆర్డినేటర్ బృందం చే కళాజాత ప్రదర్శనలు నిర్వహించారు. వడ్డీ లేని రుణాలు, మహిళా సాధికారత, ఉచిత బస్సు ప్రయాణం, ఆరు గ్యారంటీల అమలు, మహిళా శక్తి కాంటీన్ లు, పెట్రోల్ బంకుల నిర్వహణ, సోలార్ పవర్ యూనిట్లు తదితర వాటిపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాకారులు రాగులశంకర్, రవి, బుచన్న, సురేష్, విజయ్, తిరుపతి, నరేష్, రాజేందర్, శోభా పాల్గొన్నారు.

## గీత, లిటిల్ ఐలాండ్ పాఠశాలల్లో బోనాల వేడుకలు

చొప్పదండి ప్రభాతవార్త,

చొప్పదండి పట్టణంలోని గీతా విద్యాలయం లిటిల్ ఐలాండ్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో బోనాల వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు బోనాల పండుగ కణాచిగా నిలుస్తుందని అన్నారు విద్యార్థులు సాంప్రదాయబద్ధంగా దుస్తులను ధరించి బోనాలను ఎత్తుకొని పురవీధుల గుండా వెళ్లి అమ్మవారికి సమర్పించారు ఈ కార్యక్రమంలో గీతా విద్యాలయం చైర్మన్ గుర్రం ఆనంద రెడ్డి డైరెక్టర్ లింగారావు లిటిల్ ఐలాండ్ కరస్పాండెంట్ కడారి రవికుమార్ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు .

# బిఆర్ఎస్ ప్రభుత్వ నిర్లక్ష్యంతో పిల్లలకు విద్య దూరం

**విద్య అనేది ప్రాథమికహక్కు**

**గోత్తి కోయగూడెంలో విద్యార్థులకు యూనిఫామ్స్ పంపిణీ**

**సహజ సిద్ధమైన అటవీ సంపదను వినియోగించుకుందాం**

**ఆదివాసులకు జీవనోపాధి కల్పిద్దాం**

**మంత్రి సీతక్క**



**ప్రభాతవార్త ఏటూర్ నాగారం జులై 11 :** బిఆర్ఎస్ ప్రభుత్వ నిర్లక్ష్యంతో పిల్లలకు విద్య దూరమైందని ,విద్య అనేది ప్రాథమిక హక్కు అని రాష్ట్ర పంచాయతీరాజ్ ,గ్రామీణ అభివృద్ధి , స్త్రీశిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క )అన్నారు. మండలంలోని చినబోయినపల్లి గ్రామ సమీపంలోని చింతలమో రి గోత్తి కోయగూడెంలో రాండ్ స్టాడ్ మరియు స్ఫూర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివాసి విద్యార్థులకు యూని ఫాన్స్ పంపిణీ కార్యక్రమాన్ని శుక్రవారం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంత్రి సీతక్క హాజరు కాగా ఆదివాసీలు ఆదివాసిసంస్కృతి సాంప్రదాయాలతో ఘనంగా స్వాగతం పలికారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి సీతక్క జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్ తోపాల్గొని విద్యార్థులకు యూనిఫార్మ్స్, లాప్టాప్ ,స్కూల్ ఫర్నిచర్, స్కూల్ బ్యాగులు , ట్రంక్ బాక్సులు ,ఎడ్యుకేషనల్ ,స్పోర్ట్స్ మెటీరియల్, ప్రథమ చికిత్స వస్తు సామాగ్రిని సుమారు 150 మంది విద్యార్థులకు అందజేశారు ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ గోత్తి కోయగూడెం అటవీశాఖ వైల్డ్ లైఫ్ పరిధిలో ఉండడంతో ప్రభుత్వం నుండి శాశ్వత పాఠశాల నిర్మాణాలను చేపట్టలేకపోతున్నామని ,కానీ ప్రభుత్వం తాత్కాలికంగా విద్యార్థులకు విద్యను అందించడం ద్వారా నిరక్షరాస్యత తగ్గించి అక్షరాస్యత పెంపొందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. వచ్చే విద్యా సంవత్సరం నుండి విద్యార్థులకు యూనిఫామ్స్ అందజేస్తామని ఈ సందర్భంగా ఆమె తెలిపారు. పీపుల్స్ హెల్పింగ్ సెంటర్ సంతోష్ ఆకారంతో అఖిల్, సయోధ్య ,బృందం ఈ కార్యక్రమం చేపట్టడం సంతోషకరంగా ఉందని అన్నారు అటవీ సహజ సిద్ధమైన సంపదను ఉపయోగించుకొని ఆదివాసీలకు జీవనోపాధి కల్పించి పేదవాడికి అండగా ఉందామని మీ సందర్భంగా సూచించారు అనంతరం ఆదివాసి పిల్లలతో కలిసి భోజనం చేసి వన మహోత్సవం సందర్భంగా మొక్కలను నాటారు . అనంతరం మండలంలోని ఎలిసెట్టి పల్లి గ్రామంలో 15 లక్షల నిధులతో నిర్మించిన మండల ప్రజా పరిషత్ పాఠశాల భవనమును ప్రారంభించారుఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి , గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్,ఎఫ్ ఆర్ వో అబ్దుల్ రెహమాన్, రాండ్ స్టాడ్ గ్లోబల్ సంస్థ ప్రతినిధులు అఖిల్ , సయోధ్య, ఎస్ జి ఓ సంతోష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఈ రసవడ్ల వెంకన్న చిటమట రఘు, జిల్లా నాయకులు గుడ్ల దేవేందర్, వావిలాల చినఎల్లయ్య,ముక్కెర లాలయ్య వావిలాల నర్సింగరావు ,నరేందర్ మడుగూరి ప్రసాద్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు విద్యార్థులు పాల్గొన్నారు

# ఏటూర్‌నాగారం వార్త

## మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించిన మంత్రి సీతక్క

ప్రభాతవార్త ఏటూరునాగారం :



మండల కేంద్రానికి చెందిన మాజీ జడ్పీటీసీ ,జడ్పీ కోఆప్షన్ సభ్యురాలు కాంగ్రెస్ నాయకురాలుఎండీ వలియాబి, బి ఆర్ ఎస్ నాయకుడైన వలి బాబా గారి తండ్రి జమాల్ ఖాన్ గత రెండు రోజుల క్రితం మృతి చెందగా , శుక్రవారం రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి (ధనసరి అనసూయ )సీతక్క మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి, మృతుడి చిత్రపటానికి పూలమాల వేసి, నివాళులర్పించారు. అనంతరం మంత్రి సీతక్క మాట్లాడుతూ వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ,కుటుంబ సభ్యులకు అల్లా మనో ధైర్యాన్ని ప్రసాదించాలని కోరారు.ఈ కార్య క్రమంలో పీసీసీ జనరల్ సెక్రటరీ మల్లాడి రాంరెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ రేగా కళ్యాణి,ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్, బ్లాక్ అధ్యక్షులు ఇర్సవడ్ల వెంకన్న, జిల్లా నాయకులు గుడ్ల దేవేందర్ మండల పార్టీఅధ్యక్షులు చిటమట రఘు,జిల్లా, బ్లాక్, మండల,గ్రామ నాయకులు,మాజీప్రజాప్రతినిధులు,సీనియర్ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఊగిస లాటలో ఎర్రబెల్లి అడుగులు

**(మొదటి పేజీ తరువాయి..)**

పడ్డాయి. అప్పటికే అక్కడ కాంగ్రెస్ నుండి గెలిచినా దుగ్యాల శ్రీనివాస రావు పాగా వేసివున్నాడు. టీ డి పి నుండి డాక్టర్ సుధాకర్ రావు మాజి ఎమ్మెల్యే గా బరిలో ఉన్నారు.తప్పని పరిస్థితులో సుధాకర్ రావు ను ఒప్పించి పాలకుర్తి నుండి పోటీకి సిద్ధం అయ్యాడు.

**అయన పనే ఆయన్ను విజయం వైపు నడిపించింది.**

3 సార్లు వరుసగా వరదన్నపేట లో గెలిచి ఓటరు నాడీ తెలిసిన నాయకుడు. అదే కాక వరదన్నపేట లో అయన చేసిన అభివృద్దే ఆయన్ను పాలకుర్తిలో సునాయాసంగా గెలుపుకు నాంది అయ్యింది. అప్పటికే అక్కడ దుగ్యాల శ్రీనివాస రావు సిట్టింగ్ ఎమ్మెల్యే అయినా దయాకర్ రావు కు పాలకుర్తి ప్రజలు బ్రహ్మ రథం పట్టారు. అక్కడ అభివృద్ధి అంటే ఏంటో నియోజకవర్గం ప్రజలకూ చవి చూపించారు.2024డిసెంబర్ లో బి ఆర్ ఎస్ పై ప్రజలు కొంత నిరుత్సాహం, దయాకర్ రావు పై కొంత విరామం కోరుకున్నారు.2024 లో మొదటి సారి అపజయం చవిచుసాడు. అయినా ఆయనకు పాలకుర్తిలో మంచి కార్యకర్తల పట్టు ఇప్పటికి ఉంది. దయాకర్ నాయకత్వన్నే అక్కడి ప్రజలు కోరుకుంటున్నారు.

**డెలిమిటేషన్ లో వరదన్నపేట జనరల్ అయితే....**

రాబోయే ఎన్నికల్లో వరదన్నపేట జనరల్ స్థానం అయ్యే అవకాశలు ఉన్నాయి. దీంతో అయన మరల వరదన్నపేటకు తిరిగి రావాలని ఆలోచనలో పడ్డాడు. అక్కడ ఇక్కడ అనే సంధిగ్ధం లో ఉగిశాలాడుతున్నాడు.వర్దన్నపేట నియోగకవర్గం పర్వతగిరి మండల కేంద్రానికి చెందిన వాడు కావడం వల్ల తన సొంతం గూటికి రావాలని భవిస్తున్నాడు. వరదన్న పేట నుండి భీ ఆర్ ఎస్ నుండి అర్రూరి రమేష్ భీ జె పి లోకి పోవడం అక్కడ భీ ఆర్ ఎస్ స్థానం కాలి అయ్యింది.దయాకర్ రావు మనసు మార్చుకొని వరదన్నపేట కు వస్తే బాగుంటది అని అధిష్టానం భావిస్థింది.ఎటు తేల్చుకోలేక అప్పుడు అప్పుడు వరదన్నపేట లో కూడా భీ ఆర్ ఎస్ కార్యకర్తలకు టచ్ లో ఉంటున్నాడు. అదేవిదంగా అక్కడ పాలకూర్తి లో సైతం పాలు కార్యక్రమం లు చేస్తున్నాడు.మొత్తానికి వర్ధన్నపేట ప్రజలు ఎర్రబెల్లి దయాకర్ రావు కు బ్రహ్మ రథం పట్టే అవకాశం ఉంది.

## దుర్గాదేవికి ఆషాడం చీరె సారె ఒడి బియ్యం కార్యక్రమం

**పెద్ద ఎత్తున హాజరైన మహిళలు**



**ఏటూరునాగారం ప్రభాతవార్త :** అషాడమాసం సందర్భంగా మండల కేంద్రంలోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ ప్రాంగణంలో దుర్గా దేవి కి శుక్రవారం మహిళలా భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి అమ్మవారికి చీరలు సారే ఓడి బియ్యం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా గ్రామంలోని బొడ్రాయి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి ఊరేగింపుగా.దీరి పాటలతో రామాలయంకు చేరుకొని అమ్మవారి కి కుంకుమ పూజలు నిర్వహించారు. అనంతరం మహిళలు దుర్గామాతకు చీర సారే ఓడి బియ్యం పోసి తమ కోరికలు నెరవేరాలని దుర్గామాతను వేడుకున్నారు ఈ కార్యక్రమంలో అర్చకులు యల్లాప్రగడ నాగేశ్వరరావు శర్మ, చైర్మన్ అలువాల శ్రీనివాస్, దుర్గా దేవి భక్తులు, మరియుఇర్సవడ్ల విశాల్, సంతోష్ , ఇర్సవడ్ల సంతోష్, చిత్తుబొత్తుల సదానందం, శివ, శశి తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన

**మున్సిపల్ కమీషనర్ మహ్మద్ అయాజ్**



**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** జమ్మికుంట మున్సిపాలటీ పరిధిలోని ప్రజలకు సీజనల్ వ్యాధులపై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని మున్సిపల్ కమీషనర్ మహ్మద్ అయాజ్ సంఘ సభ్యులకు, ప్రజలకు సూచించారు. శుక్రవారం 100 రోజుల ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా మున్సిపాలిటీ పరిధిలోని కొత్తపల్లిలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమీషనర్ మహ్మద్ అయాజ్ మాట్లాడుతూ ఆర్పిలు, సంఘ సభ్యులతో ప్రతి మంగళవారం, శుక్రవారం డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. ప్రతి ఒక్కరు నీరు నిల్వ ప్రదేశాలను ఎప్పటికప్పుడు క్లీన్ చేయాలని, టైర్‌ల మధ్యలో, కొబ్బరిబొండాలలో, కూలర్‌లలో నీరు నిల్వ ఉన్న చోట నీరు తొలగించి శుభ్రంగా ఉంచుకోవాలని ఆయన సూచించారు. నీరు నిల్వ ఉన్న ప్రదేశాలో దోమలు వృద్ధి చెంది డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులకు గురయ్యే ప్రమాదం అధికంగా ఉందన్నారు. ఈ విషయమై ఆర్పిలు విధిగా ప్రత్యేక సమావేశాలు నిర్వహించి, ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. చెత్త సేకరణలో ఎలాంటి అలసత్వం ఉండరాదని, తడిచెత్త, పొడిచెత్తలను వేరు చేసి మున్సిపల్ వాహనానికి అందించి పట్టణ అభివృద్ధికి సహకరించాలన్నారు. అనంతరం పట్టణంలోని రైల్వేస్టేషన్ ప్రాంగణంలో స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్‌స్పెక్టర్లు మహేష్, సదానందం, సిఎల్‌ఆర్పిలు మంజుల, సానిటరీ జవాన్లు, ఆర్పిలలతో పాటు పారిశుద్య కార్మికులు, పలువురు పాల్గొన్నారు.

## గల్ఫ్ సంక్షేమంపై ప్రశాంత్ రెడ్డి పచ్చి అబద్దాలు

**మేడిపల్లి, ప్రభాతవార్త :**

గల్ఫ్ కార్మికుల సంక్షేమం కోసం ఇచ్చిన హామీలనుముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నెరవేర్చడం లేదని, మాజీ మంత్రి బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి గోబెల్స్ ప్రచారం చేస్తున్నాడని రాష్ట్ర గల్ఫ్ కాంగ్రెస్ అధ్యక్షులు సింగిరెడ్డి నరేష్ రెడ్డిఅన్నారు. ప్రశాంత్ రెడ్డి జిల్లాలో పర్యటించి గల్ఫ్ మృతుల కుటుంబాలకు రూ. 5 లక్షలు బ్యాంకు ఖాతాలో జమ అయినవా? లేదా? వాస్తవాలు తెలుసుకోవాలని సింగిరెడ్డి నరేష్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

## ప్రతి శుక్రవారం "డ్రై డే" పాటిద్దాం

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :**

100 రోజుల ప్రణాళికలో భాగంగా కోరుట్ల మున్సిపల్ కమిషనర్ రవీందర్ పట్టణంలోని పలు వార్డులో వర్షాకాలం దృశ్యా సీజనల్ వ్యాధుల రాకుండా దోమల నివారణ కొరకు మురికి కాల్వల పై స్ప్రే చేయడాన్ని, వార్డులలో ఖాళీ ఉన్న కుండీలలో నిల్వ ఉన్న నీరును తొలగించటాన్ని, టైర్ పంచర్ల దుకాణాలలో టైర్లలో ఉన్న నీటిని తొలగించడాన్ని పరిశీలించారు. పరిసరాలలో పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా సంక్రమించే డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా వంటి వ్యాధులు రాకుండా కాపాడుకోవచ్చన్నారు.ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ రాజేంద్రప్రసాద్, అశోక్, పర్యవేక్షక అధికారులు, వార్డ్ ఆఫీసర్లు, పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.

## తహసీల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన కలెక్టర్

కాటారం, జూలై 11, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ శుక్రవారం కాటారం మండల తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్యాలయంలోని ఫైళ్ళను పరిశీలించారు. మండలంలో జరుగుతున్న చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు భూ సేకరణ పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. భూ భారతిలో వచ్చిన దరఖాస్తుల వివరాలు అడిగి తెలుసుకుని ఎంత మందికి నోటీసులు జారీ చేశారని ప్రశ్నించారు. మొత్తం మండలంలో 5,610 భూభారతి దరఖాస్తులు వచ్చాయని అందులో 412 మంది దరఖాస్తుదారులకు నోటీసులు జారీ చేసినట్లు తహసీల్దార్ నాగరాజు తెలిపగా, భూ భారతి లో వచ్చిన దరఖాస్తులను క్రేత్ర స్థాయిలో పరిశీలించి ఆగస్ట్ 15 వ తేదీ వరకు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఏ.నాగరాజు, నాయబ్ తహసీల్దార్ మార్క రామ్మోహన్ గౌడ్, ఆర్.ఐ వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఉచిత బస్సు సర్వీసులు ఏర్పాటు చేయాలి

చెన్నారావుపేట, జూలై 11, ప్రభాతవార్త



కళాశాల, పాఠశాల విద్యార్థుల కోసం ఆర్టీసి అధికారులు ఉచిత బస్సు సర్వీసులు ఏర్పాటు చేయాలని బీసీ, ఎస్సీ, ఎస్టీ, రైట్స్ అండ్ రాజ్యాధికార సాధన జేఏసీ పేర్కొంది. ఈ మేరకు శుక్రవారం రెవిన్యూ కార్యాలయంలో తహసీల్దార్‌కు శుక్రవారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రయాణికుల రద్దీ పెరిగినందున బస్సు సర్వీసులు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం ఆర్టీసి అధికారులు తక్షణమే సర్వీసులు అందుబాటులోకి వచ్చేలా చర్యలు తీసుకోవాలని వారు వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు ముంజాల రాజేందర్‌గౌడ్, యాదగిరి స్వామి, ఉప్పుల బిక్షపతి, మర్రి రమేష్, పసునూరి సామ్యేల్, అలువాల శ్రీనివాస్, రొడ్డ మురళీకృష్ణ, సునిల్, శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మిత్రుల ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం

చెన్నారావుపేట, జూలై 11, ప్రభాతవార్త

చెన్నారావుపేట కొసవాడలో బాధిత కుటుంబానికి మిత్రులు ఆర్థిక సహాయం అందించారు. గ్రామానికి చెందిన కార్మికుడు కందికొండ రాజు ఇటీవలే అనారోగ్యంతో మృతిచెందారు. రాజు మృతిపట్ల అతని స్నేహితులు విచారం వ్యక్తం చేశారు. కాగా తమవంతు సహాయంగా వారి కుటుంబానికి రూ.12వేల ఆర్థిక సహాయం అందించి మనోధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో పాతముగ్ధుంపురం గ్రామానికి చెందిన హెడ్‌కానిస్టేబుల్ ముత్యాల కుమారస్వామి, శివాని విద్యాసంస్థల డైరెక్టర్ ననుమాస రమేష్, మాజీ ఉపసర్పంచ్ ననుమాస కర్ణాకర్‌గౌడ్, రామగోని రాము, కంది మాధవరెడ్డి, మాచర్ల రమేష్, గొడిశాల మల్లయ్య, సుంకరి రాజు, శంకేషి రంజిత్‌కుమార్ తదితరులు ఉన్నారు.



# ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవడం మనందరి బాధ్యత

నల్లబెల్లి, జూలై 11, ప్రభాతవార్త

ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవడం మనందరి బాధ్యతని పిఆర్‌టియు జిల్లా అధ్యక్షులు ఈదునూరి రవీందర్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని 2025 పీఆర్టీయూ టీఎస్ సభ్యత్వ నమోదు పక్షోత్సవాలను పురస్కరించుకొని నల్లబెల్లి మండలంలో చేపట్టిన సభ్యత్వం నమోదు కార్యక్రమంలో భాగంగా నారక్కపేట ప్రభుత్వ పాఠశాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న రవీందర్ మాట్లాడుతూ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్‌రెడ్డి ఆదేశాల మేరకు బడిబాట కార్యక్రమంలో భాగంగా రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో నూతనంగా 368054 అడ్మీషన్లు తీసుకోవడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఒకటవ తరగతిలో 138153 అడ్మిషన్లు పొందాలని ప్రభుత్వ పాఠశాలలో చదివే బడుగు బలహీన వర్గాలకు చెందిన పాఠశాలను కాపాడుకోవడం మనందరి బాధ్యతని రపతి ఉపాధ్యాయుడిపై ఉందన్నారు. విద్యారంగ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి ముందుండి పోరాడే సంఘం పిఆర్‌టియు తెలంగాణ శాఖ అని అన్నారు. వారం రోజుల్లో



ఉపాధ్యాయులు పెండింగ్ జడ్పిజిపిఎస్ బిల్లు మంజూరు అవుతాయని రాష్ట్రంలో ఉద్యోగ ఉపాధ్యాయులకు ఎమ్మెల్సీ శ్రీపాల్‌రెడ్డి కృషితో మెరుగైన నూతన హెల్త్ స్కీమ్ రాభోతుందని ఆయన గుర్తు చేశారు. త్వరలో బదిలీలతో కూడిన ప్రమోషన్లు గ్రేడ్ 2 హెడ్మాస్టర్ జీవో రాబోతుందన్నారు. అనంతరం రుద్రగూడెం కస్తూర్బా విద్యాలయం ఆశ్రమ పాఠశాల మూడుచెక్కలపల్లి మండల పరిషత్ పాఠశాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు.

**-డాక్టరేట్ పొందిన విష్ణుకి ఘన సన్మానం...**

పిఆర్‌టియు ఆధ్వర్యంలో చేపట్టిన సభ్యత్వ నమోదు కార్యక్రమాలు అనంతరం మండల కేంద్రంలోని ఎంపిడీవో కార్యాలయంలో ఎంపిడివో నర్సింహమూర్తి అధ్యక్షతన ఇటీవల కాకతీయ యూనివర్సిటీ స్నాతకోత్సవం కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ దిష్టి దేవి వర్మ చేతుల మీదుగా పొలిటికల్ సైన్స్ విభాగంలో డాక్టరేట్ పట్టా పొందిన పంచాయతీ కార్యదర్శి రాకం విష్ణవిష్ణుపిఆర్‌టియు జిల్లా అధ్యక్షులు ఈదునూరి రవీందర్‌రెడ్డిని శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నకిరెడ్డి మహేందర్, నల్లబెల్లి మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఉడత రాజేందర్; బానోతు కృష్ణ, పిఆర్‌టియు తెలంగాణ రాష్ట్ర బాధ్యులు గౌని చంద్రశేఖర్, రాష్ట్ర అసోసియేటెడ్ అధ్యక్షులు డి.శ్రీధర్‌బాబు, మహిళా కార్యదర్శి ఏ.సునీత, జిల్లా ఉపాధ్యక్షులు హరిచంద్ర, జిల్లా కార్యదర్శి శనిగరం శ్రీనివాస్, మహిళా కార్యదర్శి కే.వినోద, రామస్వామి, సిహెచ్ రవీందర్, జిల్లా బాధ్యులు ఎస్ శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షులు బాలు, ఉపాధ్యాయులు బానోతు బలరాంనాయక్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యాశాఖ కమిషనర్‌ను కలిసిన పిఆర్‌టియు సంఘం

నర్సంపేట, జూలై 11, ప్రభాతవార్త



రాష్ట్ర విద్యాశాఖ కమిషనర్ ఈ నవీన్ నిఖోలస్‌ను పిఆర్‌టియు జిల్లా సంఘం నాయకులు కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయులకు జరగబోయే ప్రమోషన్లలో అడక్వసితో సంబంధం లేకుండా చూడాలన్నారు. ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని కోరినట్లు తెలిపారు. ఇందుకు కమిషనర్ సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఈ కారన్యక్రమంలో పిఆర్‌టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుల్గం దామోదర్‌రెడ్డి, వరంగల్ జిల్లా అధ్యక్షుడు ఈదునూరి రవీందర్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి అబ్దుల్ గఫార్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు జేతురామ్‌నాయక్, దారావత్ వీరన్న, రాష్ట్ర కార్యదర్శి నాగేంద్రసింగ్, దరావత్ వీరన్న, ఈర్య, జిల్లా అసోసియేటెడ్ అధ్యక్షుడు దారవత్ రవి, మండల బాధ్యులు ఆలూరి రాజులు పాల్గొన్నారు. వీరు ఎమ్మెల్సి పింగిలి శ్రీపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో కమీషనర్‌ను కలిశారు.

## నానో యూరియాతో రైతులకు అధిక లాభాలు

నల్లబెల్లి, జూలై 11, ప్రభాతవార్త



నానో యూరియాతో పాటు నానో డిఎపితో రైతులకు పెట్టుబడి తగ్గి అధిక లాభాలు పొందవచ్చని సహాయ వ్యవసాయ సంచాలకులు కే.దామోదర్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని రేలకుంట నందిగామ గ్రామాలలో వ్యవసాయశాఖ, ఇఫ్కో కంపెని వారి ఆధ్వర్యంలో నానో యూరియా, నానో డీఏపీ మందుల పిచికారి డెమో ప్రదర్శన డ్రోన్ ద్వారా నిర్వహించే పద్ధతిని శుక్రవారం చేపట్టారు. ఈ కార్యక్రమం స్థానిక మండల వ్యవసాయ అధికారి బండ రజిత అధ్యక్షతన నిర్వహించగా ముఖ్య అతిథిగా పాల్గొన్న దామోదర్‌రెడ్డి డ్రోన్ ద్వారా పైరుకు పిచికారి చేసే విధానాన్ని రైతులకు అవగాహన కల్పించారు. తక్కువ సమయంలో తక్కువ ఖర్చుతో ఈ నానో యూరియా వాడటం డీఏపీ వాడటం డ్రోన్ ద్వారా పిచికారి చేసి ఖర్చులు తగ్గించుకోవచ్చన్నారు. అనంతరం ఇఫ్కోమార్కెటింగ్ అధికారి విషాల్‌షిండే మాట్లాడుతూ డ్రోన్ యొక్క పనివిధానం డ్రోన్ వాడకంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, తక్కువ ధరకే డ్రోన్ సర్వీస్‌ను అందజేసే విషయాలను రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఈవో శ్రీకాంత్, కంపెని ప్రతినిధులు జీవణ్, రైతులు, డిస్ట్రిబ్యూటర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ హైస్కూల్ అభివృద్ధికి కృషి

### -దత్తత తీసుకున్న పూర్వ హెచ్‌ఎం సుబ్బారావు

నర్సంపేట, జూలై 11, ప్రభాతవార్త



గతంలో తాను ప్రధానోపాధ్యాయుడిగా పనిచేసిన పట్టణంలోని ద్వారకపేట రోడ్డులో ఉన్న ప్రభుత్వ హైస్కూల్ అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు గీతాంజలి విద్యాసంస్థల చైర్మన్, పూర్వ ప్రధానోపాధ్యాయులు సుబ్బారావు తెలిపారు. శుక్రవారం ఆయన పాఠశాలను సందర్శించి ఉపాధ్యాయులతో మాట్లాడారు. రాభోయే రోజుల్లో పాఠశాలలో ఉపాధ్యాయుల సంఖ్యను పెంచాలని అందుకు తనవంతు సహకారం ఉంటుందన్నారు. గతంలో సుబ్బారావు విద్యార్థులకు ఉచితంగా టై, బ్యాడ్జిలు, బెల్టులు పంపిణి చేశారు. అదేవిధంగా పాఠశాల గదుల పునరుద్దరణకు ప్రత్యేక చొరవ చూపారు. విద్యార్థులలో క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించడం కోసం వారికి స్పోర్ట్స్ డ్రెస్సులు అందిస్తానని హామి ఇచ్చారు. విద్యార్థులకు పోషకాహారాన్ని అందించాలనే ఉద్దేశంతో ప్రధానోపాధ్యాయుడు రామకృష్ణ తన సొంతంగా ఆహార వస్తువులు అందించడంపై సుబ్బారావు హర్షం వ్యక్తం చేశారు. అదేవిధంగా విద్యార్థులకు పాఠలు బోధించే టీచర్లు ప్రతి రోజు మధ్యాహ్నం విద్యార్థులకు బోజనం వడ్డించడం ఎంతో హర్షనీయమన్నారు. ఉపాధ్యాయులందరు విద్యార్థులలో నైపుణ్యాన్ని పెంపొందించడం కోసం కృషి చేయాలని తన సహకారం ఎల్లకాలం ఈ పాఠశాలకు ఉంటుందన్నారు. సుబ్బారావు పాఠశాల అభివృద్ధికి చేస్తున్న కృషి ఎంతో అభినందనీయమని ఉపాధ్యాయులు అన్నారు.

## గురిజాలలో బోనాల వేడుకలు

నర్సంపేట, జూలై 11, ప్రభాతవార్త



పెద్దమ్మతల్లి ఉత్సవాలలో భాగంగా శుక్రవారం మండలంలోని గురిజాల గ్రామంలో బోనాల పండుగను ఘనంగా నిర్వహించుకున్నారు. గ్రామస్తులందరు బోనాలతో పెద్దమ్మతల్లికి నైవేద్యాలు పెట్టారు. టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు కొక్కు జంపయ్యతో పాటు గ్రామ ముదిరాజ్ సంఘం కుల పెద్దమనుషులు పాల్గొన్నారు. అదేవిధంగా నర్సంపేట పట్టణంలో మహిళలు బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. వరంగల్ రోడ్డులో ఉన్న పోచమ్మతల్లికి బోనాలను సమర్పించారు.

# ప్లాస్టిక్ రహిత నగరంగా తీర్చిదిద్దుటకు సహకరించండి

**నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి కమిషనర్ చాహత్ బాజ్ పాయ్‌తో కలిసి వర్తక వాణిజ్య వ్యాపారస్తులకు అవగాహన**

**మానవ వ్యర్థాలు బహిరంగ ప్రదేశాల్లో డంపు చేస్తే కఠిన చర్యలు తప్పవు**

**14420 టోల్ ఫ్రీ నెంబర్ వినియోగం పై విస్తృత ప్రచారం కల్పించాలి**

**120 మైక్రాన్ ల కంటే తక్కువ మందం గల ప్లాస్టిక్ విక్రయం పై నిషేధం**




*వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త*

ప్లాస్టిక్ రహిత వరంగల్ మహానగరంగా తీర్చిదిద్దుటకు అందరి సహకారం అవసరమని గ్రేటర్ వరంగల్ నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి పేర్కొన్నారు. శుక్రవారం బల్దియా ప్రధాన కార్యాలయంలోని మేయర్ కాన్ఫరెన్స్ హాల్ లో ప్రజారోగ్య విభాగం, ఆస్కి సంయుక్త ఆధ్వర్యంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్, సెప్టిక్ ట్యాంక్ క్లీనింగ్ అంశాల పై (డీ స్లడ్జింగ్ ఆపరేటర్ లతో)నిర్వహించిన సమావేశంలో మేయర్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తో కలిసి పాల్గొని వర్తక వాణిజ్య వ్యాపారస్తులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ప్లాస్టిక్ నిర్మూలనకు ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యతగా అంకితభావంతో కృషి చేయాలని, 120 మైక్రాన్ కన్నా తక్కువ మందం గల ప్లాస్టిక్ వాడితే పర్యావరణం తో పాటు మానవ ఆరోగ్యానికి ముప్పు వాటిల్లుతుందని, ప్లాస్టిక్ ప్రత్యామ్నంగా వినియోగం తర్వాత కంపోస్ట్ గా మారే పర్యావరణానికి విఘాతం కలిగించని బయో డిగ్రేడబుల్ సంచులు ,వస్త్ర, జ్యూట్ సంచులు నిత్యజీవితం లో వాడేలా అవగాహన కల్పించాలన్నారు. మహా నగరం లో ప్లాస్టిక్ సంబంధ ఉత్పత్తులు విక్రయించే దుకాణదారులు ఎలాంటి ప్లాస్టిక్ క్రయ విక్రయాలు జరుపకూడదని, స్టోర్ లో నిలువ ఉండకూడదని, ఒకవేళ ఎవరైనా విక్రయిస్తే సమాచారం అందజేయాలని, నిబంధనలు ఉల్లంఘించి ఎవరైనా సింగిల్ యూజ్ ప్లాస్టిక్ అమ్మితే లక్ష రూపాయల జరిమానా తో పాటు దుకాణాన్ని మూసివేసి, నిషేధిత ప్లాస్టిక్ ఉత్పత్తులు రవాణా చేసిన వాహనాన్ని సీజ్ చేయడం జరుగుతుందని, ప్లాస్టిక్ ఉత్పత్తుల విక్రయ హోల్ సేల్, రిటైల్ వ్యాపారాలు కార్పొరేషన్ కు సహకరిస్తూ పర్యావరణ హితం కోసం పాటు పడుతూ ప్లాస్టిక్ రహిత నగరం గా తీర్చిదిద్దడానికి కృషి చేయాలన్నారు.బల్దియా పరిధి 44 వ డివిజన్ లోని అమ్మవారి పేట లో నగర అవసరాలకు అనుగుణం గా 150 కే ఎల్ డి సామర్థం తో నిర్మిస్తున్న మానవ వ్యర్థాల శుద్ధీకరణ కేంద్రం సిద్ధం కావడం జరిగిందని, నగర వ్యాప్తంగా 2.50 లక్షల గృహాలు ఉన్నాయని, సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ చట్టం ప్రకారం ప్రతి 3 సం.లకు ఒకసారి సెప్టిక్ ట్యాంక్ శుభ్రం చేయించుకోవాల్సిన అవసరం ఉందని, ఇందుకోసం అధికారికంగా బల్దియా అనుమతులు ఇచ్చిన సెప్టిక్ ట్యాంకర్ ల ద్వారా మాత్రమే శుభ్రం చేయించుకోవాలని తెలిపారు. కార్పొరేషన్ ద్వారా గుర్తించి అనుమతులు ఇచ్చిన ట్యాంకర్ ల ద్వారా మాత్రమే సెప్టిక్ ట్యాంక్ క్లీనింగ్ జరగాలని, ట్యాంకర్ లు వ్యర్థాలను విధిగా ఎఫ్ ఎస్ టి పి కి అందజేయాలని, అనధికారిక సెప్టిక్ ట్యాంక్ లు నగరం లో ఎక్కడ పడితే అక్కడ వ్యర్థాలు డంప్ చేస్తే జరిమానా తో పాటు వాహనం సీజ్ చేసి కేసులు నమోదు చేస్తామని అన్నారు. డీ స్లడ్జింగ్ ఆపరేటర్ లు కార్పొరేషన్ కు సహకరించాలని మేయర్ కోరారు.బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ వరంగల్ మహానగరాన్ని పరిశుభ్రమైన నగరంగా తీర్చిదిద్దేందుకు అన్ని వర్గాల వారు సహకరించాలని కమిషనర్ విజ్ఞప్తి చేశారు. మనుషుల ద్వారా సెప్టిక్ ట్యాంక్ శుభ్రం చేయడాన్ని చట్టం నిషేదించిందని, కేవలం యంత్రాల ద్వారా మాత్రమే శుభ్రపరుచుకోవాలని ఇందుకోసం కార్పొరేషన్ తరపున 14420 టోల్ ఫ్రీ నెంబర్ ను ఏర్పాటు చేశామని, ఇట్టి నెంబర్ పై విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు. అనంతరం డి స్లడ్జింగ్ ఆపరేటర్లకు మేయర్, కమిషనర్ లు రక్షక కవచాలు అందజేశారు. ఈ సమావేశంలో ఆదనవు కమిషనర్ జోనా, సీఎం హెచ్ఓ డాక్టర్ రాజారెడ్డి, ఎం హెచ్ ఓ డాక్టర్ రాజేష్, ఆస్కి కోఆర్డినేటర్ రాజమోహన్ రెడ్డి, శ్వేతా, స్లడ్జింగ్ ఆపరేటర్లు, నగరంలోని వర్తక వాణిజ్య వ్యాపారస్తులు తదితరులు పాల్గొన్నారు.

# యూనివర్శిటీ భూముల జోలికి వస్తే ఖబర్దార్

**- భూములను కాపాడి చుట్టూ ప్రహరీ నిర్మించాలి**



*ఎడ్యుకేషన్ కేయూ, జూలై 11 ప్రభాతవార్త :*
కాకతీయ యూనివర్సిటీకీ చెందిన భూములను వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణం కొరకు కేటాయిస్తూ కాకతీయ యూనివర్సిటీ పాలకమండలి తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ శుక్రవారం వివిధ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో యూనివర్సిటీ అతిథి గృహంలో వివిధ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పత్రికా సమావేశం నిర్వహించారు. సమావేశాన్ని ఉద్దేశిస్తూ ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి గడ్డం నాగార్జున, డిఎస్ఏ రాష్ట్ర కన్వీనర్ కామగోని శ్రావణ్, పిడిఎస్యు జిల్లా కార్యదర్శి మర్రి మహేష్, స్వేరో జిల్లా అధ్యక్షులు ఎల్తూరి సాయికుమార్, బిఎస్ఎఫ్ యూనివర్సిటీ అధ్యక్షులు కమ్మర్ పల్లి శివ, ధర్మ స్టూడెంట్స్ యూనియన్ యూనివర్సిటీ కన్వీనర్ ధర్మలు మాట్లాడుతూ కాకతీయ యూనివర్సిటీ విద్యార్థి సంఘాలుగా మేము ఇంటిగ్రేటెడ్ స్కూల్ వరంగల్ పశ్చిమ నియోజకవర్గానికి ప్రభుత్వం కేటాయించడం హర్షించదగ్గ విషయమే కానీ, కాకతీయ యూనివర్సిటీ భూములలో నిర్మించడాన్ని వ్యతిరేకిస్తున్నామే తప్ప ఇందులో ఎలాంటి రాజకీయాలకు జోక్యం లేదని వారు తెలిపారు. కొంతమంది విద్యార్థి సంఘ నాయకులు పాలకపక్షానికి కొమ్ముకస్తూ నిజాయితీగా యూనివర్సిటీ భవిష్యత్తు కోసం, యూనివర్సిటీ భూములను కాపాడాలని మేము చేస్తున్న పోరాటాన్ని నీరుగర్చడానికీ కుట్రచేస్తున్నారన్నారు. యూనివర్సిటీ విద్యార్థి సంఘాల పేరు చెప్పుకునే విద్యార్థి సంఘ నాయకులు యూనివర్సిటీ భూములపై విద్యార్థుల సమక్షంలో బహిరంగ చర్చకు సిద్ధమాని సవాల్ విసురుతున్నామన్నారు. యూనివర్సిటీ భూములను యూనివర్సిటీ భవిష్యత్తు అవసరాల కోసం కాపాడుకోవాల్సిన విద్యార్థి సంఘ నాయకులు అధికార పార్టీకి కొమ్ము కాస్తూ యూనివర్సిటీ భూములను ఇంటిగ్రేటెడ్ స్కూల్ కి కేటాయించాలనడం సిగ్గుచేటు అని, భవిష్యత్తులో ఇప్పటికే విద్యార్థులకు సరిపడా హాస్టల్స్ లేవు, తదితర విభాగాలకు సరైన భవనాలు లేకుండా ఉన్నాయని, రానున్న రోజుల్లో నూతన కోర్సులు, ఆవిష్కరణల కోసం యూనివర్సిటీ భూములు సరిపోవని ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం కోసం పాలకమండలి యూనివర్సిటీ భూములను కేటాయించాలని తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని లేనిపక్షంలో రానున్న రోజులలో సబ్బండ వర్గాలను కలుపుకొని యూనివర్సిటీలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ మాస్ సావిత్రి, డీఎస్ఏ జిల్లా కన్వీనర్ ఉప్పుల శివలతో పాటు విద్యార్థి సంఘాల నాయకులు శివ, అమర్నాథ్, శేఖర్, రాజు, మురళి, ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.




## విధుల పట్ల అలసత్వంగా ఉంటే చర్యలు తప్పవు

**బల్దియా ప్రధాన కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీచేసిన కమీషనర్ విధుల పట్ల నిరక్ష్యం వహించిన మలేరియా ఉద్యోగి నెల జీతం నిలుపుడలకు ఆదేశించిన కమిషనర్**

*వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త*



బల్దియా కార్యాలయాన్ని పరిశుభ్రంగా ఉంచుతూ, ఉద్యోగులు ప్రశాంతంగా పనిచేసే వాతవరణాన్ని కల్పించాలని వరంగల్ మహానగర పాలక సంస్థ కమిషనర్ చాహాత్ బాజ్ పాయి ఆదేశించారు. శుక్రవారం బల్దియా ప్రధాన కార్యాలయంలో పాత భవనంలోని గ్రౌండ్ ఫ్లోర్, మొదటి, 2వ, అంతస్తులలోని అన్ని విభాగాలను కమీషనర్ ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డ్ ల గది, కంట్రోల్ రూమ్, ప్రజారోగ్య, పట్టణ ప్రణాళిక, ఇంజనీరింగ్, మలేరియా. అకౌంట్, కంప్యూటర్, ఎస్టాబ్లిష్మెంట్ విభాగాలను పరిశీలించి ఆయా విభాగాల్లో విధులు నిర్వర్తిస్తున్న సిబ్బంది జాబ్ చార్ట్, ప్రగతిని అడిగి తెలుసుకున్నారు ఆయా అంతస్తులోని పలు విభాగాలలో మరమ్మతులు నిర్వహించుటకు వెంటనే ప్రతిపాదనలు సమర్పించాలని ఆదనవు కమిషనర్ ను ఆదేశించారు. ఈ సందర్భంగా మలేరియా విభాగంలో విధుల పట్ల నిరక్ష ్యంగా వ్యవహరిస్తున్న మలేరియా విభాగం ఉద్యోగిని గమనించిన కమిషనర్ వెంటనే అతని ఈ నెల జీతం మంజూరు చేయకూడదని (నిలుపుదల) అదనపు కమిషనర్ కు ఆదేశించారు. కమిషనర్ వెంట బల్దియా అదనపు కమీషనర్ జోనా, సీఎం హెచ్ ఓ డాక్టర్ రాజిరెడ్డి, ఎం హెచ్ ఓ రాజేష్, పర్యవేక్షకులు ఆనంద్, రామకృష్ణ, దేవేందర్ , ఐటి మేనేజర్ రమేష్ తదితరులు ఉన్నారు.

## పాఠశాలలో అంతర్జాతీయ జనాభా దినోత్సవం

*నడికూడ,జులై11,ప్రభాతవార్త:*



నడికూడ మండలం చర్లపల్లి ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం రోజున ప్రపంచ జనాభా దినోత్స వం జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్ మాట్లాడుతూ రోజు రోజుకు పెరుగుతున్న జనాభా పెరుగుదల, దాని సంబంధిత సమస్యలపై విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది. ముఖ్యంగా, కుటుంబ నియంత్రణ, లింగ సమానత్వం, పేదరికం, ఆరోగ్య సంరక్షణ వంటి అంశాలపై దృష్టి సారించాలని అన్నారు.పర్యావరణం అభివృద్ధికి వారి సంబంధాలతో సహా జనాభా సమస్యలపై అవగాహన పెంచడానికి ప్రపంచ జనాభా దినోత్సవాన్ని కొనసాగించాలని ఐక్య సమితి జనరల్ అసెంబ్లీ నిర్ణయించిందనీ ,1990 జూలై 11న 90 కి పైగా ఆదేశాల్లో ఈ దినోత్సవం మొదటిసారిగా నిర్వహించడం జరిగిందని అన్నారు. భారతదేశంలో 1872వ సంవత్సరంలో జనాభా గణాంకాలు మొదలయ్యాయి అని అన్నారు. పాఠశాల ఉపాధ్యాయులు కంచ రాజు కుమార్, మేకల సత్యపాల్, అంగన్వాడీ టీచర్స్ బీముడి లక్షీ ్మ, నందిపాటి సంధ్య మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# లక్ష్యాలకు అనుగుణంగా రైస్‌మిల్లర్లు సీఎంఆర్‌ను డెలివరీచేయాలి

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

లక్ష్యాలకు అనుగుణంగా రైస్‌మిల్లర్లు సీఎంఆర్‌ను నిర్ణీత సమయంలో డెలివరీ చేయాలని లేనిచో చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా తెలిపారు. శుక్రవారం రబీ, ఖరీఫ్ 2024.25 సీఎంఆర్ డెలివరీ, రేషన్ కార్డులు, రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులు తదితర అంశాలపైన అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్‌తో కలిసి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా తహసీల్దార్‌లతో, రైస్ మిల్లర్లతో రివ్యూ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ లక్ష్యాలను అనుగుణంగా రైస్ మిల్లర్లు సీఎంఆర్‌ను నిర్ణీత సమయంలో డెలివరీ చేయాలని, లేనిచో చర్యలు తప్పవన్నారు. ఖరీఫ్ (వానాకాలం) 2024-25 సీజన్‌కు సంబంధించి 91827.554 మెట్రిక్‌టన్నుల బియ్యానికి గాను 73664.210 మెట్రిక్ టన్నులబియ్యం, (80.22) ఇప్పటికే మిల్లింగ్‌చేసి డెలివరీ చేయగా ఇంకా 18163.344 మెట్రిక్ టన్నులు డెలివరీ చేయాల్సి ఉందనీ, అలాగే రబీ (యాసంగి) 2024-25 సీజన్‌కు సంబంధించి



144834.216 మెట్రిక్ టన్నుల బియ్యానికి గాను 38135.916 మెట్రిక్ టన్నుల బియ్యం, (26.33) ఇప్పటికే మిల్లింగ్ చేసి డెలివరీ చేయగా ఇంకా 106698.300 మెట్రిక్ టన్నులు డెలివరీ చేయాల్సి ఉందన్నారు. దేవరుప్పుల మండలం మన్‌పహాడ్ గ్రామానికి చెందిన శ్రీసాయి రామ్‌మోడ్రన్ బిన్నీ రైస్‌మిల్ రభి 2022-23 అలాగే 2023-24 పంటకు సంబంధించిన 5.67కోట్ల విలువగల సిఎంఆర్‌ను క్లియర్ చేయనందున యజమాని పి.చంద్రశేఖర్‌రెడ్డి పైన క్రిమినల్ కేసు వేయడం జరిగిందని, అలాగే రెవెన్యూ రికవరీ ఆక్ట్ ప్రకారం ఆస్తుల జప్తుకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ఇలాంటి పరిస్థితులు తలెత్తకుండ రైస్ మిల్లర్ యజమానులు సివిల్‌సప్లై అధికారులు సమన్వయముగా పని చేయాలిసిన అవసరం ఉందన్నారు. అనంతరం తహసీల్దార్‌లతో సమీక్షిస్తూ కొత్త రేషన్‌కార్డుల జారీ అలాగే పాత రేషన్ కార్డులలో మార్పులు, చేర్పులకి సంబందించి ప్రక్రియ వేగవంతం కావాలన్నారు. రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని, నోటిసలు ఇచ్చిన దరఖాస్తులకి సంబందించి వారంలో రెండు రోజులు హియారింగ్స్ పెట్టి భూసమస్యలను పరిష్కరించాలన్నారు. ఎన్ఎఫ్‌బీఎస్ దరఖాస్తులకు సంబందించి అధికారులు క్షేత్ర స్థాయి పరిశీలనను వేగవంతం చేయడంవలన ఎన్ఎఫ్‌బీఎస్ జాతీయ కుటుంబ ప్రయోజన పథకంకింద 769మంది అర్హులైన లబ్ధిదారుల వివరాలను ప్రభుత్వానికి పంపగా అందులో 576మందికి 20వేల చొప్పున 1,15,20,000రూపాయలు మంజూరు అయ్యాయని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో ఆర్డీవోలు, సివిల్ సప్లై అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జనాభా నియంత్రణకు సమష్టిగా కృషిచేయాలి

**జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్**

*జనగామ టౌన్, జూలై 11 ప్రభాతవార్త :*

జనాభా నియంత్రణకు సమిష్టిగా కృషిచేయాలని జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ తెలిపారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జూలై 11న ప్రపంచ జనాభా దినోత్సవం పురస్కరించుకొని పట్టణంలోని బస్టాండ్ చౌరస్తా వద్ద జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ర్యాలీని జిల్లా వైద్యాధికారి డాక్టర్ మల్లికార్జున్ రావుతో కలిసి అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ పచ్చజెండా ఊపి ప్రారంభించారు. బస్టాండ్ చౌరస్తా నుండి కలెక్టరేట్ వరకు వైద్యసిబ్బందితో జనాభా నియంత్రణపై భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ 1987లో ఐక్యరాజ్య సమితి జనాభా నియంత్రణకు చర్యలు తీసుకోగా 1989, జూలై 11వ తేదీ నుండి ప్రపంచ జనాభా దినోత్సవంగా పాటించడం జరుగుతున్నదని పేర్కొన్నారు. జనాభా నియంత్రణ కొరకు 61 లక్ష్యంకు గత



సంవత్సరం 54శాతం సాధించడం జరిగిందన్నారు. ఆశా కార్యకర్తలు ఇంటింటి సర్వేచేపట్టి కొత్తగా వివాహం జరిగిన మహిళలను గుర్తించి 23సంవత్సరంలు ఉండి, ఆరోగ్యవంతురాలిగా ఉన్నప్పుడే గర్భం దాల్చేలా చర్యలు తీసుకోవాలని కుటుంబ సభ్యులకు తెలియ చెప్పాలన్నారు. శిశువుకు శిశువుకు మధ్య 3సంవత్సరముల వ్యవధి ఉండే విధంగా కుటుంబ నియంత్రణకు తీసుకునే చర్యలు వివరించి చెప్పాలన్నారు. గర్భిణీ దాల్చిన నాటినుండి ప్రసవం అయ్యేవరకు పదిరోజులకు ఒక్కసారి తప్పనిసరిగా మహిళను సందర్శించి ఆరోగ్య పరిస్థితులను అడిగి అందుకు తగినట్లుగా వైద్యం అందిస్తూ రిజిస్టర్‌లో నమోదు చేయాలన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మల్లికార్జునరావు మాట్లాడుతూ మహిళలు



సంపూర్ణ ఆరోగ్య వంతురాలిగా ఉన్నప్పుడు గర్భం దాల్చినట్లయితే గర్భస్రావాల రేటు తగ్గుతుందని, వైద్య సిబ్బంది ఆ దిశగా కృషి చేయాలన్నారు. ఇప్పటివరకు 32శాతంగా ఉన్నామని తెలియజేశారు. అనంతరం ఒక పాపతో కుటుంబ నియంత్రణకు కృషిచేసిన కొండ పద్మను ఆదర్శ కుటుంబంగా గుర్తిస్తూ శాలువా కప్పి, మెమెంటో తో పాటు ప్రశంస పత్రాన్ని అందించారు. అదేవిధంగా అత్యధికంగా 700కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేసిన డాక్టర్ శకుంతల, మోటివేషన్ పర్సన్ దీపారాణి, ఉత్తమ సేవలందించిన దేవరుప్పల మండల పి.హెచ్.సి.కి చెందిన ఆశా కార్యకర్త స్వప్నలను ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో డాక్టర్‌లు, ఏ.ఎన్. ఎమ్.లు, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్‌పార్టీ జెండా ఎగరాలి

**ఆరుగ్యారంటీలతో ప్రజలను మోసంచేసిన కాంగ్రెస్**

**- మాజీ ఎమ్మెల్యే డా.టి.రాజయ్య**

*రఘునాథపల్లి, జూలై 11 ప్రభాతవార్త :*

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీజెండానే ఎగరాలని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య అన్నారు. శుక్రవారం రఘునాథపల్లి మండలకేంద్రంలోని ఆర్యవైశ్య భవన్లో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంకు జనగామ వ్యవసాయ మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ ముసిపట్ల విజయ్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ తాటికొండ రాజయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆరీఎస్ పార్టీ జెండానే ఎగరాలని అన్నారు. గ్రామ గ్రామాన తిరిగి ఓట్లు అడిగే హక్కు మన బీఆర్ఎస్ పార్టీకే ఉందని స్పష్టం చేశారు. గతపది సంవత్సరాలుగా బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ



రాష్ట్రంతో పాటు స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలోని ప్రతి గ్రామం అభివృద్ధి పథంలోనడిచిందని గుర్తు చేశారు. మరోవైపు కాంగ్రెస్ ప్రభుత్వం గత 17నెలల పాలనలో ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టలేదని విమర్శించారు. ఆరు గ్యారంటీల పేరుతో తెలంగాణ ప్రజలను మోసంచేశారని అన్నారు. కడియం శ్రీహరి రాజకీయ జీవితమే వెన్నుపోట్ల చరిత్రగా మిగిలిపోయిందని అన్నారు. ఒక్క పార్టీకి కూడా ఆయన పూర్తి నిబద్ధత చూపలేదని, ఎక్కడ అధికారం ఉంటే అక్కడే ఉంటూ, పదవుల కోసం పార్టీలు మార్చడం ఆయనకు అలవాటుగా మారిందని అన్నారు. ఆయన చేసిన మోసాలను ప్రజలు తేలికగా మరిచే స్థితిలో లేరని, ఆయన కాంగ్రెస్ తరపున మళ్లీ అబద్ద ప్రచారాలపై దృష్టిపెట్టి నియోజకవర్గ ప్రజలను మోసం చేయాలని చూస్తున్నారని అన్నారు. కానీ ఈసారి ప్రజలు మాత్రం ఆయనను తిరస్కరిస్తారని అన్నారు. బీఆర్ఎస్ నాయకులు అందరూ కలసికట్టుగా పని చేసి, పార్టీ గెలుపులో కీలక పాత్ర పోషించాలి అంటూ పిలుపునిచ్చారు. ఈసమావేశం మాజీ ఎంపీపీ ఎర్రోళ్ల కుమార్ గౌడ్, పెండ్లి మల్లారెడ్డి, ఆకుల కుమార్. గవ్వని నారె శ్వరావు, కావటి రాజయ్య, నూనేముంతల యాకస్వామిగౌడ్, కొడిదేటి శంకర్, గూడ కిరణ్, ముక్క పరుశురాం, ద్యావర యాకయ్య, మిను ముల శ్రీనివాస్ రెడ్డి, చింతల బాలక్రిష్ణ, మహిళా నాయకురాలు మడ్లపల్లి సునీత, తిప్పారపు రమ్య, యూత్ అధ్యక్షులు దుబ్బాక హరీష్‌గౌడ్, సింగిరెడ్డి తిరుమలరెడ్డి, పెద్దగోని యాదగిరి 11రాజు జీడిగంటి నాగరాజు పాల్గొన్నారు.

## జనగామ వార్త



## క్రీడా అకాడమిలలో ప్రవేశాలకు ఆహ్వానం..

**-జిల్లా యువజన క్రీడలశాఖ అధికారి వెంకటరెడ్డి**

*జనగామటౌన్, జూలై 11 ప్రభాతవార్త :*

తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ (శాట్స్)ఆధ్వర్యంలోని గచ్చిబౌలి ఎల్.బి స్టేడియంలో నూతనంగా ఏర్పాటు చేయబడిన క్రీడా అకాడమిలలో ప్రవేశాలకు ఎంపికలో పాల్గొనాలని జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి వెంకటరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. 2025 -26సంవత్సర ప్రవేశము కొరకు ఈనెల 15, 16తేదీలలో ఈ క్రింద చూపిన ప్రదేశాలలో ఉదయం9.00గం. నుండి ఎంపిక నిర్వహించ బడుతుందన్నారు. హాకి, అథ్లెటిక్స్‌లో బాలురు, బాలికలకు ఎంపికలు గచ్చిబౌలి స్టేడియం హైదరాబాద్ లో జరుగుతాయని, హ్యాండ్‌బాల్, ఫుట్‌బాల్ లలో బాలురకు ఎంపికలు ఎల్.బి స్టేడియం హైదరాబాద్‌లో జరుగుతాయన్నారు. క్రీడల అకాడమీలో ప్రవేశము కొరకు వయస్సు 12 నుంచి 16మధ్యగల బాల బాలికలు అర్హులని, ఆసక్తిగల అభ్యర్థులు ప్రస్తుతం చదువుతున్న పాఠశాల/కళాశాల స్టడీ సర్టిఫికెట్, తహసీల్దార్ లేదా గ్రామపంచాయతీ, మున్సిపల్ కార్పోరేషన్ ద్వారా ధ్రువీకరించిన పుట్టినతేదీ ధ్రువీకరణపత్రం, ఆధార్‌కార్డు/ఏదైనా రెసిడెన్షియల్ ప్రూఫ్, స్పోర్ట్స్ అచీవ్‌మెంట్ సర్టిఫికెట్స్‌తోపాటు పది పాస్‌పోర్టు సైస్ ఫోటోలతో హాజరు కావలసి ఉంటుందన్నారు. జనగామ జిల్లాలోని అర్హులైన ఆసక్తిగల బాలురు, బాలికలు ఈ అవకాశం ఉపయోగించుకోవాలని కోరారు.

## వైభవంగా గోరంటాకు పండుగ



*జనగామ టౌన్, జూలై 11 ప్రభాతవార్త :*

ఆషాడ మాసం పండుగ సందర్భంగా జిల్లా కేంద్రం జనగామలోని సాయినగర్ కాలనీలో కాలనీ మహిళల ఆధ్వర్యంలో గోరింటాకు పండుగను శుక్రవారం వైభవంగా నిర్వహించారు. కాలనీసభ్యులందరూ నిర్దేశిత కాలంలో సమావేశమై అమ్మవారికి ఇష్టమైన గోరింటాకును నూరి అనంతరం వరుసగా అందరూ గోరంటాకు పెట్టుకొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి సంబంధించిన భక్తి పాటలు తరించారు. ఈ వేడుకలో గొట్టం రజిత, దొంతిడి పూలమ్మ, కందుల ఉమారాణి, కొత్తపల్లి శోభ, మంజుల, సాయినగర్ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## కస్తూర్బా హాస్టల్‌లో విద్యార్థిని అదృశ్యం

*తరిగొప్పుల, జూలై 11 ప్రభాతవార్త :*

కస్తూర్బాగాంధీ పాఠశాలలో చదువుతున్న ఓ విద్యార్థిని అదృశ్యమైన సంఘటన శుక్రవారం నెలకొంది. సంఘటనకు సంబంధించి పాఠశాల ప్రత్యేకాధికారి సునీత ఇచ్చిన ఫిర్యాదు మేరకు... తరిగొప్పుల మండలంలోని కస్తూర్బా హాస్టల్‌లో చదువుతున్న మైనర్ విద్యార్థిని శుక్రవారం ఉదయం సమయంలో అల్పాహారం చేసేందుకు గాను విద్యార్థులను సిబ్బంది పిలవగా ప్లేట్ తీసుకవస్తానని గదిలోకి వెళ్లిన విద్యార్థిని కనిపించకుండా పోయిందని, ఈవిషయమై పాఠశాల ప్రత్యేకాధికారి సునీత విద్యార్థిని తప్పిపోయినట్లుగా ఇచ్చిన ఫిర్యాదు మేరకు స్థానిక ఎస్సై గుగులోత్ శ్రీదేవి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలియజేశారు.

## లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లపత్రాల పంపిణీ

*నర్మెట, జూలై 11 ప్రభాతవార్త :*

నర్మెట మండలంలోని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఎంపీడీవో బోడపాటి అరవింద్ చౌదరి శుక్రవారం మంజూరు పత్రాలను అందజేశారు. తొలి విడతలో 16మంది లబ్ధిదారులకు ఎమ్మెల్యే కోటలో ఇండ్లు మంజూరయ్యాయి. నర్మెట -19, ఆగాపేట ఆరు, అమ్మాపురం ఏడు, డిసి తండా మూడు, గండిరామారం 6, అనంతపురం 10 , బొమ్మకురూ పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేశారు. కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ రవీందర్, పంచాయతీ కార్యదర్శులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి పాలనలో ప్రమాదంలో పౌర హక్కులు

నర్సంపేట, జులై 11, ప్రభాతవార్త

కేంద్ర బిజెపి పాలనలో భారత రాజ్యాంగానికి ప్రజాస్వామ్యానిఇ ప్రమాదం ఏర్పడిందని వాటి రక్షణ కోసం ప్రతి పౌరుడు ఓంకార్ త్యాగస్ఫూర్తితో ఉద్యమించాలని ఎంసిపిఐయు జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్, సిపిఐ జిల్లా నాయకుడు అక్కపెల్లి రమేష్, న్యూడెమోక్రసీ జిల్లా నాయకుడు ఎలకంటి రాజేందర్, మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి అడ్డూరి రాజు, ఎమ్మార్పిఎస్ జాతీయ నాయకుడు కల్లేపల్లి ప్రణయ్ దీప్, టీజెఎస్ జిల్లా అధ్యక్షుడు షేక్ జావిద్, డిబిఆర్ఎస్ అందె రవిలు పిలుపునిచ్చారు. శుక్రవారం ఎంసిపిఐయు డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో అమరజీవి మద్దికాయల ఓంకార్ శతజయంతి వార్షికోత్సవాల్లో భాగంగా పౌర హక్కుల పరిరక్షణ ఓంకార్ పాత్ర అనే అంశంపై వామపక్ష కమ్యూనిస్టు సామాజిక ప్రజా సంఘాల




బాధ్యులతో రౌండ్ టేబుల్ సమావేశాన్ని స్థానిక నర్సంపేటలోని ఓంకార్ భవన్‌లో పార్టీ డివిజన్ కార్యదర్శి మహమ్మద్ రాజా సాహెబ్ అధ్యక్షతన జరిగింది. ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి హాజరైన వక్తలు ప్రసంగిస్తూ కేంద్రంలో ఏర్పడిన బిజెపి ప్రభుత్వం పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసి ఈడి సిపిఐ లాంటి సంస్థలను ఉపయోగించి ప్రతిపక్ష పార్టీ నాయకులను అక్రమంగా జైలులో పెట్టుతున్నదని అర్బన్ నక్సలైట్లని టెర్రరిస్టులని రకరకాల పేర్లతో నిర్భంధం ప్రయోగిస్తూ మావోస్టులని రకరకాల పేర్లతో నిర్భంధం ప్రయోగిస్తూ మావోస్టుల పేరుతో బూటకపు ఎన్కౌంటర్లతో అడవిలో మూలవాసులైన ఆదివాసీలను కాల్చి చెంపుతున్నారని అన్నారు. ఈ సమావేశంలో ఎంసిపిఐయు జిల్లా నాయకులు కుసుంబ బాబురావు, నాగెల్లి కొమురయ్య, వంగల రాగసుధ, డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి, జిల్లా కమిటీ సభ్యులు కేశెట్టి సదానందం, కలకోట్ల యాదగిరి, దామ సాంబయ్య, ఏఐఎఫ్టిఎస్ డివిజన్ కార్యదర్శి మార్త నాగరాజు, కర్నే సాంబయ్య, సింగరబోయిన కట్టయ్య, జి అశోక్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

## మహిళా శక్తి వేడుకలపై కళాజాత ప్రదర్శన

చెన్నారావుపేట, జులై 11, ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరా మహిళా శక్తి వేడుకలపై శుక్రవారం కళాజాత ప్రదర్శన చేపట్టారు. ఈ మేరకు మండల కేంద్రంతో పాటు కందిగడ్డతండాలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులచే ప్రదర్శనలు కొనసాగించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలపై వారు పాటలు, పద్యాల రూపంలో వారు అవగాహన కల్పించారు. కాగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏపిఎం ముక్కెర ఈశ్వర్ మహిళలను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కళాకారుల టీమ్ లీడర్ నెల్లుట్ల సుమన్, తాళ్ల సునిల్, యోచన, పడిదం రాజేందర్, గాదెపాక బాబు, సీసీలు, కట్టయ్య, మాణిక్యం, మంజుల, రజిత, సిఎలు సుధ, కోమల, ఆమణి, మంజుల, పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు

నర్సంపేట, జులై 11, ప్రభాతవార్త



భారతీయ జనతా పార్టీ నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్ ఆధ్వర్యంలో నర్సంపేట పట్టణంలో గురు పౌర్ణమి వేడుకలు నిర్వహించారు. ఈ గురుపౌర్ణమి వేడుక కార్యక్రమంలో పాల్గొని గురువులకు మరియు వేద పండితులకు భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ గురు పౌర్ణమి జ్ఞానం మరియు గురువు యొక్క పాత్రను గుర్తు చేస్తుంది. గురువు లేకుండా జ్ఞాన సముపార్జన సాధ్యం కాదని హిందూ తత్వం చెబుతుంది. గురువ్ బ్రహ్మ, గురుర్ విష్ణు:, గురర్ దేవో మహేశ్వర: అనే శ్లోకం గురువును దైవంతో సమానంగా కొనియాడుతుంది. ఈ రోజు మనలోని అజ్ఞానాన్ని తొలంగించి, జ్ఞాన జ్యోతిని వెలిగించే గురువులకు కృతజ్ఞతలు తెలపడానికి ఒక అవకాశంగా భావిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రామచందర్ రెడ్డి, సీనియర్ నాయకులు శీలం సత్యనారాయణ, పొనుగోటి రవీంద్ర చారి, జిల్లా కౌన్సిల్ మెంబర్ పొదిల్లా రామచందర్, యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్, నర్సంపేట పట్టణ ప్రధాన కార్యదర్శిలు కందికొండ శ్రీనివాస్, సూత్రపు సరిత, పట్టణ ఉపాధ్యక్షులు కందగట్ల నాగరాజు, కాసుల నాగేంద్రబాబు, ఠాకూర్ విజయ్ సింగ్, కార్యదర్శులు అశోక్, కోశాధికారి తౌటమ్ నిశాంత్, యువమోర్చా నాయకులు తప్పెట్ల సతీష్, అబ్బారబోయిన రాజు, బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## కుటుంబ నియంత్రణ పాటించాలి

దుగ్గొండి, జులై 11, ప్రభాతవార్త



అధిక జనాభ నియంత్రణకు ఒక్కరు లేక ఇద్దరు సంతానాన్ని కలిగి ఉండాలని ప్రాథమిక వైద్యాధికారి కిరణ్‌రాజ్ అన్నారు. మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం ప్రపంచ జనాభ దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్న కుటుంబాలే చింతలేకుంటా ఉంటాయని అన్నారు. అధిక జనాభ వల్ల అవసరాలు తీరక ఇబ్బందులు పడుతామని అందుకోసమే జనాభాను అరికట్టి చిన్న కుటుంబాలతో మనుగడ కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాకేష్, భరత్‌కుమార్, సిహెచ్‌వో సలోమి, హెచ్‌ఈవో సాంయ్య, స్టాఫ్ నర్సు సరిత, జ్యోతి, ఫార్మసిస్టు విజయలక్ష్మి, ఎల్టీ స్వప్న, ఏఎన్ఎం సరస్వతి, హెల్త్ అసిస్టెంట్లు రహిమాన్, చాణిక్య, ఆశా కార్యకర్తలు సరళ, రాధిక తదితరులు పాల్గొన్నారు.

## కస్తూర్బా గురుకులంలో వైద్య శిబిరం

చెన్నారావుపేట, జులై 11, ప్రభాతవార్త



మండలంలోని పెద్ద కోర్పోల్ గ్రామంలోని కస్తూర్బా గాంధీ బాలికల గురుకులంలో అలంకానిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వారి ఆధ్వర్యంలో శుక్రవారం వైద్యం శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. వైద్యాధికారి డాక్టర్ అఖిల్ 148 మంది బాలికలను పరీక్షించారు. అనంతరం వారికి మందులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వైద్యాధికారి బాలికలకు ఆరోగ్యంతో పాటు వ్యక్తగత పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశమున్నదని అప్రమత్తంగా ఉండాలన్నారు. కాగా ప్రపంచ జనాభా దినోత్సవం పురస్కరించుకొని ర్యాలీ నిర్వహించారు. ఈకార్యక్రమంలో గురుకుల ప్రిన్సిపాల్ సరిత, సూపర్వైజర్ రమాదేవి, సిబ్బంది కరుణ, ఆశ కార్యకర్త జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

## గొర్రెల మందపై కుక్కల దాడి

### -నాలుగు గొర్రెలు మృతి... మరికొన్నిటికి తీవ్ర గాయాలు

చెన్నారావుపేట, జులై 11, ప్రభాతవార్త

గొర్రెల మందపై కుక్కల దాడి చేయడంతో కొన్ని గొర్రెలు మృతిచెందగా మరికొన్ని తీవ్రంగా గాయపడిన సంఘటన మండల కేంద్రం చెన్నారావుపేటలో శుక్రవారం నెలకొంది. గ్రామానికి చెందిన కోరె బాబు, అల్లి బిక్షపతిల గొర్రెల మందపై ఊరకుక్కలు అకస్మాత్తుగా దాడి చేశాయని స్థానికులు తెలిపారు. ఈ దాడిలో నాలుగు గొర్రెలు చనిపోగా మరికొన్ని తీవ్రంగా గాయపడ్డాయన్నారు. దీంతో సుమారు లక్ష రూపాయలకు పైగా నష్టం వాటిల్లిందని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు.

**-కుక్కల నియంత్రణకు చర్యలు తీసుకోవాలి....**

వీదికుక్కల నియంత్రణకు ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం జిల్లా కార్యదర్శి పరికి మధూకర్ అన్నారు. ఈ మేరకు బాధిత కుటుంబాలను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజు రోజుకు కుక్కల బెడద పెరిగిపోతుందన్నారు. గతంలో ఎన్నో సంఘటనలు జరిగాయన్నారు. కుల వృత్తిని నమ్ముకున్న గొర్రెల కాపరులకు అన్ని విధాలుగా నష్టపోతున్నారన్నారు. దీనిపై ప్రభుత్వం తగిన చర్యలు తీసుకొని బాధిత కుటుంబాలను ఆదుకోవాలన్నారు. ఆయన వెంట బోయిన నాగరాజు, మంగ జగన్, కుక్కల సతీష్ తదితరులు ఉన్నారు.



## డాక్టరేట్ అందుకున్న జల్లి యువకుడు

చెన్నారావుపేట, జులై 11, ప్రభాతవార్త



మండలంలోని జల్లి గ్రామానికి చెందిన సంగెం సతీష్ అనే యువకుడు ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి డాక్టరేట్ పట్టా అందుకున్నట్లు స్థానికులు తెలిపారు. గ్రామానికి చెందిన సతీష్ భూభౌతిక శాస్త్ర విభాగం నుండి ప్రొఫెసర్ పీ.వీరయ్య పర్యవేక్షణ రిటైర్డ్ జీఎం సుబ్రహ్మణ్యం ప్రోత్సాహంతో భూభౌతిక శాస్త్ర అంశాలపైన పరిశోధనలు చేయడం జరిగిందన్నారు. పరిశోధనలు పూర్తి కావడంతో హైదరాబాద్‌లోని ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి వివిధ విభాగాల అధిపతుల నుండి డాక్టరేట్ పట్టాను అందుకున్నాడన్నారు. కాగా సతీష్ జల్లి గ్రామంలోని వాణినికేతన్ పాఠశాలలో విద్యనభ్యాసించి గ్రామస్థాయి నుండి అంచెలంచెలుగా ఎదిగి ప్రతిభను చాటుకున్నారన్నారు. కాగా రాష్ట్ర స్థాయిలో డాక్టరేట్ అందుకోవడంతో కుటుంబ సభ్యులు బంధువులు, స్నేహితులు, సంతోషం వ్యక్తం చేసి అభినందించారు.

## నెక్కొండ పోలిస్టేషన్‌ను సందర్శించిన ఈస్ట్‌జోన్ డీసీపీ

నెక్కొండ, జులై 11, ప్రభాతవార్త



నెకొనంక డ పోలిస్టేషన్‌ను డిప్యూటి కమీషనర్ ఆఫ్ పోలిస్ అంఖిత్‌కుమార్‌సంకవార్ ఈస్ట్‌జోన్ వరంగల్ వార్షిక తనిఖీ నిర్వహించి పలు రకాల రికార్డులను, రిజిస్టర్లను తనిఖీ చేశారు. అనంతరం స్టేషన్ ఆవరణ మొత్తం తిరిగి పలు సూచనలు చేశారు. రికార్డులను, కేసు ఫైళ్లను పరిశీలించి తగు సూచనలు ఇచ్చారు. పోలిస్టేషన్ వచ్చే ఫిర్యాదిదారులతో మర్యాదగా నడుచుకోవాలని పెండింగ్‌లో ఉన్న కేసులు పూర్తి చేయాలని బాధితులకు సత్వర పరిష్కారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ రవీందర్‌రెడ్డి, సీఐ శ్రీనివాస్, ఎస్ఐలు యం.మహేందర్, రాజేష్‌రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.

# గని కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

భూపాలపల్లి, జులై 11, ప్రభాతవార్త

భూపాలపల్లి ఏరియాలోని కేటీకే 5వ గని డిస్ట్రిబ్యూషన్ పాయింట్ వద్ద గుర్తింపు సంఘం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పిట్ సెక్రటరీ దోర్నాల తిరుపతి అధ్యక్షతన గేట్ మీటింగ్ ఏర్పాటు చేయడమైనది. ఈ సమావేశంలో ఎండి ఆసిఫ్ పాషా, అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ మాట్లాడుతూ గనిలో కార్మికుల సంక్షేమం కరువైందని, సేఫ్టీ కమిటీ, మైన్స్ కమిటీ లలో గుర్తింపు సంఘం నాయకులు కార్మికుల సమస్యలను యాజమాన్యం దృష్టికి తీసుకువెళ్లిన అధికారులు వాటిని పరిష్కరించడంలో విఫలమవుతున్నారని తెలియజేశారు అలాగే ఒకటవ సీన్ 5వ సెక్షన్ లో మ్యాన్ రైడింగ్ ఎక్స్టెన్షన్ చేయాలని, మ్యాన్ రైడింగ్ కుర్చీలను పెంచాలని, ఎస్ ఎస్ 2 డిస్టిక్లో వెంటిలేషన్ మెరుగుపరచాలని, బ్యాంక్



హెడ్, సిహెచ్ పి, సీసీ, ట్రామర్, షెడ్లలో రేకులు మార్చాలని, రెస్ట్ షెల్టర్ లో ఉన్న పాత సామాన్లను తీసివేయాలని, స్టేజి మీద షెడ్ ఏర్పాటు చేయాలని, ట్రావలింగ్ రోడ్ హాలెజ్ రోడ్లలో లైటింగ్ ఏర్పాటు చేయాలని, మహిళ జనరల్ అసిస్టెంట్లకు సపరేట్గా వాష్ రూమ్ ఏర్పాటు చేయాలని, కార్మికునికి షూ తో పాటు సాక్స్ కూడా ఇవ్వాలని, క్యాంటీన్లో చట్నీని రుచికరంగా తయారు చేయాలని, 150 హెచ్ పి మోటార్లను నాణ్యత మైనవి తెప్పించాలని గని మేనేజర్ అనుగ్రహ నారాయణ కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ పిట్ సెక్రటరీలు నల్ల సత్తి, బి నాగేంద్రబాబు, వి రాజేందర్, పి నారాయణమూర్తి, వై ప్రకాష్, ఈశ్రీకాంత్, బుద్ధారం రాయమల్లు, ఎం రాజేందర్, డి రఘు, ఏ అఖిల్, ప్రవీణ్, భీమ చుక్కన్న, పి రాజయ్య, నాగరాజు, యు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## పెద్ద గుంట పల్లి లో వైద్య శిబిరం

భూపాలపల్లి, జులై 11, ప్రభాతవార్త




భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని పెద్దకుంటపల్లి గ్రామంలో శుక్రవారం భూపాలపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని జంగేడు ఏ ఏ ఎం ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. గ్రామానికి చెందిన అనేకమంది హాజరు కాగా ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీ హర్ష రెడ్డి, హెల్త్ అసిస్టెంట్ రావుల శ్యాంప్రసాద్, ఏఎన్ఎం చంద్రకళ ఆశా వర్కర్లు రంజిత, తిరుమల, రజిత తదితరులు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ అప్పగింత

చిట్యాల, జూలై 11 ప్రభాతవార్త:



మండలంలోని నవాబుపేట గ్రామానికి చెందిన తీగల నాగరాజు కాళేశ్వరం సరస్వతీ పుష్కరాలలో మొబైల్ ఫోన్ ను పోగొట్టుకున్నాడు. పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశాడు. సి ఈ ఐ ఆర్ పోర్టల్ ద్వారా కానిస్టేబుల్ లాల్ సింగ్ మొబైల్ ఫోన్ ను గుర్తించి, ఎస్ఐ శ్రావణ్ కుమార్ చేతుల మీదుగా బాధితుడికి అందజేశారు.

## భారత్ యూత్ ఐకాన్ నేషనల్ అవార్డు కు ఎంపికైన రాజు

భూపాలపల్లి, జులై 11, ప్రభాతవార్త



మనం ఫౌండేషన్ 9వ వార్షికోత్సవంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు చెందిన రాజు ఆరుముల్ల భారత్ యూత్ ఐకాన్ నేషనల్ అవార్డు కు ఎంపిక కాగా శుక్రవారం అవార్డును ప్రదానం చేశారు. నీతి అయోగ్ ద్వారా ఆమోదించబడిన మనం ఫౌండేషన్ సంస్థ భారత్ యూత్ ఐకాన్ నేషనల్ అవార్డులను హైదరాబాద్ లో శుక్రవారం అందజేయడం జరిగింది. ఇందులో భాగంగా ఆరు ముల రాజు సింగరేణి ఉద్యోగ ఐ ఎన్ టి యు సి యువత విభాగం రాష్ట్ర అధ్యక్షులుగా పనిచేస్తూ సమాజానికి స్ఫూర్తి కలిగిస్తూ యువతను సమర్థవంతంగా ముందుకు నడిపిస్తున్నందుకు ఈ గుర్తింపు పొందారు. హైదరాబాదులోని శ్రీ త్యాగరాయ గాన సభలో మనం ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ కె చక్రవర్తి ఈ అవార్డును అందజేయడం జరిగింది.

## ఘనంగా కేంద్రమంత్రి బండి సంజయ్ జన్మదిన వేడుకలు

చిట్యాల, జూలై 11 ప్రభాతవార్త:

కేంద్రమంత్రి బండి సంజయ్ జన్మదిన వేడుకలను బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి ,సివిల్ ఆస్పత్రిలోని రోగులకు, పండ్లు, బ్రెడ్లను పంపిణీ చేశారు. సందర్భంగా మండల అధ్యక్షుడు వెంకటేష్ గౌడ్ హాజరై మాట్లాడారు. కేంద్రమంత్రిగా బండి సంజయ్ తెలంగాణ ప్రాంత అభివృద్ధి కోసం కృషి చేస్తున్నట్లు చెప్పారు. భవిష్యత్తులో బండి సంజయ్ మరెన్నో పదవులను చేపట్టాలని ఆయన కోరారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మైదం శ్రీకాంత్, నాయకులు గుండా సురేష్, వల్లాల ప్రవీణ్, సదానం దం, మణికుమార్ , నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## సమస్యల పరిష్కారం కోసం ఉపాధ్యాయులు ఉద్యమించాలి

చిట్యాల, జూలై 11 ప్రభాతవార్త:



ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం పి ఆర్ టి యు నిరంతరం కృషి చేస్తుందని పి ఆర్ టి యు మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బండి శ్రీనివాస్, సూదం సాంబమూర్తి లు అన్నారు. ఈ మేరకు శుక్రవారం జిల్లా కమిటీ ఆదేశాల మేరకు మండలంలో జూకల్, నైన్ పాక, గోపాలపురం గ్రామాలలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలో సభ్యత్వ నమో దు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పి ఆర్ టి యు లో సభ్యత్వం పొందడం వరంగా భావించాలని అన్నారు. ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సాధించినట్లు చెప్పారు. పి ఆర్ టి యు సంఘం సాధించిన విజయాలను ఆకలింపు చేసుకుని సభ్యత్వాలు తీసుకోవాలని పారు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సంఘం బాధ్యులు గోవింద సత్యనారాయణ, పూచనపల్లి శ్రీనివాస్, గిరగాని కృష్ణ, రావుల ఊర్మిళా రెడ్డి, నూకల లింగయ్య, చిలక మారి సదానందం, పల్లవి, డాక్టర్ రఫీ, రంజిత్, స్వరూప రాణి, రవీందర్, ఉమాదేవి, బండి ప్రసాద్, గాజర్ల శ్రీనివాస్, పల్లవి, ప్రణీత, అనిల్ గవాస్కర్, సంపత్, జయంతి తదితరులు పాల్గొన్నారు.

# మహాసభల పోస్టర్ ఆవిష్కరణ

భూపాలపల్లి, జూలై 11, ప్రభాతవార్త

ఈ నెల 13,14 న నిర్వహించే భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 5వ జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని రావి నారాయణరెడ్డి భవన్ లో సిపిఐ నాయకులతో కలిసి మహాసభల గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ మాట్లాడుతూ.. ఈ మహాసభలకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కెళ్ళపల్లి శ్రీనివాసరావు హాజరు కానున్నట్లు తెలిపారు. ఈ మహాసభలకు 150 మంది డెలిగేట్స్ తో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా మహాసభలను ఈ నెల జులై 13, 14 న రేగొండ ఎస్ ఎల్ ఎన్ గార్డెన్ లో




నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మహాసభలో జిల్లా సమగ్ర అభివృద్ధికై చర్చించి భవిష్యత్ కార్యక్రమం రూపొందించుకోవడం జరుగుతుందని అన్నారు. ముఖ్యంగా భూపాలపల్లికి బైపాస్ రోడ్డు ఏర్పాటు చేయాలని, జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం జిల్లా సమగ్ర అభివృద్ధిని ప్రతిబింబించే విధంగా మహాసభలలో చర్చించడం జరుగుతుందన్నారు. అభివృద్ధి కోసం అధిక నిధులు కేటాయించాలని కోరారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపైన పెద్ద ఎత్తున చర్చ జరిపి తీర్మానాలు ప్రవేశపెట్టి ఆందోళన పోరాటాలు చేపట్టడం జరుగుతుందని అన్నారు. జిల్లా మహాసభలను ప్రజలు, మేధావులు, కార్మికులు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొని మహాసభలను విజయవంతం చేయాలని రాజ్ కుమార్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ, ఏఐటీయూసీ నాయకులు మాతాంగి రామచందర్, గురుజేపల్లి సుధాకర్ రెడ్డి, సిపిఐ పట్టణ కార్యదర్శి సోతుకు ప్రవీణ్ కుమార్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కొరిమి సుగుణ, క్యాతరాజ్ సతీష్, నేరెళ్ల జోసెఫ్, వేముల శ్రీకాంత్, గోలి లావణ్య, పెద్దమాముల సంధ్య, పొన్నగంటి లావణ్య, రమేష్ స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

భూపాలపల్లి, జులై 11, ప్రభాతవార్త

భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలో నేడు విద్యుత్ మరమ్మతులు ఉన్నందున సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఆ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ విశ్వాస్ రెడ్డి తెలిపారు. భూపాలపల్లి 33/11 కెవి సబ్ స్టేషన్ మరమ్మతులు కారణంగా ఉదయం 8 గంటల నుండి 9:30 వరకు, జంగేడు సబ్ స్టేషన్ లో 9:30 నుండి 11 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుంది. కావున విద్యుత్ వినియోగదారులు సహకరించగలరని కోరారు.

# ఏజెన్సీలో జీరో దందాను అరికట్టాలి

బయ్యారం,జూలై11,(ప్రభాతవార్త): బయ్యారం, గంగారం, కొత్తగూడ తదితర మండలాల ఏజెన్సీ గ్రామాల్లో వడ్డీ వ్యాపారులు రైతులను నిలువుదోపిడి చేస్తున్నారని ఏజెన్సీలో జీరో దందా, విచ్చలవిడి వడ్డీ దోపిడిని అరికట్టాలని సీపీఐ ఎం.ఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని కంబాలపల్లిలో జరిగిన రైతుల సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడుతూ వ్యాపారుల ఆగడాలు అంతాఇంతా కాదని వీరి వలలో చిక్కిన వారు బయటకు రాలేక చివరకు భూములను అమ్ముకునే పరిస్థితి వస్తుందన్నారు. విత్తనాలను వ్యాపారులే రైతులకు సరఫరా చేస్తున్నారని వాటికి బిల్లులు కూడా ఇవ్వకుండా నకిలీ విత్తనాలను రైతులకు అంటగట్టడంతో దిగుబడి రాక రైతులు నష్టపోయినా కొనుగోలు బిల్లులు లేనందునే నష్టపరిహారాన్ని అడిగే హక్కు కూడా వారికి లేకుండా పోతుందన్నారు. వ్యాపారులే రైతుల నుండి పాస్‌పుస్తకాలను



తీసుకెళ్లి సొసైటి నుండి ఎరువులను తెచ్చుకొని వాటిని అదే రైతులకు అధనపు ధరలకు విక్రయిస్తున్నారన్నారు. పంటలకు పెట్టుబడి పెడుతున్నందున పంటను వేరేచోట విక్రయించనీయకుండా బయటి మార్కెట్ కంటే క్వింటాల్‌కు రూ.100,200తక్కువ రేటకు పంటను కొంటున్నారని, అధిక వడ్డీ, అపరాధ వడ్డీని రాబట్టుకొని మిగిలిన డబ్బులను కూడా సకాలంలో ఇవ్వకుండా నెలల తరబడి ఆలస్యం చేసి వారి వ్యాపారాల రోటేషన్‌కు వాడుకుంటున్నారన్నారు. కోట్లలో జీరో వ్యాపార దందాకు పాల్పడుతున్నా వీరి దోపిడిని ప్రభుత్వ అధికారులేవరూ పట్టించుకోవడం లేదన్నారు. అడ్డుఅదుపు లేకుండా సాగుతున్న ఈ దోపిడిని అరికట్టాలని డిమాండ్ చేశారు. ఈ దోపిడిని అరికట్టడానికి ఏజెన్సీ రైతులు ముందుకు రావాలన్నారు. పార్టీ డివిజన్ నాయకులు బానోత్ నర్సింహా అధ్యక్షతన జరిగిన సదస్సులో బండారి ఐలయ్య, నందగిరి వెంకటేశ్వర్లు, యాకన్న, మోకాళ్ల మురళీకృష్ణ, బిక్షలు ప్రసంగించారు. అనంతరం కంబాలపల్లిలో ప్రదర్శన నిర్వహించారు. మేకపోతుల నాగేశ్వరరావు, రాకేష్, గంగారపు బిక్షపతి, చింతా కృష్ణ, కుక్కమూడి జనార్దన్, అవిరె నారాయణ, చందు వీరన్న, శోభన్, రాము, హోళి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

## విద్యుత్ సమస్యలపై పొలంబాట

బయ్యారం,జూలై11,(ప్రభాతవార్త):



మండలంలోని బయ్యారం గ్రామంలో రైతుల విద్యుత్ సమస్యలపై పొలంబాట కార్యక్రమంలో బయ్యారం విద్యుత్‌శాఖ ఏఈ సుమన్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలోజిల్లా టెక్నికల్ డిఈ హీరాలాల్ పాల్గొని మాట్లాడుతూ రైతులు పొలాలలోని విద్యుత్ స్థంభాలు పక్కకు ఒరిగిన విద్యుత్ లైన్లు కిందకు వెలాడుతూ కనిపిస్తున్న వాటిని విద్యుత్ అధికారులకు సమస్యను వివరించి పరిష్కరించుకోవాలన్నారు. రైతులు విద్యుత్ మోటార్లకు విదిగా కెపాసిటర్లు బిగించుకోవాలన్నారు. లైన్‌లోపాలను కొత్త పోల్స్ వేసుకొని సరిచేసుకోవాలన్నారు. వ్యక్తిగత భద్రత కోసం విద్యుత్ వినియోగంలో ఎర్తింగ్‌ను విదిగా ఉపయోగించుకోవాలని, విద్యుత్ మోటార్ల, గ్రుహోపకరణాల వాడకంలో వైర్ జాయింట్ లేకుండా పటిష్ట భద్రతాపరమైన చర్యలు తీసుకొని జాగ్రత్తలు వహించాలని, అనుభవం లేని అజాగ్రత్తగా విద్యుత్ రిపేరు పనులు చేయరాదన్నారు. విద్యుత్ ప్రమాదాల సమయంలో విద్యుత్ టోల్‌ఫ్రీ నెంబర్ 1912ను వినియోగదారులు వినియోగించుకోవాలన్నారు. రైతులు, విద్యుత్‌శాఖ సిబ్బంది, వినియోగదారులు తదితరులు పాల్గొన్నారు.

## వైద్యఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ప్రపంచ జనాభా దినోత్సవం

మహబూబాబాద్ బ్యూరో,(ప్రభాతవార్త):



ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం ప్రజా అవగాహన ర్యాలీ నిర్వహించారు. జిల్లా ఆసుపత్రి నుండి నెహ్రు సెంటర్ వరకు నిర్వహించిన ర్యాలీని జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవిరాథోడ్, జిల్లా జనరల్ ఆసుపత్రి ఆర్ఎంఓ డాక్టర్ జగదీశ్వర్‌లు సంయుక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా డియంహెచ్‌వో రవిరాథోడ్ మాట్లాడుతూ జనాభా నియంత్రణ అవసరాన్ని గురించి ప్రజల్లో చైతన్యం పెంచడం ద్వారా ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించవచ్చన్నారు. జనాభా పెరుగుదల ప్రపంచ సవాళ్లకు మూలమని, పెరుగుతున్న జనాభా దాని వల్ల కలిగే నష్టాల గురించి విద్యార్థులకు, యువతకు, ప్రజలకు సమావేశాల ద్వారా జనాభా స్థిరీకరణ జరుగుతుందన్నారు. కుటుంబ నియంత్రణపై అవగాహన కల్పించేందుకు పంచాయతీ స్థాయిలో కూడా సమగ్ర కార్యక్రమాలు ఈ నెల 18వరకు చేపట్టనున్నట్లు తెలిపారు. జనరల్ ఆసుపత్రి ఆర్ఎంవో డాక్టర్ జగదీశ్వర్ మాట్లాడుతూ జనాభాను అరికట్టడం ద్వారా వనరులను సక్రమమైన పద్ధతులలో వినియోగిస్తూ యువతరానికి ఉద్యోగ, ఉపాధి కల్పిస్తూ దేశాన్ని చేస్తుందని పెర్కొంటూ అర్హులైన దంపతులు బిడ్డకు, బిడ్డకు మధ్య ఎడం కోసం తాత్కాలిక కుటుంబ నియంత్రణ పద్ధతులను పాటించి మరొక ఆరోగ్యవంతమైన బిడ్డకు జన్మనివ్వాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు డాక్టర్ సారంగం, డాక్టర్ సుధీర్‌రెడ్డి, డాక్టర్ లక్ష్మీనారాయణ, డిప్యూటి మాస్‌మీడియా అధికారి కొప్పు ప్రసాద్, ఆశా నోడల్ ఆఫీసర్ సక్కుబాయి, ఆరోగ్య విద్యాబోధకులు కె.వి రాజు, శారధ, సబ్‌యూనిట్ అధికారి రామకృష్ణ, లోక్యా, మనోహార, అరుణ్, అనిల్, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## యువత సోషల్‌మీడియా పట్ల అప్రమత్తంగా ఉండాలి

**-ఎస్సై రియాజ్‌పాషా**

గార్ల,జూలై11,(ప్రభాతవార్త):



నేటి సమాజంలో యువత సోషల్‌మీడియా పట్ల అప్రమత్తంగా ఉండాలని గార్ల ఎస్సై రియాజ్‌పాషా అన్నారు. శుక్రవారం ప్రభుత్వ బాలుర, బాలికల పాఠశాలలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో షీ టీం ఎస్సై సునందతో కలసి ఎస్సై రియాజ్‌పాషా మాట్లాడుతూ చదువుకునే సమయంలో చెడు ఆలోచనలు రానివ్వోద్దని, అవసరమైన మేరకే సోషల్‌మీడియాను వాడాలన్నారు. అపరిచిత వ్యక్తులకు ఎలాంటి సమాచారం ఇవ్వరాదన్నారు. మహిళలు ఆపద సమయంలో డయల్ 100ను సంప్రదించాలన్నారు. మహిళలు ఒంటరిగా ప్రయాణించే సమయంలో టి-సేఫ్ యాప్‌ను వినియోగించుకోవాలని అన్నారు. ప్రత్యేకంగా చిన్నపిల్లలకు గుడ్‌టచ్, బ్యాడ్ టచ్‌పై అవగాహన కల్పించాలని, అవసరమైన ఆత్మరక్షణ విద్యను నేర్చుకోవాలన్నారు. సోషల్ మీడియాలో హెరాస్‌మెంట్, సైబర్‌క్రైమ్‌కు గురి అయితే తక్షణమే షీ టీం కాని పోలీసులకు కాని సమాచారం ఇవ్వాలన్నారు. మానవ అక్రమ వివాహ రవాణ, ఉమెన్ సెఫ్టీ అండ్ సెక్యూరిటీ, క్యూఆర్‌కోడ్ పిటిషన్, సైబర్ నేరాల అండ్ సైబర్ సెక్యూరిటి సేవలు, 1930, ఫోక్సో చట్టాల గురించి బాల్యం గురించి 300మంది విద్యార్థిని విద్యార్థులకు అవగాహన క ల్పించారు. ఎవరైనా బ్లాక్‌మెయిల్ చేస్తే షీ టీం నెంబర్ 8712656935 నెంబర్‌కు సమాచారం ఇవ్వాలని బాధ్యులపై తగిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సదస్సులో ప్రధానోపాధ్యాయులు సుందర్‌కుమార్, వెంకటేశ్వర్లు, రమేష్, అధ్యాపక బృందం, షీ టీం బృందం పాల్గొన్నారు.

## బయ్యారంలో మంత్రి బండి సంజయ్ జన్మదిన వేడుకలు

బయ్యారం,జూలై11,(ప్రభాతవార్త):



బయ్యారం మండలకేంద్రంలో బిజెపి పార్టీ ఆధ్వర్యంలో కేంద్రహోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ జన్మదిన వేడుకలను శుక్రవారం మండలపార్టీ కార్యాలయంలో మండల ప్రధాన కార్యదర్శి తుమ్మల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ కేంద్రమంత్రి బండి సంజయ్ ఆశీస్సులతో తెలంగాణకు అనేక నిధులు వస్తున్నాయని, రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో బిజెపి జెండా ఎగురడం ఖాయమని, డబుల్ ఇంజన్ సర్కార్ ఉంటేనే తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి సాధ్యమన్నారు. హామీల పేరుతో కాంగ్రెస్ పార్టీ మాయమాటలతో అధికారంలోకి వచ్చిందన్నారు. ఊకే రాంమూర్తి, వన్నం రామారావు, ఉపేంద్ర, శ్రీనివాస్, కురియాల చంద్రయ్య, లక్ష్మీపతి, రాంబాబు, నరేష్, ప్రేమ్‌కుమార్, మహేష్, గాంధీ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ జనాభా దినోత్సవం

గార్ల,జూలై11,(ప్రభాతవార్త):



మండలంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం ప్రపంచ జనాభా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ నాగూర్ మాట్లాడుతూ జనాభాకు ఆర్థికాభివృద్ధికి విడదీయలేని సంబంధం ఉందని, ఆరోగ్యవంతమైన జనాభాలో స్త్రీల పాత్ర ముఖ్యమైందన్నారు. అర్థశాస్త్ర, రాజనీతి శాస్త్ర అధ్యాపకులు రామోహన్‌రావు, చార్లీలు మాట్లాడారు. అధ్యాపకులు పున్నం చందర్, సుందర్, రాజేష్, వీరన్న, విద్యార్థులు పాల్గొన్నారు.

# బీసీలకు 42శాతం రిజర్వేషన్ పట్ల కాంగ్రెస్ నాయకుల హర్షం

చిన్నగూడూరు,జూలై11,(ప్రభాతవార్త): కాంగ్రెస్ పార్టీ బిసిలకు 42శాతం రిజర్వేషన్‌ను క్యాబినెట్‌లో ఆమోదించినందున మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం గ్రామపార్టీ అధ్యక్షుడు బత్తెం రమేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మండలపార్టీ అధ్యక్షుడు మారబోయిన వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అంటేనే పేదల పార్టీ అని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలోనే నిరుపేదలకు న్యాయం జరుగుతుందన్నారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో బిసిలకు 42శాతం రిజర్వేషన్ కేటాయించడం పట్ల కాంగ్రెస్ పార్టీకి బిసిల పట్ల ఉన్న మమకారం తెటతెల్లమైందన్నారు. దేశంలో ఏ పార్టీ చేయలేని పని కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో చేసి చూపించిందని, ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి, డోర్నకల్ ఎమ్మెల్యే, డిప్యూటి స్పీకర్ రామచంద్రునాయక్‌కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు సుదగాని నరేష్, బిక్షపతి, కిరణ్, ఆదాం, జీవన్, అనిల్, రామన్న, శేఖర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు 42శాతం రిజర్వేషన్ చారిత్రాత్మకం



**బీసీలకు వ్యతిరేకంగా మాట్లాడుతున్న గంగుల కమలాకర్ కు బుద్ధి చెప్పాలి**

నర్సింహులపేట,జూలై 11,ప్రభాతవార్త

వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్ రాష్ట్ర మంత్రివర్గ క్యాబినెట్ తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మక నిర్ణయం అని నర్సింహులపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జినుకల రమేష్ అన్నారు.శుక్రవారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ చిత్రపటానికి క్షీ రాభిషేకం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం త్వరలోనే అమలు జరిపే విధంగా రాష్ట్ర మంత్రివర్గ క్యాబినెట్ కృషి చేస్తుందని అన్నారు.బిఆర్ఎస్ మాజీమంత్రి గంగుల కమలాకర్ మాట్లాడే మాటలు బీసీలకు అన్యాయం జరిగే విధంగా ఉన్నాయని తీవ్రంగా ఖండిస్తున్నామని హెచ్చరించారు. రెండో విడత ఇందిరమ్మ ఇండ్లలో అర్హులైన అన్ని వర్గాలకు సంబంధించిన వారికి చోటు లభిస్తుందని ఆయన అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కార్యకర్తలు అందరూ కలిసికట్టుగా పనిచేసి విజయం సాధించి డోర్నకల్ నియోజకవర్గంలో నర్సింహులపేట మండలం అన్ని సీట్లు కాంగ్రెస్ పార్టీ గెలిచే విధంగా కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. గ్రామ శాఖ అధ్యక్షుడు కదుదుల రామకృష్ణ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దాసరోజు రాజశేఖర్,మండల యువత అధ్యక్షుడు పొన్నం శ్రీకాంత్,ఎస్టీ సెల్ అధ్యక్షుడు దశ్రు నాయక్,మైనార్టీ సెల్ అధ్యక్షుడు మహబూబ్ ఖాన్,సీనియర్ నాయకులు అలవాల శ్రీనివాస్, డోర్నకల్ యూత్ ప్రధాన కార్యదర్శి రేఖ అనిల్ యాదవ్,తోట సురేష్,గుండాల బిక్షం,సోషల్ మీడియా ఇన్చార్జి చిర్ర సతీష్,శేరి రామకృష్ణ, దూరు యాకన్న,ఎర్ర రవి,దోమల యాదగిరి, ఏర్పుల ప్రశాంత్,బాణాల ప్రవీణ్,చెలిమిళ్ళ నరేష్,మైదం సురేష్, గుండగాని వెంకన్న తదితరులు ఉన్నారు.

# తొర్రూరు వార్త

## ముఖ్యమంత్రి సహాయ నిధి వరం

నర్సింహులపేట,జూలై11,ప్రభాతవార్త



ముఖ్యమంత్రి సహాయం నిధి ఓ వరంలాంటిదని నర్సింహులపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జినుకల రమేష్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో గ్రామ శాఖ అధ్యక్షుడు కదుదుల రామకృష్ణతో కలిసి సీఎంఆర్ఎఫ్ చెక్కులను బాధితులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ అనారోగ్య కారణాలవల్ల ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందిన బాధితులను ఆదుకునేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆర్థిక సాయం అందిస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు కదుదుల రామకృష్ణ,సీనియర్ నాయకులు అల్వాల శ్రీనివాస్,గుండాల భిక్షం,ఎర్ర రవి,దూరు యాకన్న,నెలకుర్తి మోహన్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## సన్నొడ్ల బోనస్ డబ్బులు చెల్లించాలి : ఏఐకెఎంఎస్

నెల్లికుదురు,జులై 11, ప్రభాతవార్త



ప్రభుత్వం ఎంతో ఆర్బాటంగా ప్రవేశపెట్టిన సన్న వరిధాన్యం బోనస్ డబ్బులు నేటికి రైతుల ఖాతాల్లో జమ కాలేదని తక్షణమే బోనస్ డబ్బులు చెల్లించాలని ఏఐకెఎంఎస్ జిల్లా నాయకులు,సిపిఐఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు ఆలకుంట్ల సాయిలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ...ప్రభుత్వం సన్న ధాన్యానికి మాత్రమే బోనస్ ఇస్తామనడంతో రైతులు ఆశపడి దొడ్డు దాన్యం కంటే పంట దిగుబడి తక్కువగా వచ్చినా సన్నొడ్లను పండించారని,యాసంగిలో కొనుగోలు కేంద్రాల్లో విక్రయించిన సన్నొడ్లకు మద్దతు ధర ఖాతాల్లో ప్రభుత్వం ఖాతాల్లో వేసినప్పటికి,బోనస్ డబ్బులు నేటికి జమకాకపోవడంతో రైతులు బోనస్ వస్తుందా,రాదా..దొడ్డు వడ్లు పండించాలా..సన్నొడ్లు పండించాలా అనే సందిగ్ధంలో ఉన్నారన్నారు.ప్రభుత్వం ప్రకటించిన బోనస్ డబ్బులను వెంటనే రైతుల ఖాతాల్లో వేసి ప్రభుత్వం ఇచ్చిన మాటను నిలుపుకోవాలని,లేని యెడల ఏఐకెఎంఎస్ ఆద్వర్యంలో రైతులతో ఉద్యమం చేపడుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## పోలిస్టేషన్‌ను సందర్శించిన డీసీపీ

చెన్నారావుపేట, జులై 11, ప్రభాతవార్త

వరంగల్ ఈస్ట్‌జోన్ డిసిపి అంఖిత్ శుక్రవారం చెన్నారావుపేట పోలిస్టేషన్‌ను సందర్శించారు. పోలిస్టేషన్‌లోని రికార్డులు, రిజిస్టర్లు పరిశీలించారు. అలాగే స్టేషన్ నిర్వాహణ ఎలా చేస్తున్నారు. పెండింగ్ కేసుల వివరాలు వంటి అనేక అంశాలపై ఆరా తీశారు. సిబ్బంది సమర్ధవంతంగా పనిచేస్తూ శాంతి భద్రతలను అదుపులో ఉంచాలని పేర్కొన్నారు. స్టేషన్‌కు వచ్చే కేసులను సాధ్యమైనంత త్వరతగా పరిష్కారం జరిగేలా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట ఏసీపీ రవీందర్‌రెడ్డి, నెక్కొండ సీఐ శ్రీనివాస్, స్థానిక ఎస్ఐ రాజేష్‌రెడ్డి తదితరులు ఉన్నారు.



## కస్తూర్భా గురుకులంలో వైద్య శిబిరం

నెక్కొండ, జులై 11, ప్రభాతవార్త



మండలంలోని పెద్దకోర్పోల్ గ్రామంలోని కస్తూర్భా గాంధీ బాలికల గురుకులంలో అలంకానిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వారి ఆధ్వర్యంలో శుక్రవారం వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. వైద్యాధికారి డా.అఖిల్ 148 మంది బాలికలను పరీక్షించారు. అనంతరం వారికి మందులు పంపిణి చేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారి బాలికలకు ఆరోగ్యంతో పాటు వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశమున్నందున అప్రమత్తంగా ఉండాలన్నారు. కాగా ప్రపంచ జనాభా దినోత్సవం పురస్కరించుకొని ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గురుకుల ప్రిన్సిపాల్ సరిత, సూపర్వైజర్ రమాదేవి, సిబ్బంది కరుణ, ఆశా కార్యకర్త జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాదుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

నల్లబెల్లి, జులై 11, ప్రభాతవార్త

సీజనల్ వ్యాదుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మేడపల్లి వైద్యాధికారి జ్యోతి సూచాంచారు. మండలంలోని రుద్రగూడెం గ్రామంలో వైద్య శిబిరాన్ని నిర్వహించి గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందుల పంపిణి కార్యక్రమం చేపట్టారు. అనంతరం సీజనల్ వ్యాదుల పట్ల అప్రమత్తంగా ఉండే విధంగా గ్రామస్తులకు అవగాహన కల్పించారు. అనంతరం మేడపల్లి ప్రాథమిక వైద్యశాల పరిధిలోని అన్ని గ్రామాలలో ప్రపంచ జనాభా దినోత్సవం పురస్కరించుకొని భారీ ప్రదర్శన నిర్వహించారు. జనాభా నియంత్రణ అనేది అందరి బాధ్యతని వారు పేర్కొన్నారు. నల్లబెల్లి ప్రాథమిక వైద్యశాల పరిధిలోని గ్రామాలలో స్థానిక వైద్యాధికారి పిబి ఆచార్య ఆధ్వర్యంలో ప్రపంచ జనాభా దినోత్సవాన్ని పురస్కరించుకొని భారీ ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మేడపల్లి నల్లబెల్లి ప్రాథమిక వైద్యశాల సిబ్బంది ఆశా వర్కర్లు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయడం హర్షనీయం

ఇనుగుర్తి, జూలై 11, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థ ఎన్నిలలో బీసీలకు 42!! శాతం రిజర్వేషన్లు అమలు చేయుటకు గురువారం జరిగిన క్యాబినెట్లో నిర్ణయం తీసుకోవడం హర్షినీయమని ఇది ప్రజా ప్రభుత్వం అని మరొకసారి తేటతెల్లమైందని బీసీ సెల్ మండల అధ్యక్షులు మర్ద హరికృష అన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల కోసం పరితపించే పార్టీ కాంగ్రెస్ అని ఇప్పటికే గృహ జ్యోతి, మహాలక్ష్మి ్ర ,ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు,భూభారతి పథకాలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే భూఖ్య మురళి నాయక్ సారధ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం దూసుకుపోతుందని సంక్షేమ పథకాలు ప్రజలకు సవివరంగా వివరించి స్థానిక సంస్థల ఎన్నికలలో విజయ దుందుభి మోగించాలని కార్యకర్తలను పిలుపునిచ్చారు

## ఎంఆర్‌పి ధరకే ఎరువులు విక్రయించాలి

నెల్లికుదురు,జులై 11, ప్రభాతవార్త

ప్రభుత్వం నిర్ణయించిన ఎంఆర్‌పి ధరలకే రైతులకు ఎరువులను విక్రయించాలని ఇంచార్జీ జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్‌రావు అన్నారు.శుక్రవారం స్దానిక మండల వ్యవసాయ అధికారి ఎస్‌కె యాస్మీన్‌తో కలిసి మండలంలోని పలు ఎరువులు,పురుగు మందుల షాపులను తనిఖీ నిర్వహించి,స్టాక్ రిజిస్టర్లతో సరిచూశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...రైతులకు ఎరువుల విషయంలో ఏలాంటి కొరత లేదని,సరిపడినంత స్టాక్ ఉన్నందున రైతులు వారివారి వ్యవసాయ క్షేత్రాల్లో యూరియాను తగిన మోతాదులో మాత్రమే ఉపయోగించాలని,ఎక్కువగా నత్రజని వాడినట్లైయితే భూసారం దెబ్బతింటుందన్నారు.రైతులు నానో యూరియాను వాడటం వలన పర్యావరణానికి మేలు జరుగుతుందని,పంటకు లాభసాటిగా ఉంటుందని సూచించారు.



# గంగమ్మ గుడి జాగ కబ్జా చేసారు

*గూడూరు, జూలై 11, ప్రభాతవార్త*

మండలంలోని కొల్లాపురం శివారు గంగదేవితండాలో ఉన్న గంగమ్మ గుడికి చెందిన జాగను కబ్జా చేసారని, దీనిపై విచారణ జరిపి భాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఎల్హెచ్పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తేజావత్ వాసునాయక్, జిల్లా అధ్యక్షుడు బోడ రమేష్నాయక్లు విజ్ఞప్తి చేసారు. ఈమేరకు శుక్రవారం గూడూరు తహసిల్దార్ నాగభవానికి వినతిపత్రం అందజేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గంగదేవితండాలో గత అనేక సంవత్సరాలుగా గిరిజన లంబాడీల ఆరాధ్యదైవమైన గంగమ్మతల్లి తిరుణాల సందర్భంగా ప్రతి సంవత్సరం గుట్ట చుట్టూ బండ్లు తిప్పే వారని కాగా ఇప్పుడు కొల్లాపురం గ్రామానికి చెందిన వ్యక్తి తన అనుచరులతో వచ్చి గుట్ట చుట్టు ఉన్న చెట్లను రాత్రికి రాత్రే తొలిగించి, చదను చేసి భూమిని



కబ్జా చేసారని, దానిలో పామాయిల్ మొక్కలు పెట్టారని ఆరోపించారు. దీనిపై చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు గూడూరు ఎస్ఐకి కూడా ఫిర్యాదు చేసామని, రెవెన్యూ అధికారులు కూడా ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ చేపట్టి గ్రామసభ నిర్వహించి గంగమ్మగుడి జాగకు హద్దులు ఏర్పాటు చేయాలని కోరుతూ తహసిల్దార్కు శుక్రవారం వినతిపత్రం ఇచ్చినట్లు తెలిపారు. వారి వెంట పలువురు తండావాసులు కూడా పాల్గొన్నారు.

# పాఠశాలల పనితీరు పై సమీక్ష డిడి దేశిరామ్ నాయక్

*కొత్తగూడ ఆగస్టు11 ప్రభాతవార్త*



మండలంలోని గిరిజన పాఠశాలలు, ప్రాథమిక పాఠశాలలో మరియు హాస్టల్ల పనితీరుపై మండల కేంద్రంలోని గిరిజన మోడల్ స్పోర్ట్స్ స్కూల్ వద్ద హెచ్ఎం సారయ్య అధ్యక్షతన ఏటీడీవో భాస్కర్ , ఏసీఎం రాములు ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటుచేసిన సమీక్ష సమావేశంలో మహబూబాబాద్ జిల్లా డిడి దేశిరామ్ నాయక్ మాట్లాడుతూ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో ఏ హెచ్ ఎస్ మరియు జిపిఎస్ పాఠశాలలో ఎంత మందిని చేర్పించారని తెలుసుకున్నారు. సీజనల్ వ్యాధులపై తగు జాగ్రత్తలు, విద్యార్థులకు సౌకర్యాలు కల్పించాలని సూచించారు. పదో తరగతి విద్యార్థులు వందశాతం ఫలితాలపై కొత్త ప్లాన్లను తెలిపారు. విద్యార్థులకు టెక్స్ట్ బుక్స్ , నోట్ బుక్స్ వందశాతం అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్థులకు మెను మరియు కనీస వసతులు కల్పించాలని వసతి గృహాల హెచ్ డబ్ల్యు ఓ లకు సూచించారు. ఈ కార్యక్రమంలో జి సి డి ఓ విజయ్, ఎస్ ఓ కొమ్మాలు, డి ఆర్ ఓ శ్రీకాంత్ , ఎస్ సి ఆర్ పి లు, హెడ్మాస్టర్లు హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లు మరియు డిడి కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# ఫారెస్ట్ సెక్షన్ అధికారి రాజేష్ పై అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

*: తుడుం దెబ్బ కొత్తగూడ ఆగస్టు 11 ప్రభాతవా*

మండలంలోని ముస్మి గ్రామానికి చెందిన ఆదివాసీ మహిళలపై అనుచిత వాక్యాలు చేసిన పోగుళ్లపల్లి సెక్షన్ ఆఫీసర్ అలుగునూరి రాజేష్ పై అట్రాసిటీ కేసు నమోదు చేసి సస్పెండ్ చేయాలనీ ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఆగబోయిన రవి , రాష్ట్ర ఉపాధ్యక్షులు బూర్క యాదగిరి డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ ఆవరణలో వారు మాట్లాడుతూ ముస్మి గ్రామానికి చెందిన ఆదివాసీ మహిళలు ఆర్వో ఎఫ్ ఆర్ పట్టా ఉన్న తమ భూమిలో వ్యవసాయం చేయడం కోసం పుల్ల వేరుతుండగా అక్కడికి వచ్చిన ఫారెస్ట్ బేస్ క్యాంపు లూనావత్ పరమేష్ అతనికి ఫోన్ చేసి ఆదివాసీ మహిళలకు ఫోన్ ఇవ్వమని ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ మాట్లాడుతూ అసభ్య పద జాలంతో కులం పేరుతో దుశిస్తూ మీరు కోయ వాళ్ళు నన్ను ఎం చేయలేరు మీ మగవాళ్ళు కూడా ఎం చేయలేరు , మీ మగవాళ్లపై కేసులు పెట్టి జెలుకి పంపిన అది గుర్తించు కొండి అంటూ నానా భూతులు తిడుతూ మాట్లాడం జరిగిందన్నారు. ఈ విషయం గురుంచి ఆదివాసీ మహిళలు వాళ్ళ మొగవాళ్లకు చెప్పడం తో వాళ్ళు ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ అడగగా నిను మాట్లాడింది తెలంగాణ బాషా అది మీకు అర్థం కాదు అని హేళనగా మాట్లాడం జరిగిందన్నారు.



# అమ్మ పేరుతో ఒక మొక్క నాటుదాం

*కొత్తగూడ ఆగస్టు 11 ప్రభాతవార్త*

అమ్మ పేరుతో ఒక మొక్క నాటుదామంటూ భారత ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ పిలుపునిచ్చిన, ఏక్ పేడ్ మాకే నామ్ అనే ప్రత్యేక ప్రచారం లో భాగంగా శుక్రవారం ఓటాయి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏక్ పేడ్ మాకే నామ్ కార్యక్రమాన్ని ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మరియు గంగారం మండల విద్యాశాఖధికారిని అలాగే కొత్తగూడ మండల విద్యాశాఖధికారి గుమ్మడి లక్ష్మీ ్మనారాయణ లు పిల్లలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్బంగా ఆ పాఠశాల ఆంగ్ల ఉపాధ్యాయులు వన ప్రేమి డాక్టర్ పులుసం సాంబయ్య మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం విద్యార్థులు మరియు ప్రజలందరు కలిసి చెట్లు పెంచేలా ప్రోత్సాహించేందుకు అమ్మ పేరుతో ఒక మొక్కను నాటలని చెట్లు పెంచుతే క్షేమం చెట్లు నరికితే శాపం కావున వాతావరణ మార్పులను ఎదుర్కోవడానికి,మన పరిసరాలను పచ్చగా మార్చడానికి, భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన ఆక్సిజన్ అందించడానికి ఈ చిన్న చర్య దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల స్టాఫ్ మెంబర్స్ అజ్మీరా కోటేశ్వర్, భూక్యా దశరథ్ కుమార్, ఇస్లావత్ రాజు, భూక్యా రమేష్, ధనుసరి సుధాకర్, రావుల రమ, పినబోయిన శ్యామల, సీఆర్పీ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42!! కోటారాష్ట్ర కేబినెట్ ఆమోదం..

*కొత్తగూడ ఆగస్టు 11 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ గ్రామీణ అభివృద్ధి శాఖ స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు దనసరి అనసూయ సీతక్క , బీసీ సంక్షేమ శాఖ !! రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, చిత్ర పటాలకు పాలాభిషేకం చేసి బాణాసంచా కాల్చి మండల కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు సంబరాలు చేశారు.కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం బీసీలకు 42!! రిజర్వేషన్ కల్పించినందుకు రాష్ట్ర మంత్రులకు ధన్యవాదములు కృతజ్ఞతలు తెలిపిన ( బీసీ ) నాయకులు ప్రజలు మరియు అనుబంధ సంఘాల నాయకులు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య , కొత్తగూడ బ్లాక్ అధ్యక్షులు సుంకరబోయిన మొగిలి యాదవ్, జిల్లా నాయకులు లావణ్య వెంకన్న, జిల్లా ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంపీపీ బానోత్ విజయ రూప్ సింగ్, మాజీ వైస్ ఎంపీపీ కాడబోయిన జంపయ్య, మండల అధికార ప్రతినిధి ఇర్ప రాజేశ్వర్, నర్సంపేట మార్కెట్ కమిటీ డైరెక్టర్ బొల్లు రమేష్ , కొత్తగూడ బ్లాక్ ఉపాధ్యక్షులు కర్ర జనార్దన్ రెడ్డి

# కనీస సామర్థ్యాలు పెంపొందించాలి

*కొత్తగూడ ఆగస్టు 11 ప్రభాత ప్రభాతవార్త*

పాఠశాలల్లో విద్యార్థులకు 45రోజుల సంసిద్ధత పాఠాలను సకాలంలో పూర్తి చేసి కనీస సామర్థ్యాలను పెంపొందించాలని మండల విద్యాధికారి గుమ్మడి లక్ష్మీ ్మ నారాయణ ఉపాధ్యాయులను కోరారు. శుక్రవారం రోజు కోనాపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించి బోధన తీరును పరిశీలించి ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. మధ్యాహ్న భోజనం పరిశీలన చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు వాసం పాపయ్య స్వంత ఖర్చులతో కొనుగోలు చేసిన చూచిరాత కాపీలను ఎం ఈ ఓ చేతుల మీదుగా విద్యార్థులకు అందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు శ్రీకళ, సీ ఆర్ పి లూనావత్ వెంకన్న పాసల్గొన్నారు.






# ఇందిరమ్మ ఇళ్ల మంజూరుపత్రాల పంపిణి



*గూడూరు, జూలై 11, ప్రభాతవార్త*

మండలంలోని ఏపూరు గ్రామంలో ఎస్టీ కోటా కింద మంజూరైన ఇందరిమ్మ ఇళ్ల లబ్దిదారులకు మంజూరు పత్రాలు అందజేసారు. ఈమేరకు గ్రామంలోని గ్రామపంచాయతి కార్యాలయం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో గ్రామానికి ఎస్టీ కోటా కింద ఇళ్లు మంజూరైన 14 మందికి ఆ గ్రామ కాంగ్రెస్పార్టీ నాయకులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు మంజూరు పత్రాలు అందజేసారు. ఈ కార్యక్రమంలో పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు బానోతు జయరాం, సీనియర్ నాయకుడు వాంకుడోతు చందులాల్, ఇందిరమ్మ కమిటి సభ్యులు ఈరబోయిన వెంకన్న, బానోతు ఈశ్వర్, రాసాల మల్లయ్య, వాంకుడోతు చందు, బానోతు చందు, పంచాయతి కార్యదర్శి తేజావత్ రజిత పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి అండగా కాంగ్రెస్ పార్టీ నాయకులు

*రాయపర్తి ప్రభాతవార్త జులై 11*



పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి,టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి గార్ల ఆదేశాల మేరకు. ఈ రోజు రాయపర్తి మండలం, మైలారం గ్రామానికి చెందిన మండల పార్టీ యూత్ నాయకులు గాడి పెల్లి మహేష్ తమ్ముడు గాడిపెల్లి రంజిత్ గారు నిన్న ప్రమాదవశాత్తు బైక్ ప్రమాదంలో మరణించగా..ఈరోజు వారి పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి,కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందించినా రాయపర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి మైలరం గ్రామ తాజా మాజీ సర్పంచ్ లేతకుల సుమతియాదవ రెడ్డి ఈ కార్యక్రమంలో !!మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు చిర్ర మల్లయ్య, మాజీ ఎంపీటీసీ గాడిపెల్లి వెంకన్న మండల నాయకులు చిర్ర రవి, మండల పార్టీ నాయకులు గ్రామ సోషల్ మీడియా కోఆర్డినేటర్ చిర్ర శ్రీధర్, మరియు బచ్చలి యాకయ్య చిర్ర ఎల్లయ్య,రాములు,చిర్ర రాములు వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు చదువుతోపాటు నాణ్యమైన భోజనాన్ని అందించాలి

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

*కాటారం, జూలై 11, ప్రభాతవార్త*

విద్యార్థులకు చదువుతో పాటు నాణ్యమైన భోజనం అందించాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు.శుక్రవారం కాటారం మండలం, దామెరకుంట లోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల, గంగారం మోడల్ పాఠశాలలను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆకస్మిక తనిఖీ చేశారు. దామెరకుంట గ్రామంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల తనిఖీ సందర్భంగా పాఠశాలలో పరిశుభ్రత కరువైందని గుర్తించి కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. డైనింగ్ హాల్ పరిశీలించి వంట కోసం తెతెచ్చిన కూరగాయలు పరిశుభ్రంగా లేకపోవడం, వంటగదిలో ఈగలు ఉండడం, వంటగది పరిసరాలు అపరిశుభ్రంగా ఉండటంపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థుల ఆరోగ్యం దృష్టిలో పెట్టుకొని, ఆహార తయారీ ప్రదేశాలు ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.విద్యార్థుల ఆరోగ్యానికి హాని కలగకూడదని, పాఠశాలలో పరిశుభ్రత, పారిశుద్య ప్రమాణాలు పాటించాలని స్పష్టం చేశారు. తాను. మళ్ళీ తనిఖీకి వస్తానని మార్పు రాకుంటే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.పరిశుభ్రత పాటిస్తూ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని వంట గది, డైనింగ్ హాల్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని హెచ్చరించారు. వానాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని విద్యార్థుల ఆరోగ్య సంరక్షణ చర్యలు తీసుకోవాలని, విద్యార్థులు అనారోగ్య బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, వైద్య పరీక్షలు నిర్వహించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని తెలిపారు. అనంతరం పాఠశాలలోని తరగతి గదులు, కంప్యూటర్ ల్యాబ్ , స్టోర్ రూమ్, డార్మెటరీలను పరిశీలించి విద్యార్థులకు కావలసిన మౌలిక సదుపాయాలపై నివేదిక ఇవ్వాలని స్పష్టం చేశారు. పాఠశాలకు కావలసిన మౌలిక సదుపాయాలు కల్పిస్తామని తెలిపారు. కొన్ని చోట్ల భవనం పెచ్చులు ఊడుతున్నాయని



విద్యార్థులు ఎక్కువ సంఖ్యలో ఉండడంతో తరగతి గదులు సరిపోవడం లేదని ఉపాధ్యాయులు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకు రాగా పాఠశాల వెనకాల నిరుపయోగంగా ఉన్న జూనియర్ కళాశాల భవనాన్నీ పరిశీలించి మరమ్మతులు చేసి అందుబాటులోకి తేవాలని టి.ఎస్ ఈడబ్ల్యూఐడిసి ఈ.ఈ కి తక్షణమే ఫోన్ చేసి ఆదేశించారు.అనంతరం గంగారంలోని తెలంగాణ మోడల్ పాఠశాలను సందర్శించి పాఠశాలలో జరుగుతున్న మరమ్మతు పనులను పరిశీలించారు. పాఠశాల వెనుకాల గల హాస్టల్ భవనాన్ని పరిశీలించి త్వరిత గతిన పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. పాఠశాల భవనం ముందు కొంత మేర మిగిలిన సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టాలని, పాఠశాల విద్యార్థుల కోసం వంట గది నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయాలని ప్రధానోపాధ్యాయులు కోరగా నిధులు మంజూరు చేస్తామని హాస్టల్ భవనం లో గీజర్లతో పాటు కావలసిన మౌలిక వసతుల కల్పనకు నివేదికలు అందించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాజేందర్, తహసీల్దార్ ఏ.నాగరాజు, ఎంపీడీవో బాబు, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్డినెన్స్‌తో బీసీ రిజర్వేషన్లు సాధ్యంకాదు

*ఎడ్యుకేషన్ కేయూ, జూలై 11 ప్రభాతవార్త :* తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చే ఆర్డినెన్స్ ద్వారా బీసీలకి 42శాతం రిజర్వేషన్లు సాధ్యంకాదని బిసి జాక్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరునహరి శేషు అభిప్రాయం వ్యక్తంచేశారు. సుబేదారిలో జరిగిన సమావేశంలో పాల్గొన్న డాక్టర్ శేషు మాట్లాడుతూ స్థానిక సంస్థలలో బీసీలకి 42శాతం రిజర్వేషన్లు కల్పించిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు జరుపుతామని రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం కానీ ఆర్డినెన్స్ ద్వారా బీసీలకి 42శాతం రిజర్వేషన్లు సాధ్యం కాదన్నారు. ఆర్డినెన్స్ ప్రకారంగా రిజర్వేషన్ల పరిమితి 50శాతం కంటే ఎక్కువగా ఉంటే



గవర్నర్ ఆమోదిస్తారా అలాగే గతంలో లాగా అనేక న్యాయపరమైన చిక్కులు సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉంది కాబట్టి రిజర్వేషన్ల సాధనకి ఆర్డినెన్స్ పరిష్కార మార్గం కాదని అభిప్రాయపడ్డారు. బీసీలకి 42శాతం రిజర్వేషన్లకు సంబంధించి శాసనసభలో ఆమోదించి కేంద్రానికి పంపిన బిల్లులో అనేక లోపాలు ఉండటమే కాదు రిజర్వేషన్లను సాధించే బలమైన కారణాలను బిల్లులో ప్రభుత్వం పొందుపరచలేకపోవటం వలన రిజర్వేషన్లు సాధించటం అంత తేలికైన విషయం కాదన్నారు. ఈ సమావేశంలో బీసీ నాయకులు డాక్టర్ ఎర్ర బొజ్జు రమేష్, ధారబోయిన సతీష్, నూతన కంటి ఆనందం తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ప్రభుత్వంలో అర్హులైన అందరికీ ఇండ్లు వస్తాయి

(మొదటి పేజీ తరువాయి)

అవగాహన కల్పిస్తున్నారని మంత్రి అన్నారు. మహిళలు అన్ని రంగాలలో రాణించాలని, మహిళలు స్వయం ఉపాధిక శక్తులుగా ఎదగాలని అన్నారు. మోట్ల గూడెంలో బ్రాండ్ గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్ సహోద్య హూమ్ ఫర్ ఉమెన్ ఇన్ నీడ్ స్వచ్ఛంద సంస్థ సహకారంతో సమ్మక్క సారలమ్మ ఆదివాసి సహకార సమైక్య ఆధ్వర్యంలో ప్లేట్ తయారీ యూనిట్ని మంత్రి సీతక్క ప్రారంభించారు. పారిటాకుల ప్లేట్స్ తయారీ ప్లాంట్ ద్వారా మహిళలు ఆర్థికంగా ఎదుగుతారని, ఆర్థిక వనరులు సమకూర్చుకుంటారని, ఇలాంటి ఉపయోగాలని సద్వినియోగం చేసుకోవాలని మహిళలు ఆర్థికంగా నిలబడాలని మహిళలను ఉద్దేశించి ఆమె మాట్లాడారు. ప్లాస్టిక్ వలన మానవునికి ప్రమాదం ఉందని, ప్లాస్టిక్ వలన వాతావరణం కాలుషితం అవుతుందని మంత్రి అన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలను పెంచేలా కృషి చేయాలని, భావితరాలకు బాటలు వేయాలని మంత్రి అన్నారు. మొక్కలు పెంచడం వలన వర్షాలు సకాలంలో వస్తాయని, టపమంచ టప్ప మంచ ,ప్రాజెక్ట్ నగర్, మోట్ల గూడెం గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు పలు సూచనలు సూచించారు. ఎంత త్వరగా ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకుంటే, అర్హులైన వారికి రెండో విడతలో త్వరగా వస్తాయని మంత్రి అన్నారు.ప్రతి నిరుపేద ఆడబిడ్డకు ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి ఇవ్వాలని లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నిరుపేద కుటుంబానికి 5 లక్షల రూపాయలతో ఇండ్లను నిర్మించుకోవడానికి అవకాశం కల్పించిందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ కార్యక్రమాలను త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. పేదవారి సంక్షేమమే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం ముందుకు అడుగులు వేస్తుందని, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ ఫలాలను అర్హులైన నిరుపేదల అందరికీ అందే విధంగా చర్యలు తీసుకుంటానని మంత్రి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ సృజన్ కుమార్, ఎంపీడీవో ఇంచార్జ్ మమత, ఎంపీ ఓ ఇంచార్జ్ శరత్, ములుగు జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షురాలు రేగ కళ్యాణి, మండల అధ్యక్షుడు పాలడుగు వెంకటకృష్ణ, ములుగు జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ సభ్యుడు, పిఎసిఎస్ చైర్మన్ పన్నాల ఎల్లారెడ్డి, ఐ ఎన్ టి సి జిల్లా అధ్యక్షుడు కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు దాసరి సుధాకర్, ములుగు జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ సభ్యుడు సీతారాం నాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కణతల నాగేందర్, జెట్టి సోమయ్య, జంపాల ప్రభాకర్, యూత్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు పెండెం శ్రీకాంత్, యూత్ మండల అధ్యక్షుడు చింత క్రాంతి, యూత్ జిల్లా ఉపాధ్యక్షుడు గొంది కిరణ్, మహిళా మండల అధ్యక్షురాలు నాగమణి, సూది రెడ్డి జయమ్మ, వసంత, రమ్య, సమ్మయ్య, కిరణ్, పసర, తప్ప మంచ, ప్రాజెక్ట్ నగర్, ప్రజాప్రతినిధులు, ఇందిరమ్మ ఇండ్ల కమిటి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ దివాకర టి.ఎస్ ను అభినందించిన మంత్రి సీతక్క

**కేవలం 6 నెలలలోనే ఎలిశెట్టిపల్లి గ్రామంలోపాఠశాల నిర్మాణం**

**నాణ్యమైన విద్యా బోధన విద్యార్థులకు అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్న మంత్రి**

*ములుగు జిల్లా బ్యూరో, ప్రభాతవార్త*



ఏటూరునాగారం మండలం ఎలిశెట్టిపల్లి గ్రామంలో 15 లక్షల నిధులతో నిర్మించిన మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాల భవనంను శుక్రవారంరాష్ట్ర మంత్రి సీతక్క,జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ లతో ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి అనసూయ సీతక్క మాట్లాడుతూ ఎలిశెట్టిపల్లి గ్రామంలో పాఠశాల శిథిలావస్థలో ఉండటంతో నూతన పాఠశాలను నిర్మించాలని జిల్లా కలెక్టర్ ను ఆదేశించడంతో కేవలం 6 నెలల సమయంలోనే ప్రాథమిక పాఠశాలను అన్ని రంగులతో నిర్మించి ఈరోజు ప్రారంభించడం జరిగిందని తెలిపారు. చదువు ద్వారా మారుమూల ప్రాంతాల కుటుంబాలలో కూడా అభివృద్ధి సాధ్యమవుతుందని ఉన్నత లక్ష్యాలను సాధించవచ్చని దీనిలో భాగంగానే ఎలిశెట్టిపల్లి గ్రామంలో పాఠశాల నిర్మించడం జరిగిందని పేర్కొన్నారు.మంచి అధికారుల ద్వారానే త్వరితగతిన అభివృద్ధి సాధించవచ్చని దానికి నిదర్శనమే ఎలిశెట్టిపల్లి గ్రామంలో నిర్మించిన పాఠశాల అని అతి తక్కువ కాలంలోనే పాఠశాలను పూర్తిస్థాయిలో అన్ని మౌలిక సదుపాయాలతో నిర్మించిన ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ను మంత్రి అనసూయ సీతక్క ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో డి ఈ ఓ చంద్ర కళ, పంచాయతీ రాజ్ ఈ ఈ అజయ్ కుమార్, తహసీల్దార్ జగదీశ్వర్, ఎం పి డి ఓ కుమార్, ఎం ఈ ఓ, సెక్టోరల్ అధికారి, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, విద్యార్థులు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలి

**-జిల్లా అదనపు కలెక్టర్ లెనిన్‌వత్సల్‌టొప్పొ**

*మహబూబాబాద్ బ్యూరో,ప్రభాతవార్త:*

వర్షాకాల సీజన్ సమీపించినందున సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మహబూబాబాద్‌జిల్లా అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్‌టొప్పొ అన్నారు. శుక్రవారం జిల్లాలో విస్తృతంగా పర్యటించి మరిపెడ మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, 9వ వార్డులో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్స్‌లు, సబ్‌సెంటర్‌లలో ముందు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఇంటింటి ఆరోగ్య సర్వే నిర్వహించాలని, గ్రామపంచాయతీలు, మున్సిపల్ పరిధిలో పరిశుభ్రత వారోత్సవాలు నిర్వహిస్తూ షెడ్యూల్ ప్రకారం శానిటేషన్ నిర్వహించాలని సూచించారు. వసతి గృహాల్లో చదువుతున్న పిల్లలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆరోగ్య సమస్యలు రాకుండా ముందస్తు వైద్య పరీక్షలు నిర్వహించాలని ముందస్తుగా తగినన్ని మందులు సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. సాధారణ ప్రసవాలను ప్రోత్సహించి, మాతా శిశు సంరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగంగా కొనసాగుతుందని ప్రభుత్వం సూచించిన విధంగా దశలవారీగా నిర్మాణం పూర్తి అయిన ఇండ్ల వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేసి బిల్లులు త్వరగా పడే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆయన వెంట తహశీల్దార్లు కృష్ణవేణి, హౌసింగ్, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.



## తహసీల్దార్‌ను కలిసిన కాంగ్రెస్ నాయకులు



**రఘునాథపల్లి, జూలై 11 ప్రభాతవార్త :**
ఇటీవల అంతర్గత బదిలీలో భాగంగా వానపల్లి మండలానికి నూతన తహసిల్దార్‌గా నియమితులైన ఫణి కిషోర్‌ను శుక్రవారం మండల కాంగ్రెస్ నాయకులు తహసిల్దార్ కార్యాలయంలో కలిసి పూలబొకే ఇచ్చి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎం.రాంబాబు, జిల్లా ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్ చంద్రరెడ్డి, మేకల నరేందర్ కోళ్ల రవిగౌడ్, తోటకూర రమేష్ యాదవ్, రంగోజు ఈశ్వరయ్య, లోన శ్రవణ్ కుమార్ తదితరులు ఉన్నారు.

## నాయాబ్ తహసీల్దారు నియమించాలి

**నల్లబెల్లి, జులై 11, ప్రభాతవార్త**
నల్లబెల్లి మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో విధులు నిర్వర్తిస్తున్న నాయబ్ తహసీల్దార్ రాజేష్‌కన్నా ఇటీవల గుండుపోటుతో మృతి చెందడంతో ఆయన స్థానంలో మరొకరిని వెంటనే నియమించి ప్రజలకు సంబంధించిన రెవిన్యూ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ సత్యశారదకు స్థానిక సబ్ పోస్ట్ ఆఫీస్ ద్వారా రిజిస్టర్ పోస్ట్‌తో వినతిపత్రాన్ని అందజేసినట్లు తెలంగాణ దళిత విద్యావంతుల వేదిక జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్య పేర్కొన్నారు. ఇటీవల నాయబ్ తహసీల్దార్ గుండుపోటుతో మరణించడం బాధాకరమన్నారు. దీంతో ఆయన స్థానం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఖాళీగా ఉండడంతో వివిధ రెవిన్యూ సమస్యల పరిష్కారం కోసం వచ్చే ప్రజలకు ఇబ్బందికరంగా ఏర్పడిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ వెంటనే నాయబ్ తహసీల్దార్‌ను నియమించాలని వినతిపత్రం ద్వారా ఆయన కోరారు. వీరి వెంట మాలమహానాడు మండల ప్రధాన కార్యదర్శి దారా రవికుమార్ తదితరులు ఉన్నారు.

### బీసీ కులాల ఐక్య సమావేశాన్ని విజయవంతం చేయాలి

**నల్లబెల్లి, జులై 11, ప్రభాతవార్త**
ఈనెల 13 ఆదివారం నల్లబెల్లి మండల కేంద్రంలోని సుమంగళి ఫంక్షన్‌హాల్‌లో జరిగే బీసీ కులాల ఐక్య సమావేశాన్ని విజయవంతం చేయాలని బీసీ హక్కుల సాధన సమితి మండల కన్వీనర్ సామల దేవేందర్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆ సంఘం కో కన్వీనర్ మేడిపల్లి రాజుగౌడ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీసీ హక్కుల సాధన కోసం ఉద్యమం చేయడానికి సమయం ఆసన్నమైందని 14 కులాల బీసీ కుల బాంధవులు ఏకమై మన హక్కులు సాధించుకోవడంతో పాటు రాజ్యాధికారాన్ని సాధించాలని ఆయన పేర్కొన్నారు. దీని కొంస ఈ నెల 13న జరిగే బీసీ కులాల ఐక్య సమావేశానికి అన్ని వర్గాల బీసీలు హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమానికి అతిరథ బీసీ నాయకులు హాజరవుతారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కో కన్వీనర్లు ఒడెల రవి, మామిండ్ల మోహన్‌రెడ్డి, కొకకోటి వీరమల్లు, తంగెళ్ల భాస్కర్, కోల లింగయ్య, బత్తిని మల్లయ్య, జక్కుల స్వామి, పొద్దున నర్సయ్య, బండి శ్రీను, నాగంపల్లి మోహన్‌రావు, జక్కుల భరత్ తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగుడికి ఆశ్రయం కల్పించిన బిజెపి నాయకులు -అభినందించిన గ్రామస్తులు

**నల్లబెల్లి, జులై 11, ప్రభాతవార్త**
మండల కేంద్రంలోని రైతు వేదిక సమీపంలో గత 20 సంవత్సరాలుగా ఓ వికలాంగ వృద్ధుడు చెట్టు క్రిందనే దుర్భర జీవితాన్ని అనుభవిస్తుండటాన్ని గమనించిన బిజెపి నాయకులు కేంద్ర మంత్రి బండి సంజయ్ జన్మదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం ఆ వికలాంగుడికి రేకులషెడ్డు ఏర్పాటు చేయడంతో పాటు స్నానం చేయించి నూతన వస్త్రాలు అందించి తమ సేవా గుణాన్ని చాటుకున్నారు. దాదాపు 20 సంవత్సరాలుగా వికలాంగుడిగా ఎవరులు లేని ఏకాకిగా దుర్భర జీవితం కొనసాగిస్తున్నప్పటికి ప్రభుత్వం పెన్షన్ అందజేయక పోవడం బాధాకరమని ఆ పార్టీ మండల అధ్యక్షుడు తడుక వినయ్‌గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణా ప్రతాప్‌రెడ్డి ఆదేశాల మేరకు రేకుల షెడ్డు నిర్మించి ఆశ్రయం కల్పించినట్లు ఆయన పేర్కొన్నారు. వృద్ధ వికలాంగుడైన జన్ను సుదర్శన్‌కు బిజెపి నాయకులు ఆశ్రయం కల్పించడంతో గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి నాగరాజు, యువ మోర్చ మండల నాయకుడు తిప్పారపు శివ, మండల ఉపాధ్యక్షుడు గుర్రం నగేష్, సింగిరెడ్డి యాదగిరి, కార్యదర్శి నాగరాజు, చిరంజీవి, సీనియర్ నాయకులు పర్వతాలు, ముఠికె మనోహర్‌రావు, బొట్ల ప్రతాప్, క్రాంతి, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే పల్లా జన్మదిన వేడుకలు



**నర్మెట, జూలై 11 ప్రభాతవార్త :**
ఎమ్మెల్యే డాక్టర్ పుల్లారాజేశ్వర్‌రెడ్డి జన్మదిన వేడుకలను మండలంలో టిఆర్ఎస్ పార్టీ శ్రేణులు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అనాథాశ్రమంలో పండ్లు మిఠాయిలు పంపిణీ చేసిన అనంతరం చౌరస్తాలో కేక్‌కట్ చేశారు. కార్యక్రమంలో పార్టీ మండలశాఖ అధ్యక్షుడు చింతకింది సురేష్, టౌన్ అధ్యక్షుడు నక్కల రవి, మాజీ జడ్పిటిసి మాలోతు శ్రీనివాస్, మాజీ ప్రజాప్రతినిధులు శివరాజ్ గుప్తా, కమలాకర్ రెడ్డి ఎండి.గౌస్, వెంకటరమణారెడ్డి, నరసయ్య, కిషన్, లాలు, శ్రీను, రాజు, అంజయ్య, మహేందర్, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పల్లా పుట్టినరోజు వేడుకలు



**తరిగొప్పుల, జూలై 11 ప్రభాతవార్త :**
జనగామ శాసనసభ్యుడు డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలను మండల కేంద్రం లోని ప్రధాన కూడలిలో శుక్రవారం బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పింగిలి జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎం ఎల్ ఏ కోటా ద్వారా 62 మంది అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల పట్టాల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధికార ప్రతినిధి చెలివేరు లింగం, గ్రామ శాఖ అధ్యక్షుడు రాజారాం, నాయకులు తాళ్లపల్లి పోచయ్య, సంజీవులు, ప్రభుదాస్, సిద్ధిని మైపాల్, బూస యాదగిరి, తాళ్లపల్లి రాజేశ్వర్, సాయిల రాజు, ఖాత విజయ్, పాండ్యాల రాజు,అంకం శ్రీనివాస్, జైపాల్, కుమార్ తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### జాతీయస్థాయికి ఎంపికైన విద్యార్థినికి ఆర్థికసాయం

**చిల్పూర్, జూలై 11 ప్రభాతవార్త :**



ఏప్రిల్ 26నుంచి 28వ తేదీవరకు నారాయణపేటలో, జరిగిన సబ్ జూనియర్ షూటింగ్ బాల్ రాష్ట్రస్థాయి పోటీలలో పల్లగుట్ట ఉన్నత పాఠశాల విద్యార్థిని కోల సాయిప్రియ, ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి పోటీలకు ఎంపికైంది. ఈవిషయం పత్రికల ద్వారా తెలుసుకున్న చిల్పూరు బుగులు వెంకటేశ్వర దేవస్థాన ట్రస్ట్ బోర్డు కమిటీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు, సాయి ప్రియను అభినందించారు. వచ్చే నెలలో బీహార్‌లో జరగబోయే జాతీయస్థాయి సబ్‌జూనియర్ షూటింగ్ బాల్ పోటీలలో పాల్గొనడానికి వెళుతున్న పేద కుటుంబానికి చెందిన కోల సాయిప్రియకు ఆర్థిక సహాయం ప్రకటించారు. తన వ్యక్తిగత సహాయకుని ద్వారా ఆర్థిక సహాయంచేసి తనమంచి మనసును చాటుకున్నారు. సాయిప్రియ యొక్క కుటుంబ సభ్యులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.వెంకటేశ్వర్లు, వ్యాయామ దర్శకులు దేవ్‌సింగ్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు, ఉపాధ్యాయ బృందం పొట్లపల్లి శ్రీధర్‌రావు కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## మహిళలు ఆర్థికంగా ఎదగాలి



**నర్మెట, జూలై 11 ప్రభాతవార్త :**
ప్రభుత్వం అందజేస్తున్న రుణాలను మహిళలు సద్వినియోగం చేసుకొని మహిళాగ్రూపు సభ్యులు ఆర్థికంగా ఎదగాలని ఎంపీడీవో బోడపాటి అరవింద్ చౌదరి, ఏపిఎం మాదారపు రవి అన్నారు. మహిళాశక్తి సంబరాలలో భాగంగా మండలపరిషత్ కార్యాలయ ఆవరణలో శుక్రవారం కళాజాత బృందం వారిచే ఏర్పాటుచేసిన అవగాహన సదస్సులో వారు మాట్లాడారు. కుటుంబం ఆర్థికంగా ఎదగాలంటే మహిళలపాత్ర కీలకమైనదని ప్రభుత్వం రూపాయలు రెండులక్షల లోన్‌బీమా సౌకర్యం కల్పించిందని, వడ్డీలేని రుణాలను సద్వినియోగం చేసుకొని మహిళలు ఆర్థికంగా బలపడాలని కోరారు. సంఘాలను సక్రమంగా నిర్వహించుకోవాలని ఈ సందర్భంగా తెలిపారు. ప్రతి గ్రామంలో నేటి నుండి కళాజాత సదస్సులను నిర్వహిస్తారని అన్నారు. కార్యక్రమంలో సమాఖ్య అధ్యక్షురాలు మమత, ఉపాధ్యక్షురాలు మంజుల, కార్యదర్శి శ్వేతా రాణి, సీసీలు కవిత, యాదగిరి, కుమారస్వామి, కళాజాత బృందం సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులపట్ల ప్రధానోపాధ్యాయుల కృషి అభినందనీయం



**రఘునాథపల్లి, జూలై 11 ప్రభాతవార్త :**
విద్యార్థులపట్ల ప్రధానోపాధ్యాయుల కృషి అభినందనీయమని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎం.రాంబాబు అన్నారు. శుక్రవారం మండలంలోని ఎంపీపీఎస్ ఖిలాషాపురం పాఠశాలను రాంబాబు సందర్శించి హెచ్ఎం ఆలేటి యాదవ రెడ్డి, ఉపాధ్యాయ బృందంను వారు చేసిన కృషిని అభినందించి సన్మానం చేశారు. పాఠశాలకు కావలసిన అవసరాలను అడిగి తెలుసుకున్నారు. తల్లిదండ్రులు శ్రమదానంతో నిర్మిస్తున్న తరగతిగదుల పరిశీలించి పాఠశాలలో ప్రజల భాగస్వామ్యంను అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాలకు కావలసిన అవసరాలు అదనపు తరగతి గదులు, ప్రహరీ గోడ నిర్మాణము విద్యార్థుల సంఖ్యకు సరిపడిన టాయిలెట్స్, ఎమ్మెల్యే సహకారంతో ఏర్పాటు చేయవలసిందిగా పాఠశాల ప్రధోపాధ్యాయులు మెమోరాండం అందించారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు లింగాలజగదీశ్ రెడ్డి, నామాల బుచ్చయ్య, మండలపార్టీ నాయకులు పాల్గొన్నారు.

### టీడీపీ మండలపార్టీ అధ్యక్షునిగా బొక్కరామచంద్రయ్య

**రఘునాథపల్లి, జూలై 11 ప్రభాతవార్త :**



తెలంగాణ తెలుగుదేశంపార్టీ సంస్థాగత ఎన్నికల్లో భాగంగా రాష్ట్ర మాజీ కార్యదర్శి ఎడ్ల మల్లేశం ఆధ్వర్యంలో శుక్రవారం నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు బొక్క రామ చంద్రయ్య, ఉపాధ్యక్షులుగా నకిరేత సత్తయ్య, బస్సాటి తానాజీ, కేతావత్ ఏరియా నాయక్, ప్రధాన కార్యదర్శిగా కొంగరి నర్సింగరావు, ప్రచార కార్యదర్శిగా మరాటి వీరస్వామి, పర్వత సుమన్, పిస్సింటి మల్లయ్య, కార్య నిర్వహణ కార్యదర్శిలుగా వెంకటస్వామి, యాదగిరి, కోశాధికారిగా రామగుండం దశరథ, కార్యదర్శులుగా ఉమ్మగోని శ్రీహరి, చెంచు బుచ్చిరెడ్డి, ఎండి అఫ్జల్, తెలుగు యువత మండల అధ్యక్షులుగా మాస శివశంకర్, ప్రధాన కార్యదర్శిగా కదుసూరి మధుసూదన్ లను ఏకగ్రీవం ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జహంగీర్, ఉమ్మగోని నరసయ్య, మధుసూదన్ పాల్గొన్నారు.